V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

శుక్రవారం
03-01-2025

సంపుటి : 01 | సంచిక : 242 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD



## సాగు చేసే రైతులందరికీ
# రైతు భరోసా

### రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలి

రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది.

మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం

ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయం

జనవరి 5 నుంచి రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశం




2

## మను బాకర్, గుకేశ్ సహా నలుగురికి
# ఖేల్‌రత్న

### 32మందికి అర్జున పురస్కారాలు

- అర్జున అవార్డుకు ఎంపికైన తెలుగు రాష్ట్రాల క్రీడాకారులు
- జనవరి 17న పురస్కారాలు రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి చేతుల మీదుగా అందజేత
- కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ప్రకటన

11

"జాతీయ క్రీడా పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నలుగురికి భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న, 32 అర్జున అవార్డులు, 5 ద్రోణాచార్య అవార్డులను కేంద్రం ప్రకటించింది. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. అర్జున అవార్డులు అందుకున్న వారిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఉన్నారు. విశాఖకు చెందిన రన్నర్ జ్యోతి యర్రాజీ, వరంగల్ జిల్లాకు చెందిన పారా అథ్లెట్ జీవాంజి దీప్తి ఎంపికయ్యారు.



## ఏ దశలో ఉందో నివేదిక
# సమర్పించాలి

- చెరువుల ఆక్రమణ, ఎఫ్‌టీఎల్ నిర్ధారణపై హైకోర్టులో విచారణ
- సుమోటో పిటిషన్‌గా తీసకున్న ధర్మాసనం
- నోటిఫికేషన్ జారీకి సంబంధించిన ప్రక్రియపై నివేదిక సమర్పించాలని ప్రభుత్వానికి ఆదేశాలు



2



2

## 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా' సావిత్రి బాయి పూలే జయంతి

- ప్రతి ఏడాది నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు
- మహిళలను అక్షరాస్యులను చేసేందుకు ఆమె ఎంతో శ్రమించిందన్న సీఎం




## బుల్లితెర నటికి
# వేధింపులు

- బాధితురాలు జూబ్లీహిల్స్‌లో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

2

మరిన్ని తాజా వార్తల కోసం **స్కాన్** చేయండి

## రైతు భరోసాకు
# షరతులేంటీ?

### బేషరతుగా నిబంధనలు లేకుండా రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలి

- దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా?
- సీఎం రేవంత్ రెడ్డి.. రైతు వ్యతిరేకి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం
- స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవ్వండి
- బోధన్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



**విశ్వంభర, హైదరాబాద్:**

రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. మిగతా2లో...

## బీసీలకు అధిక ప్రాధాన్యమిచ్చిన ఘనత
# కాంగ్రెస్ ప్రభుత్వానిదే

- తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే బీసీల పేరిట కవిత కపట నాటకం
- ఎమ్మెల్సీ కవిత ముందు వీటికి సమాధానం చెప్పి ధర్నా చేయాలి
- టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



**విశ్వంభర, హైదరాబాద్:** బీసీలపై కపట ప్రేమ చూపుతూ కల్వకుంట్ల కుటుంబం వారిపై మొసలి కన్నీరు కారుస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. బీసీల పేరుతో ధర్నా చేయాలనీ నిర్ణయించుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సి కవిత కు ఆయన కొన్ని ప్రశ్నలు వేసి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ బీసీలను వంచించడమే కాకుండా, వారికి న్యాయంగా అందాల్సిన నిధులను ఏ ఒక్క ఏడాదిలో కూడా ఖర్చు చేయకుండా వారిని నిట్టనిలువునా ముంచిందని ఆయన తెలిపారు. ఇప్పుడు అధికారం పోయిన తర్వాత బీసీలకు మేలు జరగాలంటే మిగతా2లో...



## నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫామ్ ధర ₹ 101 | రిటైల్ ₹ 123 |
| స్కిన్ ₹ 178 | స్కిన్ లెస్ ₹ 203 |

### రాష్ట్రంలో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు
# గ్రీన్ సిగ్నల్

- పెట్టుబడుల వల్ల 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముందని వెల్లడి
- 14 అంశాలపై చర్చ.. అన్నింటికీ ఆమోదం..
- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..

2





2

### సీఎంఆర్ కళాశాల ఘటనపై
# విచారణకు ఆదేశం

- సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మహిళా కమిషన్
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు
- ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని సెల్‌ఫోన్ల పరిశీలన

# ఉచితాలపై ఆధారపడొద్దు



- సొంతంగానే సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవాలి
- ఉచిత విద్యుత్ పంపిణీ వెనుక ఉద్దేశాలపై తాను వ్యాఖ్యానించబోను
- కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి విజ్ఞప్తి

**మంగళూరు:** ఉచితాల కోసం ప్రభుత్వంపై ఆధారపడొద్దని.. సొంతంగానే సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవాలని కేంద్ర పునరుత్పాదక విద్యుత్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మంగళూరులో మిగతా2లో...

## రాష్ట్రంలో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్

**విశ్వంభర, అమరావతి :** ఏపీ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం మంత్రివర్గ సమావేశం రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా14 అంశాలపై చర్చ జరుగగా అన్నింటికీ ఆమోదం వ్యక్తం చేసింది. ముఖ్యంగా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహకాల బోర్డు తెలిపిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పెట్టుబడుల వల్ల 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముందని వెల్లడించింది . అమరావతిలో రూ. 2,733 కోట్ల పనులకు, రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ నిర్మాణానికి, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.నంద్యాల, కడప, కర్నూల్ జిల్లాలో పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు.. రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసే 500 పీబీజీ ప్లాంట్లకు మంత్రివర్గం ఓకే చెప్పింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. సీఆర్డీఏ 44వ సమావేశంలో తీసుకున్న రెండు పనులకు మంత్రివర్గం ఆమోదించింది. మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు, భవన నిర్మాణాలు, లేఔట్ల అనుమతుల జారీ అధికారాన్ని మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్టసవరణకు అనుమతి ఇచ్చింది.పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఉన్న 50 పడకల ఈఎస్ఐ ఆస్పత్రిని వంద పడకలు, గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి ఏపీ కేబినెట్ సమ్మతించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు, రామ్మోహన్, నారా లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితాలపై ఆధారపడొద్దు..

**మొదటిపేజీ తరువాయి**

సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పర్యావరణానికి హాని కలిగించే శిలాజ ఇంధనాలను ఉపయోగించి ఉత్పత్తి చేసే ఉచిత విద్యుత్ పంపిణీ వెనుక ఉద్దేశాలపై తాను వ్యాఖ్యానించబోనన్నారు. అయితే, విద్యుత్ రంగంలో సుస్థిరతే దేశానికి సురక్షిత భవిష్యత్తుకు కీలకం కానుందని అభిప్రాయపడ్డారు. ఇంటి పైకప్పుపై సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లును తగ్గించుకునేందుకు 'ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన' పథకానికి గతేడాది ఫిబ్రవరిలో ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా కోటి మంది ప్రజలకు సౌర విద్యుత్ ఏర్పాటుకు రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. ఇదే అంశంపై కర్ణాటకలోని మంగళూరులో చర్చావేదికలో మంత్రి మాట్లాడారు. పునరుత్పాదక రహిత ఇంధన వనరులతో కూడిన ఉచిత పథకాలు భారంగా మారుతున్నాయన్నారు. ఈ సందర్భంగా గతంలో తాను బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న సమయాన్ని గుర్తు చేసిన ఆయన.. ఉచితంగా పంపిణీ చేస్తున్న వాటికి చెల్లించాల్సిన ఖర్చు చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. 2.5 లక్షల టన్నుల బొగ్గును తవ్వేందుకు అధిక ఖర్చుతో పాటు పర్యావరణ క్షీణత, థర్మల్ విద్యుత్ ఉత్పత్తిదారులకు రవాణా చేయడం.. ఇలా అనేక వ్యయప్రయాసలు ఉంటాయని పేర్కొన్నారు. అందువల్ల పునరుత్పాదక ఇంధన వనరుల్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. గత పదేళ్లలో భారత్ 95.5 గిగావాట్ల సోలార్ విద్యుత్‌ను సాధించిందని.. అంతకుముందు ఇది 2.3 గిగావాట్లుగా ఉండేదని తెలిపారు.

## బుల్లితెర నటికి వేధింపులు..

**విశ్వంభర, హైదరాబాద్:** ప్రేమ, పెళ్లి పేరుతో టీవీ సీరియల్ నటిని వేధింపులకు గురిచేసిన యువకుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఓ మహిళ(29) యూసుఫ్‌గూడ ప్రాంతంలో తన పిల్లలతో కలిసి నివసిస్తోంది. సెప్టెంబరు నెలలో ఓ సీరియల్‌లో చేస్తున్న సమయంలో బత్తుల ఫణితేజ అనే వ్యక్తితో ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది.ఈ క్రమంలోనే నవంబరులో ఆమెను వివాహం చేసుకోవడానికి అతను ముందుకు రాగా.. తనకు పెళ్లై భర్తకు దూరంగా, ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్న విషయాన్ని చెప్పి.. పెళ్లికి నిరాకరించింది. దీంతో అప్పటి నుంచి అతను అసభ్యకరమైన సందేశాలు, వీడియోలు ఆమె వాట్సప్‌నకు పంపుతున్నాడు. ఆమె అత్త ఇంటి చిరునామా తెలుసుకొని అక్కడికి వెళ్లి ఆమె గురించి చెడుగా చెప్పాడు. బాధితురాలు జూబ్లీహిల్స్‌లో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో నిందితుడు కాళ్ల బేరానికి వచ్చాడు. తన ప్రవర్తన కారణంగానే ఇదంతా జరిగిందని ఆమెకు సెల్ఫీ వీడియో పంపించాడు. బాధితురాలి క్యారెక్టర్‌ను దిగజార్చేవిధంగా దుష్ప్రచారం చేయడంతో ఫణి తేజను అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించినట్టు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు.

## సీఎంఆర్ కళాశాల ఘటనపై విచారణకు ఆదేశం

**విశ్వంభర, మేడ్చల్:** మేడ్చల్‌లోని కండ్లకోయ సీఎంఆర్ మహిళా కళాశాల వసతిగృహంలోని బాత్‌రూంలో దృశ్యాలను చిత్రీకరించారని బుధవారం విద్యార్థినులు ధర్నాకు దిగిన విషయం తెలిసిందే. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగంలోకి దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మహిళా కమిషన్.. విచారణకు ఆదేశించింది. వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని హైదరాబాద్ సీపీని ఆదేశించింది. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇప్పటికే ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని వారి సెల్‌ఫోన్లను పరిశీలిస్తున్నారు.

## 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా' సావిత్రి బాయి పూలే జయంతి

**విశ్వంభర, హైదరాబాద్:** మహిళలను అక్షరాస్యులను చేసేందుకు ఎంతో శ్రమించిన సావిత్రి బాయి పూలే జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రతి ఏడాది నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకోవాలని.. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసినట్లు సీఎం తెలిపారు. సావిత్రి బాయి పూలే ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భారత సమాజంలో చరిత్రాత్మక మార్పునకు ఆమె పునాది వేశారన్నారు. మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి, అణచివేయబడిన వర్గాలకు న్యాయం అందించేందుకు ఆమె జీవితాన్ని అర్పించారని సీఎం కొనియాడారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. సావిత్రి బాయి ఆశయాలను సాధించేందుకు ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.



# బీసీలకు అధిక ప్రాధాన్యమిచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదని, అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్ కు బీసీలు గుర్తుకొచ్చారని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసి వారి గొంతు కోసింది బీఆర్ఎస్ అని ఆరోపించారు. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న ఎమ్మెల్సీ కవిత దాన్ని పోగొట్టుకోవడంతో పాటు బీఆర్ఎస్ పార్టీలో ఆమెకు ప్రాధాన్యత తగ్గడంతో ఎటూ పాలుపోని ఆమె రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం ఇప్పుడు బీసీల పేరిట కపట నాటకం మొదలు పెట్టారని విమర్శించారు. అందులో భాగంగానే ఇందిరాపార్కు వద్ద చేపట్టనున్న ధర్నా కార్యక్రమమని పేర్కొన్నారు. కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం తనను తెలంగాణ అధ్యక్షులుగా నియమించడమేనని పేర్కొన్నారు. అంతేకాక రాష్ట్ర క్యాబినెట్ లో బీసీలకు అధిక ప్రాధాన్యమిచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతను ఏర్పాటు చేయడం సాధ్యపడుతుందా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో మంత్రులుగా బీసీలకు ఎంత ప్రాధాన్యతిచ్చారో బహిరంగ రహస్యమేనని అన్నారు. మీ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కిన మీరు ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని తీవ్ర విమర్శలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో, వారికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరమన్నారు. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ కవితకు, బిఆర్ఎస్ నేతలకు ఆయన సవాల్ చేశారు.

**ఎమ్మెల్సీ కవిత వీటికి జవాబు చెప్పి ధర్నా చేయాలి**

1) కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రస్తుతమున్న రిజర్వేషన్లను 23 శాతం నుంచి 42 శాతానికి పెంచడం కోసం చర్యలు తీసుకొని, అందులో భాగంగా సమగ్ర కుటుంబ సర్వే చేపడుతున్నందుకు మీరు ధర్నా చేస్తున్నారా?
2) బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ద్వారా పంచాయతీలు, మున్సిపాల్టీల్లో కొత్తగా 23,973 మంది బీసీలకు ప్రాతినిధ్యం లభించే అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టినందుకు ధర్నా చేస్తున్నారా?
3) స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు చర్యలు చేపడుతున్నందుకు ధర్నా చేస్తున్నారా?
4) స్థానిక సంస్థల్లో బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ధారించడానికి గాను ప్రజా ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో కమిటీని నియమించినందుకు ధర్నా చేస్తున్నారా?
5) జనాభా ప్రాతిపదికన బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగేందుకు రాష్ట్రంలో కులగణన చేపట్టినందుకు ధర్నా చేస్తున్నారా?
6) గత బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమ బడ్జెట్ను 2971.32 కోట్ల రూపాయలకు పెంచినందుకు ధర్నా చేస్తున్నారా?
7) కాంగ్రెస్ ప్రభుత్వం గీతన్నల ఆవేదనను గుర్తించి తాడి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధర్నా చేస్తున్నారా?
8) గీతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం కాటమయ్య రక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు ధర్నా చేస్తున్నారా?
9) బీసీ సామాజిక వర్గానికి సంబంధించి 10 సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసినందుకు ధర్నా చేస్తున్నారా?
10) ఎమ్‌బీసీ కార్పొరేషన్‌కు రూ.400 కోట్లు కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా?
11) మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల్లోని వివిధ విభాగాల్లో 5136 మంది ఉద్యోగులను నూతనంగా నియమించినందుకు ధర్నా చేస్తున్నారా?
12) బీసీ హాస్టళ్లకు పక్కా భవనాల నిర్మాణాల్లో భాగంగా ఇప్పటికే 20 నిర్మాణాలకు కోసం 100 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా?
13) గురుకులాల్లో డైట్ కాస్మోటిక్ చార్జీలు 40 శాతానికి పెంచినందుకు ధర్నా చేస్తున్నారా?
14) 28 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నూతనంగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నందుకు ధర్నా చేస్తున్నారా?
15) బీసీ కార్పొరేషన్ కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 73 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా?



## సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా

**విశ్వంభర, హైదరాబాద్:**

రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు కేబినెట్ సబ్‌కమిటీ గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతన్నలందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ(ఆదాయపు పన్ను) చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని మంత్రి వర్గ ఉపసంఘం అభిప్రాయపడింది.

**జనవరి 5 నుంచి దరఖాస్తులు స్వీకరించే ఛాన్స్..**

రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్‌ద్వారా సాగు భూములను గుర్తించే ప్రక్రియ చేపట్టనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు రైతుభరోసా దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న సర్కారు నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై పలు అంశాలపై చర్చించింది.

**అందరూ ఆదాయం వచ్చే పంటలు వేయాలని సూచన..**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కార్యకర్తలను ఉద్దేశించి టెలిఫోన్‌లో ప్రసంగించారు. ఇప్పటికే రూ.30 వేల కోట్లు వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం కేటాయించమని మంత్రి తుమ్మల ఫోన్ ప్రసంగంలో తెలిపారు. గురువారం కేబినెట్ సబ్ కమిటీలో రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. అందరూ ఆదాయం వచ్చే పంటలు వేయాలని సూచించారు. హుస్నాబాద్, కోహెడ, సైదాపూర్ మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వస్తానని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

**త్వరలోనే కొత్త రేషన్ కార్డులు..**

ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యకర్తలకు సూచించారు. సంక్రాంతికి రైతు భరోసా వస్తుందన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు వస్తాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందని, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తమన్నారు. ఇళ్ల కేటాయింపులో చాలా పారదర్శకంగా ఉంటుందని, ఇందులో ఎవరి జోక్యం ఉండదన్నారు.

**సంక్రాంతి నుంచి 'రైతు భరోసా' డబ్బులు..**

భూమి లేని నిరుపేదలకు ఆర్థిక సహాయం, అన్నదాతలకు రైతు భరోసా పథకాల అమలుపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఒక్క ఎకరా కూడా వ్యవసాయ భూమి లేకుండా, కూలీ పనులు చేసుకొని జీవిస్తున్న అత్యంత నిరుపేదలకు ఆర్థిక సాయం చేసే పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభించనున్నారు. తెలంగాణలో మొత్తం 1.16 కోట్ల కుటుంబాలు ఉన్నాయని ఇటీవలే నిర్వహించిన ఇంటింటి సర్వేలో తేలింది. దీంట్లో పట్టాదారు పాసు పుస్తకాలున్న రైతులు 70 లక్షలని రెవెన్యూ రికార్డులు ఉన్నాయి. మిగిలిన 46 లక్షల కుటుంబాలకు భూమి లేదు. వీరిలో నిరుపేదలను గుర్తించేందుకు జాతీయ ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది.

**రైతు భరోసా పథకానికీ నిధుల సమీకరణ...**

దీంతో పాటు రైతు భరోసా పథకానికి నిధుల సమీకరణపై ఆర్థిక శాఖ దృష్టి పెట్టనుంది. వచ్చే నెల 14న సంక్రాంతి పండుగ నుంచి రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఇప్పటికే చాలాసార్లు తెలిపారు. దీనికి అర్హులైన రైతులను గుర్తించడానికి త్వరలోనే కొత్త మార్గదర్శకాలను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. దాంతో పాటు అనర్హులను తొలగించడానికి మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే పలు వర్గాలతో చర్చలు జరిపింది. గత ప్రభుత్వం రైతుబంధు పథకం కింద పంట సాగుచేయని భూముల యజమానులకు రూ.21 వేల కోట్లకు పైగా ఇచ్చారని, కానీ ఇప్పుడు రైతు భరోసా పథకాన్ని వాస్తవంగా సాగుచేసే నిజమైన రైతులందరికీ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. కొండలు, గుట్టలు, రహదారులకు కూడా పట్టాదారు పాసుపుస్తకాలు ఉండటంతో వాటిని గుర్తించేందుకు కసరత్తు చేస్తుంది.

## నేటి తెలంగాణ జాగృతి 'బీసీ మహాసభ'కు పోలీసుల అనుమతి..

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ జాగృతి శుక్రవారం నిర్వహించ తలపెట్టిన బీసీ సంఘాల మహాసభ యథావిధిగా జరుగనున్నది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఇందిరా పార్క్ వద్ద కొనసాగనున్నది. ఈ మేరకు మహాసభకు హైదరాబాద్ నగర పోలీసులు అనుమతులు జారీ చేశారు. బీసీ మహాసభ కోసం తెలంగాణ జాగృతి ఏర్పాట్లు పూర్తి చేసింది. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బీసీ మహాసభ నిర్వహించ తలపెట్టగా.. అనుమతి ఇవ్వకపోవడంపై బీసీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందని.. రాజ్యాంగం పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ నిరంకుశత్వం ఎందని ప్రభుత్వ తీరును తీవ్రంగా బీసీ సంఘాలు మండిపడ్డాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌కు ఎమ్మెల్సీ కవిత ఫోన్ చేసి మాట్లాడారు. సభకు అనుమతి ఇవ్వాలని కోరారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సభ నిర్వహిస్తున్నామని.. సభను అడ్డుకోవద్దని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలనే డిమాండ్‌తో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రేపు ఇందిరా పార్క్ వద్ద బీసీ మహాసభ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సభ నిర్వహణ కోసం కవిత గురువారం బీసీ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సభకు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, ఓయూ జేఏసీ చైర్మన్ డాక్టర్ బందారు వీరబాబు సైతం మద్దతు ప్రకటించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం ఎమ్మెల్సీ కవిత చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. జనాభా ధామాషా ప్రకారం 60 శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థల్లో సీట్లు కేటాయించాలని చేస్తున్న డిమాండ్‌ను తాము సమర్థిస్తున్నామన్నారు. ఓయూ ఆర్ట్స్ కాలేజ్ నుంచి భారీగా తరలి ఇందిరా పార్క్ బీసీ మహాసభకు హాజరవుతామని ప్రకటించారు.

## 'రైతు భరోసా'పై కమిటీల పేరుతో కాలయాపన: మహేశ్వర్‌రెడ్డి

**విశ్వంభర, హైదరాబాద్:** కౌలు రైతులు, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని బీజేపీ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ''రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్నారు. గతేడాది డిసెంబరు 28 నాటికే ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదు? రైతులను ఆదుకునే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? రైతు కూలీలకు ఆర్థిక భరోసా దక్కకుండా అడ్డుకుంటున్నదెవరు?బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు కానీ, ఇప్పటివరకు ఇవ్వలేదు. 15 లక్షల మంది రైతు కూలీలకు రూ.900 కోట్లు ఇస్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించినా ఇప్పటికీ ఇవ్వలేదు. రైతు భరోసాపై సబ్ కమిటీ వేసి 5 నెలలు గడచినా.. విధివిధానాలు ఖరారు చేయలేదు. ఈ నెల 4న జరిగే కేబినెట్ భేటీలో రైతు భరోసాపై తుది నిర్ణయం తీసుకోవాలని భాజపా డిమాండ్ చేస్తోంది'' అని మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

## ఆ మార్గంలో మెట్రో పనులు ఎప్పటిలోపు పూర్తి చేస్తారు?: కేపీ వివేకానంద

**విశ్వంభర, హైదరాబాద్:** మాజీ సీఎం కేసీఆర్ మార్గంలోనే సీఎం రేవంత్‌రెడ్డి నడవక తప్పదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. మేడ్చల్, శామీర్‌పేట్ వరకు మెట్రోమార్గం పొడిగిస్తూ సీఎం చేసిన ప్రకటనతో అది రుజువైందని వ్యాఖ్యానించారు. మెట్రో విషయంలోనే కాదని.. జలవనరులు, విద్యుత్ శాఖలోనూ కేసీఆర్ చూపిన మార్గంలో ముందుకు వెళ్లాల్సిందేనన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడ్చల్, శామీర్‌పేట వరకు మెట్రో మార్గం పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం ప్రజల విజయమని వివేకానంద అన్నారు. ఈ మార్గాల్లో పనులను మొదటి ప్రాధాన్యంగా పెట్టుకుని పూర్తిచేయాలని కోరారు. ఎప్పటిలోపు పూర్తి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయదుర్గం నుంచి శంషాబాద్‌కు ప్రారంభమైన పనులను రద్దు చేశారని ఆక్షేపించారు. ఆ పనులు మళ్లీ మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పనులు రద్దు చేసినప్పుడే అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించామన్నారు. సైంటిఫిక్‌గా స్టడీ చేసి పనులు ప్రారంభించిన మెట్రో రూట్‌ను రద్దు చేయొద్దని కోరామని చెప్పారు. ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేసి ఏడాది కావొస్తున్నా.. ఇప్పటివరకు తట్టెడు మట్టి కూడా వేయలేదని విమర్శించారు.

## రైతు భరోసాకు షరతులేంటీ?

**మొదటిపేజీ తరువాయి**

ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషరతుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం వారి నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత... ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు. రైతు భరోసాకు షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని, దాంతో ప్రజలు ఆ పార్టీ నాయకులపై గుర్రుగా ఉన్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మీ



కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి... ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించే ప్రయత్నిస్తూ దగా చేస్తున్నారని చెప్పారు. హామీల అమలుపై ప్రతీ ఒక్కరు గళమెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. ముఖ్యంగా గతంలో కేసీఆర్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాల వల్ల కలిగిన ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వివరించారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా నడవాలని సూచించారు. కేసీఆర్, తాము అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏ దశలో ఉందో నివేదిక సమర్పించాలి

**విశ్వంభర, హైదరాబాద్:** హెచ్ఎండీఏ పరిధిలోని అన్ని చెరువుల ఎఫ్‌టీఎల్‌ను గుర్తించి నోటిఫికేషన్ జారీకి సంబంధించిన ప్రక్రియ ఏ దశలో ఉందో నివేదిక సమర్పించాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హెచ్ఎండీఏ పరిధిలోని రామమ్మ కుంటలో ఎఫ్‌టీఎల్ పరిధిలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ నిర్మాణాలు చేపట్టడంపై ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా హెచ్ఎండీఏ పరిధిలోని అన్ని చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లకు సంబంధించిన అంశాన్ని ప్రత్యేకంగా విచారణ చేపడతామంటూ సుమోటో పిటిషన్‌గా ధర్మాసనం స్వీకరించింది. ఈ సుమోటో పిటిషన్ పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. హెచ్ఎండీఏ పరిధిలో 3,342 చెరువులున్నాయని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇందులో 2,793 చెరువులకు ఎఫ్‌టీఎల్ గుర్తింపునకు ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. 708 చెరువులకు ఎఫ్‌టీఎల్ గుర్తిస్తూ తుది నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. హైకోర్టుకు అఫిడవిట్ దాఖలు చేసిన తరువాత మరో 57 చెరువులకు తుది నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. మిగిలిన చెరువులకు ఎఫ్‌టీఎల్ నోటిఫికేషన్ జారీ చేయడానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందన్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు సమర్పించడానికి కొంత గడువు కావాలని కోరారు. ఈ వివరాలను నమోదు చేసిన ధర్మాసనం తదుపరి విచారణను ఫిబ్రవరి 4వ తేదీకి వాయిదా వేసింది. పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## అవినీతి, అరాచక కాంగ్రెస్‌ను

# గద్దె దింపేదాక పోరాటం సాగిద్దాం : కేటీఆర్

**విశ్వంభర, హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ తుగ్లక్ విధానాలపైన, నిరంకుశ పాలనపైన, హామీలను ఎగవేసిన మోసపూరిత ప్రభుత్వ తీరుపైన మన పోరాటం కొనసాగిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. పోయిన ఏడాది పాటు కాంగ్రెస్ పార్టీ పరిపాలన వైఫల్యాలను ఎండగట్టిన పార్టీ శ్రేణులకు ఒక సందేశం ఇచ్చారు. ప్రాణ సమానులైన... మన బీఆర్ఎస్ తోబుట్టువుల్లారా.. అంటూ ప్రారంభించిన కేటీఆర్, గత ఏడాది పాట చేసిన పోరాటాలను నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తూనే రానున్న రోజుల్లోనూ కాంగ్రెస్ మోసపూరిత ప్రభుత్వాన్ని గద్దెదింేదాకా పోరాటం సాగిద్దామని పిలుపునిచ్చారు.



గత ఏడాది కాలంగా ఈ కాంగ్రెస్ నిరంకుశ పాలనపై గులాబీ సైనికులందరూ కనబరిచిన పోరాట స్ఫూర్తికి పేరుపేరునా ప్రతి ఒక్కరికి శిరస్సువంచి సలాం చేస్తున్నా. గెలుపు ఓటములతో నిమిత్తం లేకుండా.. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు కనబరిచిన కదనోత్సాహం.. రాష్ట్ర స్థాయిలో పని చేసే నాయకత్వంలో కూడా మాటలకందని స్థాయిలో కొండంత స్ఫూర్తి నింపిందని కేటీఆర్ పేర్కొన్నారు.

**గ్యారెంటీల గారడీని ప్రజాక్షేత్రంలో ఎండగట్టారు..**

తెలంగాణ గ్రామ గ్రామాన ఉన్న.. గులాబీ సైనికులు రాష్ట్ర ప్రజలపక్షాన.. విరామం ఎరుగని పోరాటం చేస్తున్నారనీ, అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన ఈ తుగ్లక్ పాలన వల్ల కష్టకాలంలో ఉన్న అన్ని వర్గాల పక్షాన అలుపులేని పోరాటం చేశారని అభినందించారు. ఏడాది కాలంలో పార్టీ శ్రేణులు రైతుల పక్షాన మీరు పోరాడారు, నేతన్నల గొంతుకై మీరు నిలిచారు, మహిళా సమస్యలపై మీరు గర్జించారు, బడుగు బలహీనవర్గాల ప్రజల గళమయ్యారు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల పక్షాన సమరభేరి మోగించారు.. నిరుద్యోగుల హక్కుల కోసం కాంగ్రెస్ సర్కారును నిలదీశారు.. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీల గారడీని ప్రజాక్షేత్రంలో ఎండగట్టారని కేటీఆర్ తెలిపారు.

**బీఆర్ఎస్ శ్రేణులు మోగించిన జంగ్ సైరన్‌తో ముఖ్యమంత్రికి ముచ్చెమటలు**

'మూసీలో మూటల వేట' నుంచి 'లగచర్ల లడాయి' వరకూ.. అన్యాయం జరిగిన ప్రతిచోటా బాధితుల పక్షాన మీరు కొట్లాడారనీ, తెలంగాణ ప్రజల గుండెచప్పుడును అడుగుడుగునా మీరు ప్రతిధ్వనింపజేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు పార్టీ చేసిన పోరాటాలు.. చరిత్రపై చెరగని సంతకాలుగా నిలుస్తాయన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను, అత్యంత సమర్థంగా తిప్పికొట్టిన సందర్భాలు.. ఈ పోరాటపథంలో నిలిచి ఉండే మైలురాళ్లు మారాయి అని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా.. అసమర్థ, అనాలోచిత కాంగ్రెస్ విధానాలపై.. బీఆర్ఎస్ శ్రేణులు మోగించిన జంగ్ సైరన్ ముఖ్యమంత్రికి ముచ్చెమటలు పట్టించిందని కేటీఆర్ పేర్కొన్నారు.

**మొక్కవోని ధైర్యంతో పార్టీ శ్రేణులు నిలబడ్డ తీరు అపూర్వం..**

భారత రాష్ట్ర సమితి చేసిన అలుపెరగని పోరాటాల వల్లే.. అదానీ ఆశజూపిన రూ.100 కోట్లను ప్రభుత్వం వెనక్కి ఇవ్వాల్సి వచ్చిందన్న కేటీఆర్, లగచర్ల లడాయి.. యావత్ దేశం ముందు నియంతృత్వ కాంగ్రెస్‌ను దోషిగా నిలబెట్టిందన్నారు. ఏడాదికాలంగా ప్రభుత్వాన్ని నిలదీసే క్రమంలో నియంతృత్వ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అక్రమ కేసులు పెట్టినా.. ప్రభుత్వం ఎంత వేధించాలని చూసినా.. మొక్కవోని ధైర్యంతో పార్టీ శ్రేణులు నిలబడ్డ తీరు అపూర్వం, అసాధారణం, చారిత్రాత్మకం అని కేటీఆర్ ప్రశంసించారు.

**గులాబీ సైనికులందరికీ... గుండెల నిండా...**

దశాబ్దాలపాటు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను, కుక్కలు చింపిన విస్తరిలా మార్చే కాంగ్రెస్ కుట్రలను, అడుగడుగునా ప్రశ్నిద్దాం, నిలదీద్దామని పిలుపునిచ్చారు. మన పార్టీకి పునాది రాళ్లు, మన బీఆర్ఎస్‌కు మూలస్తంభాలు పార్టీ శ్రేణులు అని, మన గులాబీ జెండాకు.. వెన్నుముక మీరే అన్నారు. పార్టీ తరఫున నిలబడి.. కలబడే.. నేటి అలుపెరగని పోరాట యోధులే.. రేపటి తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై బీఆర్ఎస్ పక్షాన మెరిసే.. వజ్రాయుధాలుగా మారుతారని ఆకాంక్షించారు. ఏడాది పాటు అద్భుతమైన పోరాట పటిమ చూపిన గులాబీ సైనికులందరికీ... గుండెల నిండా... మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలంగాణ హైకోర్టులో జడ్జిల నియామకానికి


# చర్యలు చేపట్టాలి : వినోద్ కుమార్



**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో జడ్జిల నియామకానికి చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో హైకోర్టు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపాను.

2019 డిసెంబర్ 31 నాడు తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు వచ్చింది. కేసీఆర్ హయాంలోనే మేము పార్లమెంట్‌లో ఒత్తిడి చేసిన ఫలితంగా హైకోర్టు జడ్జిల సంఖ్యను 42కు పెంచారు. తెలంగాణ హైకోర్టుకు 42 మంది జడ్జిలు ఉండాలని నిర్ణయం తీసుకున్నా.. ఎప్పుడూ 23 మందికి మించి భర్తీ చేయడం లేదు. తెలంగాణ జడ్జిల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వారు ఎవ్వరూ లేరు. పూర్తి స్థాయిలో జడ్జిలను నియమిస్తే దళిత, గిరిజన వర్గాలకు కూడా న్యాయం జరుగుతుంది అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. హైకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య నానాటికి పెరిగి పోతోంది.. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటే తప్ప కేసులు తొందరగా పరిష్కారం కావు.

సామాజిక న్యాయం న్యాయ వ్యవస్థలో కూడా పాటించాల్సిందే. వేరే రాష్ట్రాల నుంచి తెలంగాణ హైకోర్టులో నలుగురు జడ్జిలు ఉన్నారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు కూడా న్యాయం జరుగుతుందన్నారు వినోద్ కుమార్. శామీర్ పేటకు మెట్రో రైల్ ప్రాజెక్టు వస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజల కష్టాలు పోవాలంటే నాగపూర్ తరహాలో జేబీఎస్ నుంచి శామీర్ పేట వరకు డబుల్ డెక్ ఫ్లై ఓవర్‌ను ఏర్పాటు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.



# టీజీ సెట్ సర్టిఫికెట్ల జారీ ప్రారంభం



**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ స్టేట్ - స్టేట్‌లెవెల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీజీ సెట్) సర్టిఫికెట్ల జారీని అధికారులు గురువారం ప్రారంభించారు. గతేడాది మేలో విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం సెప్టెంబర్ 10వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షా ఫలితాలను నవంబర్ 16న విడుదల చేశారు.ధృవపత్రాల పరిశీలన పూర్తైన అనంతరం సర్టిఫికెట్ల జారీని మొదలుపెట్టారు. ఓయూ పరిపాలనా భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, సెట్ మెంబర్ సెక్రెటరీ, ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్‌కుమార్ నాయక్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను జారీ చేశారు. అర్హత సాధించిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లను సెట్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒరిజినల్ అక్‌నాలెడ్జ్‌మెంట్ స్లిప్‌తో వచ్చి తీసుకోవచ్చని పేర్కొన్నారు.

## బీపీఎస్‌సీ వ్యవహారంపై ప్రశాంత్ కిశోర్ ఆమరణ నిరాహారదీక్ష!

**పాట్నా:** ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఇటీవల బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆ పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు వారాలుగా బీపీఎస్సీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలు చేపడుతున్నా, ప్రభుత్వంలో ఎలాంటి కదలిక రాలేదంటూ గాంధీ మైదానంలో ఆయన దీక్ష చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేసి.. మళ్లీ కొత్తగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. పరీక్షలో అవకతవకలకు కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆందోళనకారుల బృందం సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అమృత్‌లాల్ మీనాను కలిసిన తర్వాత కిశోర్ మీడియాతో మాట్లాడుతూ.. 48 గంటల్లోగా బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేదంటే దీక్షకు దిగుతానని అన్నారు. ఆ సమయం ముగిసినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో ఆయన ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు.డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో నిరుద్యోగులు ఆందోళన కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. పరీక్షను రద్దు చేసే ప్రసక్తే లేదని అధికారులు తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఉద్యోగార్థులు తమ ఆందోళనల్ని ఉద్ధృతం చేయగా.. ప్రశాంత్ కిశోర్ వాళ్లకు మద్దతుగా నిలిచారు.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో తిరుపతన్న బెయిల్ పిటిషన్‌పై సుప్రీంలో విచారణ

**ఢిల్లీ:** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీ తిరుపతన్న బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. తిరుపతన్న ప్రధాన నిందితుడని తెలిపారు. రాజకీయ నేతల ఆదేశాల మేరకు అందరి ఫోన్లను ట్యాప్ చేశారని, హైకోర్టు జడ్జిల ఫోన్లు కూడా ఇందులో ఉన్నాయని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఆయన కీలకంగా వ్యవహరించారన్నారు. ఆధారాలు చెరిపేయడంలోనూ కీలకంగా ఉన్నారన్నారు. 2023 డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు రాగానే ఆధారాలు ధ్వంసం చేశారని చెప్పారు.మరోవైపు తిరుపతన్న పాత్రపై ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలైందని ఆయన తరఫు న్యాయవాది సిద్దార్థ దవే తెలిపారు. 9 నెలలుగా జైలులో ఉన్నారని వాదించారు. తప్పనిసరైతేనే జైలులో ఉంచాలని సుప్రీంకోర్టు గతంలో తీర్పులిచ్చిందని ప్రస్తావించారు. బెయిల్ పొందడం హక్కు అని చెప్పారు. ఈక్రమంలో తిరుపతన్న పాత్రపై దర్యాప్తు ఎప్పటికి పూర్తిచేస్తారని అత్యున్నత న్యాయస్థానం ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది.



సుదీర్ఘకాలం కొనసాగడం సరికాదని చెప్పింది.దర్యాప్తు కొనసాగింపు పేరుతో పిటిషనర్ స్వేచ్ఛను అడ్డుకోలేమని పేర్కొంది. విచారణ పూర్తిచేసేందుకు మరో 4 నెలలు పడుతుందని ప్రభుత్వం తరఫు న్యాయవాది చెప్పారు. ఎంత సమయం పడుతుందో రాతపూర్వకంగా చెప్పాలని ధర్మాసనం ఆదేశించింది. ఈక్రమంలో అఫిడవిట్ దాఖలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది లూథ్రా సమయం కోరారు. దీంతో ధర్మాసనం విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది.

## వినూత్నంగా సమగ్ర శిక్ష అభియాన్ ఉపాధ్యాయుల సమ్మె..



**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్రంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉపాధ్యాయుల సమ్మె కొనసాగుతోంది. 24వ రోజు ఉద్యోగులు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ట్వీట్లను ఫ్లెక్సీ కొట్టించి నిరసన తెలిపారు. ఇక సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రుల ఫొటోలను ఫేస్ మాస్కులుగా ధరించిన నిరసన వ్యక్తం చేశారు.తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆయా జిల్లా కేంద్రాల్లో ఉద్యోగులు భారీ ర్యాలీ తీశారు. కలెక్టరేట్ల ఎదుట ఎస్ఎస్ఏ ఉపాధ్యాయుల రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. విద్యాశాఖలో ఎస్ఎస్ఏ ఉద్యోగులను విలీనం చేయాలని డిమాండ్ చేశారు.ఎస్ఎస్ఏ ఉద్యోగులు పలు జిల్లాల్లో వంటా వార్పు కార్యక్రమం కూడా నిర్వహించారు. తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. నారాయణపేట, ఆదిలాబాద్, జనగామ, జోగులాంబ గద్వాలతో పాటు పలు జిల్లాల్లో వంటా వార్పు నిర్వహించారు.

## ఖలిస్థానీ వేర్పాటువాది.. అమృత్ పాల్ సింగ్ కొత్త పార్టీ..?

**చండీగఢ్:** ఖలిస్థానీ వేర్పాటు వాది, 'వారిస్ పంజాబ్ దే' చీఫ్ అమృత్ పాల్ సింగ్ త్వరలో కొత్తగా రాజకీయా పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జనవరి 14న కొత్త పార్టీని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. పంజాబ్‌లోని శ్రీ ముక్తసర్ సాహిబ్ జిల్లాలో జరగనున్న ఓ కార్యక్రమంలో పార్టీ పేరును ప్రకటించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కాగా.. అమృత్‌సర్ జిల్లా అజ్‌నాలా పోలీసులపై దాడి కేసులో అమృత్‌పాల్ పేరు దేశంలో మార్మోగిన సంగతి తెలిసిందే. అతడు చాలా కాలం దుబాయిలో ఉన్నాడు. 'వారిస్ పంజాబ్ దే' సంస్థ వ్యవస్థాపకుడు దీప్‌సిద్ధూ మరణంతో అమృత్‌పాల్ ఆ సంస్థకు తానే నాయకుడినని ప్రకటించుకున్నాడు.

అప్పటి నుంచి ఖలిస్థానీ కార్యకలాపాలకు ఏకంగా పంజాబ్‌నే స్థావరంగా ఎంచుకున్నాడు. అజ్‌నాలా ఘటన తర్వాత దాదాపు నెల రోజులు అజ్ఞాతంలో గడిపాడు. చివరికి జర్నైల్ సింగ్ గ్రామమైన రోడేవాల్‌లోని గురుద్వారాలో అతడిని అరెస్టు చేసి డిబ్రూగఢ్ జైలుకు తరలించారు. గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అతడు స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాడు. కాంగ్రెస్ అభ్యర్థి కుల్బీర్ సింగ్‌పై లక్షన్నర ఓట్లకు పైగా తేడాతో విజయం సాధించాడు. ప్రస్తుతం కొత్త పార్టీని స్థాపించేందుకు సిద్ధమయ్యాడని.. మరికొన్ని రోజుల్లో పార్టీ పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

## బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ చేసింది: పొన్నం

**విశ్వంభర, కోహెడ:** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం రూ.30 వేల కోట్లు కేటాయించామన్నారు. నేటి కేబినెట్ సబ్ కమిటీలో రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటామన్నారు. సంక్రాంతికి రైతు భరోసా, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు వస్తాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.






### మహిళా విద్యా ప్రదాత, సంస్కర్త..

# ఉద్యమశీలి సావిత్రిబాయి ఫూలే

**"సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు.., స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.. స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి. స్త్రీపురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కు ఉంటుందని, అందుకే అందరూ చదవాలి... అందరూ సమానంగా బ్రతకాలి... అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి. నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి ప్రాముఖ్యత గొప్పది.**



1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నమ్ గావ్ లో సావిత్రిబాయి జన్మించింది. విద్య ద్వారా సమాజంలో ఉన్న అసమానతలను చదును చేయాలని... 18వ శతాబ్దంలోనే మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రీబాయి పూలే దంపతులు ప్రయత్నించారు. మొక్కవోని వారి దీక్ష వల్ల అప్పటి సమాజంలో హీన స్థితిలో ఉన్న స్త్రీల జీవితాలకు అండ దొరికింది. భర్త జ్యోతిబా పూలే ప్రోత్సాహంతో స్వయంగా చదువుకున్న సావిత్రీబాయి దేశంలో మహిళా విద్యకు దారిదీపం అయింది. 1840లో 9 ఏళ్ల సావిత్రీబాయి వివాహం 13 ఏళ్ల జ్యోతిబా పూలేతో జరిగింది. స్త్రీలకు విద్య చాలా అవసరం అని గ్రహించి ముందు తన భార్య సావిత్రీబాయికి చదువు నేర్పాడు జ్యోతిబా. భారతదేశ చరిత్రలోనే స్త్రీ విద్యను మొట్ట మొదట ప్రవేశపెట్టిన వాడు జ్యోతిబాపూలే. తన పొలం దగ్గర మామిడి చెట్టు నీడలో మొట్ట మొదటి పాఠశాల పెట్టాడు. ఆ పాఠశాలలో ఆయన అక్క సుగుణబాయి, భార్య సావిత్రీ బాయి విద్యార్థులు! స్త్రీ విద్యా ప్రయోగశాలగా ఆ పాఠశాల చరిత్రలో మిగిలిపోయింది.చదువు నేర్చుకునే క్రమంలో సావిత్రీబాయి ఎన్నో పుస్తకాలు చదివి స్త్రీ ఎంత దారుణ స్థితిలో ఉందో అర్థం చేసుకుంది. అదే సమయంలో అమెరికా నల్లజాతి వివక్ష వ్యతిరేక పోరాట నాయకులు థామస్ క్లార్క్ జీవిత చరిత్ర చదివి స్ఫూర్తి పొందింది. బ్రాహ్మణ స్త్రీలతోపాటూ బహు జన స్త్రీ జనోద్ధరణకు భర్తతో పాటూ నడుం బిగించింది. స్త్రీ జనోద్ధరణకు సంబంధించిన అన్ని కార్యక్రమాలకూ ఆమే ఇన్‌చార్జ్‌గా వ్యవహరించింది. 1847 నాటికి భర్తతో కలిసి బాలికలకోసం పూనేలో మొదటి పాఠశాల ప్రారంభించారు. ఈ పాఠశాల నడపటం కొందరికి నచ్చలేదు. దీంతో సావిత్రీ బాయిపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచేదారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారు.బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాత మార్చుకుని, మరలా వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చేది. ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా 'నా విధిని నేను నిర్వహిస్తున్నాను' అని చెప్పేది. పట్టు వీడక వారు సాగించిన విద్యా ఉద్యమానికి తక్కువ కాలంలోనే సహకారం గుర్తింపు లభించాయి.

ఒకరు తమ ఇంటి ఆవరణను బడి కోసం ఇస్తే, కొంత మంది పుస్తకాలు సేకరించారు. మోరోవిఠల్, వాల్వేకర్, దియోరావ్ వంటి ప్రముఖులు పాఠశాల నిర్వహణకు సహకరించారు. 1851లో మరల పాఠశాల ప్రారంభించారు. బాలికల చదువు కోసం ,విద్యాభివృద్ధి కోసం సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేసింది. మెల్లమెల్లగా పూలే దంప తులు 18 పాఠశాలలను స్థాపించారు. అయితే నాటి ఛాందసవాదులు సావిత్రీబాయి మామగారిని... ఆయన కొడుకూ, కోడలూ శాస్త్ర విరుద్ధంగా వ్యవహ రిస్తున్నారని రెచ్చగొట్టారు. దీంతో పూలే దంపతులను మామగారు ఇంటి నుండి వెళ్లగొట్టారు. అయినా ఆ దంప తులు తమ మార్గాన్ని మార్చు కోలేదు. ఆత్మహత్య చేసుకోబోతున్న కాశీ బాయి అనే గర్భవతి అయిన బ్రాహ్మణ వితంతు మహిళను కాపాడి ఆమె కన్న పిల్లవాడిని దత్తత తీసుకుని 'యశ్వంతరావు' అని పేరు పెట్టుకొని పెంచి పెద్ద చేశారు.1852లోనే మహిళాసేవ మండల్ పేరిట మహిళా సంఘాన్ని స్థాపించారు. వితంతువుల పట్ల వివక్ష, అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా వివిధ పోరాటాలు నడిపారు. అనాథ బాలలు, బాలికలు అందరూ తమ బిడ్డలేనని భావించారు. 1874లో ఒక వితంతువు బిడ్డను పూలే దంపతులు దత్తపుత్రుడిగా స్వీకరించారు. ఆ బిడ్డకు యశ్వంత్ అనే పేరుపెట్టి పెద్దవాడిని చేసి డాక్టర్ను చేశారు.1873లోనే సత్యశోధక్ సమాజం మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు అనేకం జరిపించారు. భార్యను కోల్పోయిన ఒక యువకుడికి తన స్నేహితురాలి బిడ్డతో పెండ్లి చేశారు సావిత్రిబాయి భర్తతోపాటు తాను కూడా అన్ని కష్టాల్ని అవమానాల్ని సహించింది. సావిత్రీబాయి ప్రపంచ చరిత్రలోనే భర్తతోపాటు ఉద్యమ జీవితంలో కలిసి నడిచిన ఆదర్శ సహచరిగా ఆమె నిలిచిపోయింది. సావిత్రిబాయి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి విద్యాబోధనకు, బాలికలకు అంకిత మైంది. సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం పెద్దలతో ఘర్షణ పడవలసివచ్చినా బెదరలేదు.అనాథ స్త్రీలకు, పిల్లలకు శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేయించింది. సత్యశోధక సమాజంలో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి కులాంతర వితంతు వివాహాలు జరిపించింది.


1876-77లో మహా రాష్ట్రలో భయంకరమైన కరువు వచ్చి జనాలు ఆకలితో అలమటిస్తుంటే తమ 'సత్య శోధక సమాజ్' ద్వారా ఆహార సేకరణ చేసి ఆదుకున్నారు.1890లో భర్త జ్యోతిరావు పూలే మరణిస్తే అంత్యక్రియలు జరిపే సందర్భంలో బంధువులు, దత్తపుత్రులు ఘర్షణ పడుతుంటే తానే చితికి నిప్పు అంటించి అంత్యక్రియలు పూర్తి చేసింది. ఆమె తెగువకు యావత్ భారతదేశం దిగ్భ్రాంతి చెందింది.189697లో సంభవించిన తీవ్ర కరువు, ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ఈ పరిస్థితుల్లో కరువు ప్రాంతాల్లోని పేదలకు జోలెపట్టి విరాళాలు సేకరించి అందించారు. ప్లేగువ్యాధి సోకిన పేదలకు దగ్గరుండి సేవలందించారు. 1890వ దశకంలో ప్లేగు వ్యాధి బారినపడిన పిల్లల కోసం వైద్య శిబిరాలు నిర్వహించింది. దుర్భరమైన కరువు పరిస్థితుల్లో కూడా రోజుకు 2 వేల మంది పిల్లలకు భోజనాలు పెట్టించింది. 1897వ సంవత్సరం, మార్చి 10న ఒక పిల్లవాడికి సేవ చేస్తుండగా ఆమెకు ఆ వ్యాధే సోకి మరణించింది.

సావిత్రిబాయి పూలే గొప్ప కవి, రచియిత్రి, చక్కటి ఆలోచనలు, త్యాగం, సేవ, నిబద్ధత కలిగిన మహిళ. 1854లో కావ్యపూలే అనే ఒక కవితా సంపుటి రచించారు. అభంగ్ అనే రచన ఆనాటి సామాజిక పరిస్థితులకు అద్దం పట్టేలా ఉండేది. సూటిగా, సరళంగా ప్రకృతి వర్ణన జానపద కళలు, ప్రతిబింబించే కావ్య రచనలు చేశారామె. 1891లో ప్యాన్కాశీ సుభోధ్ రత్నాకర్ 11 పేరిట కవితా సంపుటిని ప్రచురించారు. క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే సావిత్రీబాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతారగా వెలుగొందుతూనే ఉంటుంది. సావిత్రీబాయి పూలే మంచి ఉపాధ్యాయురాలే కాదు, కవయిత్రి కూడా. ఆమె రచించినటువంటి 'కావ్య పుష్పాలు' అనే సంపుటి చాలా గొప్పది. ప్లేగు వ్యాధి గ్రస్థులకు సేవ చేస్తూ ఆ వ్యాధికే బలై 1897 మార్చి 10వ తేదీన తుది శ్వాసవిడిచి ఎందరికో స్ఫూర్తిప్రదాతగా నిలిచిన మహనీయురాలు సావిత్రీబాయి.



**- డా.కిరణ్ కుమార్ కొమ్రేవార్**
**బీఆర్ఎస్ సమన్వయ కమిటి సభ్యుడు, ముథోల్ నియోజకవర్గం**

# రిజర్వేషన్ల పెంపుతోనే బీసీల భవిష్యత్!




కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్ తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకొని నేడు ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నదని ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం కాలయాపన చేసే ప్రయత్నం చేస్తున్నదని కవిత ఆరోపిస్తున్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడం, రిజర్వేషన్ల పెంపు ప్రధాన డిమాండ్లుగా తాము మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బీసీ మహాసభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఈనేపథ్యంలో కులగణనతోనే బీసీలకు భవిష్యత్తు ఉందని పలువురు బీసీ నేతలు అంటున్న నేపథ్యంలో విశ్వంభర ప్రత్యేక కథనం..

1931 తర్వాత కులగణన జరగకపోవడం వల్ల చాలా కులాలకు సంక్షేమ ఫలాలు అందక అభివృద్ధిలో కూడా వెనుకబడిపోయారు. ఈ సంపూర్ణ కులగణన ద్వారా వారి స్థితిగతులు ఎలా ఉన్నాయో తెలవడంతోపాటు, వారికి ఏం చేయాలో అనేటువంటి విషయం కూడా తెలుస్తుందని ప్రభుత్వం యోచిస్తుంది. సంపూర్ణ కుటుంబ సర్వే వల్ల జనాభా ప్రాతిపదికన బడ్జెట్, నిధులు, రిజర్వేషన్లు పెంచడం వీలవుతుంది. గతంలో తమిళనాడులో 1982లో అంబాకర్ కమిషన్ నూరు శాతం జనాభా, కులగణన, కుటుంబ సర్వే చేయడం వల్ల 69% రిజర్వేషన్లకు ఆధారమైంది. 2016లో కర్ణాటకలో ఇలాంటి సంపూర్ణ సర్వే నిర్వహించడం జరిగింది. నిజానికి కులగణన డిమాండ్ 1950 నుంచి ఉన్నది. బ్రిటిష్ పాలనలో 1881 నుంచి 1931 వరకు ప్రతి పదేండ్లకు ఒకసారి జరిగే జనాభా గణనలో కులాలవారీగా జనాభా లెక్కలు సేకరించారు.

నిజాం రాష్ట్రంలో కూడా సెన్సస్‌తో పాటు కులగణన జరిగింది కానీ 1951 సెన్సెస్‌లో అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఒబిసిల కులగణనను సమ్మతించకపోవడం వల్ల అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ డిమాండ్ కొనసాగుతూ ఉంది. ఈ మధ్య జాతీయ ప్రాధాన్యత అంశంగా మారింది. లెక్కల ప్రకారం విద్య, ఉద్యోగ రంగాల్లో ఎస్‌సిలకు 1947 నుంచి, ఎస్‌టిలకు 1950 నుంచి రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. ఒబిసిలకు సంబంధించి సుప్రీం కోర్టు తీర్పు బాలాజీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మైసూర్ తీర్పు 1962 ప్రకారం రిజర్వేషన్లు 50% మించకుండా మండల కమిషన్ నివేదిక ప్రకారం ఉద్యోగాలలో 27% 1993 నుంచి, కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థల్లో 93వ రాజ్యాంగ సవరణ ద్వారా 2006 నుంచి కల్పిస్తున్నారు. బిసిలను రాజకీయ పార్టీలు ఎప్పటికీ కార్యకర్తల్లాగానే చూస్తున్నాయి.

వారికి ఉన్నత పదవులను కట్టబెట్టడం లేదు. ఓట్ల కోసం మాత్రమే వారిని వాడుకుంటున్నారు. బిసిలపై ప్రేమ చూపినట్టు నటించి, హామీలిచ్చి అధికారంలోకి రాగానే బిసిలను పట్టించుకోవడం లేదు. అందుకే బిసి నాయకులు ఉన్నతమైన రాజకీయ పదవులలో కనిపించడం లేదు. అందుకోసం బిసిలంతా ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైంది. స్థానిక సంస్థల ఎన్నికలతో ఈ కులగణనకు ప్రత్యక్ష సంబంధం ఉంది. దీని ద్వారా రాజకీయ ముఖచిత్రమే మారిపోయే అవకాశం ఉంది. పార్లమెంటు, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వేషన్లు ఉన్నాయి. వాటిని ఎవరూ కూడా మార్చలేరు. కానీ బిసిలకు స్థానిక సంస్థల్లోనే తప్ప, పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో రిజర్వేషన్లు లేవు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు రిజర్వేషన్లను ప్రభుత్వాలు మార్చడం, చాలా మంది కోర్టుకు వెళ్లడం, రిజర్వేషన్లు ఇవ్వడానికి ఆధారమైనటువంటి కులజనాభా లెక్కలు అడగడం గత ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నటువంటి విషయం.

గతంలో 1986లో ఎన్‌టి రామారావు ప్రభుత్వం హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్లు ప్రారంభమయ్యాయని చెప్పవచ్చు. అప్పుడు 20%గా ఉండేది. తర్వాత కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో 34 శాతానికి పెరగగా, 2019లో సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా కెసిఆర్ ప్రభుత్వం దాన్ని 22 శాతానికి తగ్గించింది. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో బిసి కులాల జనాభా వివరాలు సేకరిస్తే ఆ తర్వాత చట్టసభల్లో కూడా తమ సీట్ల సంఖ్య పెరగాలని, రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ వస్తుందనేటువంటి నేపథ్యంలో పాలక వర్గాలకు చెందిన అగ్రనేతలు కొంత అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు బిసి కులాల జనాభా వివరాలను శాస్త్రీయంగా సేకరించాలి. చేపట్టబోయే ఈ సర్వే కేంద్ర ప్రభుత్వంతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం కూడా వీటిని గుర్తించేలా ఉండాలి. ఈ కులాల జనాభా వివరాలను సేకరించే ముందు వారికి ఒక అవగాహన అనేటువంటిది అవసరం. దేశ జనాభాలో 56% గా ఉన్న బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల ఇటు అసెంబ్లీ లోను, అటు పార్లమెంట్‌లోను ఎక్కువ సంఖ్యలో బిసిలు నష్టపోతున్నారు. బిసి నాయకులు ఉన్నత పదవుల్లో కనిపించడం లేదు. పార్లమెంట్‌లో 15% కూడా బిసిల బలంలేదు. దేశంలో 16 రాష్ట్రాల నుంచి ఒక్క బిసి ఎంపి కూడా లేరు. రిజర్వేషన్‌లు లేకపోవడం వల్ల ఆర్థికంగా ఉన్నటువంటి వారు మాత్రమే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తరతరాలుగా బీసీలకు అన్యాయం జరుగుతుంది. వారిని ఇప్పటికే ఎన్నో పార్టీలు మోసం చేశాయి.

విద్య, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో బిసిలు ముందు నుండి అనేక వివక్షలకు గురవుతున్నారు. వీరి ఎదుగుదలకు కులగణన ఒక గొప్పఅవకాశం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్‌లో అధికారంలోకి రాగానే 100 రోజుల్లో 23 నుంచి 42 శాతానికి ఒబిసి రిజర్వేషన్లను పెంచుతామని హామీ ఇచ్చింది. దాన్ని పరిగణనలోకి తీసుకొని తెలంగాణలో కులగణన చేయాలని మంత్రివర్గం ఆమోదం కూడా తెలిపింది. 2018లో బిసి కులగణనను చేస్తామని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నటువంటి కులగణనను ప్రభుత్వం మార్చి 15వ తేదీన జిఒ నెంబర్ 26ను 2024 ద్వారా మొత్తం తెలంగాణ ప్రజల జీవన స్థితిగతులు, వృత్తి, విద్య, ఉపాధి, ఉద్యోగావకాశాలు, కుటుంబ పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులు ఇలా మొదలైనటువంటి వివరాలను సేకరించాలని నిర్ణయించింది. అందుకనుగుణంగా జనగణనలో భాగంగా కులగణన చేపట్టింది. అయితే కాంగ్రెస్‌కు బీసీలపై వివక్ష ఉందని, అందుకే స్థానిక ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్ల పెంపు అమలులో కాంగ్రెస్ తాత్సారం చేస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తుంది. దేశంలో అధిక సంఖ్యలో ఉన్నటువంటి బిసిలకు 23% రిజర్వేషన్లు కూడా లేవు. బిసి బిల్లు కోసం ఉద్యమిస్తున్న వారిని ఎన్‌డిఎ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదు.అయితే బీసీలకు రిజర్వేషన్ల పెంపుతోనే భవిష్యత్తు ఉంటుందని బీసీలందరూ గుర్తించాలి. బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్టు బోధించు, సమీకరించు, పోరాడు అనేటువంటి మాటలను బిసిలు ఆదర్శంగా తీసుకొని ఒక ఉద్యమాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది.



**- బొల్ల శివశంకర్ నేత**
**అఖిల భారత పద్మశాలి రాజకీయ విభాగం అధ్యక్షుడు**

## ఎమ్మెల్సీ కవితకు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు

### బీసీలకు పెద్దపీట వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే

### బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్



**విశ్వంభర,హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కల్వకుంట్ల కవితకు డిమాండ్ చేసే నైతిక హక్కు లేదని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత గౌడ్ అన్నారు. గురువారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ కామారెడ్డి సభలో మా పార్టీ అధినేత బీసీ డిక్లరేషన్ ప్రకటించిన నేపథ్యంలో అన్ని హామీలు అమలు చేయాలని కవిత డిమాండ్ చేయడంలో అర్థం లేదని అసలు బీసీల గురించి మాట్లాడే నైతిక అర్హత ఆమెకు లేదని విమర్శించారు. ఒక్కసారి మీ తండ్రి మాజీ ముఖ్యమంత్రిని కనీసం మీ పార్టీలో పార్టీ అధ్యక్షుడిని కానీ కార్యవర్గ ఛీఫ్ ను కానీ బీసీ అభ్యర్థిని ఎందుకు నియమించలేదని అడిగిన తర్వాత పత్రికా ప్రకటన ఇవ్వాలని, కల్వకుంట్ల కవిత బిసి వర్గాల గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు.

ప్రజా పాలన పేరుతో తమ అధినేత రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో బీసీలకు పెద్దపీట వేస్తున్న సంగతి ఆమెకు కనిపించకపోవచ్చు అని అన్నారు. కండ్లు ఉండి చూడలేని కబోదులు కొందరు రాష్ట్రంలో ఉన్నారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 25 బడ్జెట్లో బీసీ సంక్షేమానికి 9200. 32 కోట్లు కేటాయించిందని ఒక్కసారి గతాన్ని ఆమె పరిశీలించాలని 10 సంవత్సరాల కాలంలో బీసీలకు ఆ ప్రభుత్వంలో చేసింది ఏమిటో? గుర్తు చేసుకోవాలని సూచించారు. గత ఆర్థిక సంవత్సరం కన్నా ఈ ఆర్థిక సంవత్సరంలో 2971.32 కోట్లు అధికంగా బడ్జెట్లో ప్రవేశపెట్టడం జరిగిందని గుర్తు చేశారు.

ప్రజా పాలనలో ప్రత్యేకంగా బీసీ వర్గాల విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గత పది సంవత్సరాలలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన వారు ఇప్పుడు హామీల అమలు గురించి ప్రశ్నించడం సిగ్గుచేటని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని వాస్తవాలు ఇలా ఉండగా ఈనెల 3న మహాసభ నిర్వహించే ముందు ఎమ్మెల్సీ కవిత వాస్తవాలు తెలుసుకొని ప్రకటనలు చేయాలని సూచించారు.

తెలంగాణ జాగృతి పేరుతో కవిత ఎంత అవినీతికి పాల్పడ్డారో'కనీసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా వెనకబడిన తరగతుల వారిని నియమించారా? అని ఆయన ప్రశ్నించారు, కవిత తన లిక్కర్ కేసు గురించి జనవరి 3వ తేదీన జరిగే సభలో వివరణ ఇవ్వాలని, బిసి సంక్షేమం గురించి కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు ఆమెకు లేదని ఇకనైనా ప్రజా పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వంపై బట్ట కాల్చి మీద వేయడం మానుకోవాలని శ్రీకాంత్ గౌడ్ సూచించారు.

## అబ్బురపరిచిన నూతన సంవత్సర వేడుకలు



**విశ్వంభర, హైదరాబాద్ :** కాలాతీత నైపుణ్యం, విలాసానికి ప్రతిరూపమైన వేగా జ్యువెలర్స్, పండుగ సీజన్‌లో హైలైట్‌గా నిలిచే దగదగల ఆభరణాల సోయగం వేగ జ్యువెలర్స్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నూతన సంవత్సర వేడుకలను వేగ ఘనంగా నిర్వహించింది. ఈ ప్రత్యేకమైన ఈవెంట్‌ను మై హోమ్ భూజా, హైటెక్ సిటీలో కుటుంబాలతో, చిన్న పిల్లలు అందరూ కలసి వినోదం, కమ్యూనిటీ యొక్క భావాన్ని మిళితం చేయడం ద్వారా మేము 2025 ని సుమారు 2 వేల మంది తో సంతోషాలతో స్వాగతిస్తున్నాము అని మై హోం భూజ ప్రెసిడెంట్ నడింపల్లి నాని రాజు తెలిపారు. మన సమిష్టి ప్రయాణాన్ని పునర్నిర్వచించు కోవడానికి సిద్ధంగా ఉన్న 2025లో ప్రపంచం ధైర్యంగా అడుగు పెట్టింది. ప్రతి నూతన సంవత్సరంలో తాజా అవకాశాలు, కొత్త లక్ష్యాలు మరియు ప్రగతి కోసం ఉమ్మడి ఆకాంక్షల వాగ్దానం వస్తుంది. ఈ సంవత్సరం, గతంలో కంటే ఎక్కువగా, ప్రతి రంగంసాంకేతికత, సుస్థిరత, ఆరోగ్య సంరక్షణ, అంతకు మించి పరివర్తనాత్మక పురోగతికి సంభావ్యతను కలిగి ఉంది అని వేగ జ్యువెలర్స్ నవీన్ కుమార్, మనిదీప్ & కళ్యాణ్ తెలిపారు.

# పౌర సేవకుల సామర్థ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం

## ప్రభుత్వ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్‌తో కేఎస్‌పీపీ అవగాహన



**విశ్వంభర సంగారెడ్డి:** భారత ప్రభుత్వంలోని కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ (సీబీసీ) తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) గురువారం న్యూఢిల్లీలోని సీబీసీ కార్యాలయంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వంలోని మానవ వనరుల నిర్వహణ పద్ధతులను మెరుగుపరచడం, భారతదేశంలోని 2.5 కోట్ల పౌర సేవకుల సామర్థ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ నాలెడ్జ్ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకుంది. ఈ అవగాహనా ఒప్పందంపై సంతకాల కార్యక్రమంలో, కేఎస్ పీపీ తరఫున డీన్, పూర్వ రాయబారి సయ్యద్ అక్బరుద్దీన్, డాక్టర్ షరీక్ హసన్ మనజీర్ లు, సీబీసీ ప్రతినిధి బృందంలో మానవ వనరుల విభాగం సభ్యుడు డాక్టర్ ఆర్. బాలసుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శి ఎస్.పీ. రాయ్, ఇతర అధికారులు రాహుల్ పోర్వాల్, నికితా సురానా తదితరులు పాల్గొన్నారు. భారత ప్రభుత్వం, దాని మానవ వనరుల అభ్యాసాలు, సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలను చేపట్టడం ద్వారా భారతదేశం యొక్క అమలు సామర్థ్యాన్ని సమూలంగా పెంచాలని లక్ష్యాన్నిచ్చింది. ఈ అంశంలో సీబీసీ ముందంజలో ఉండి, వివిధ మంత్రిత్వ శాఖల పరిధిలోని విభాగాల కోసం సామర్థ్యాలను పెంపొందించే ప్రణాళికలను రూపొందించి, అమలు చేయడానికి కృషి చేస్తోంది. దీనికోసం సీబీసీ సమగ్రమైన, ముందు చూపుతో కూడిన వ్యూహాలను అభివృద్ధి చేయడానికి ప్రముఖ సంస్థలతో వ్యూహాత్మక జాన భాగస్వామ్యాలను ఏర్పాటు చేసుకుంటోంది. ఈ నాలెడ్జ్ పార్టనర్ షిప్ కింద, కే.ఎస్.పీ.పీ భారతదేశం నుంచి పాలనా విధానాలు, ప్రపంచ ఉత్తమ అభ్యాసాలను మిళితం చేసే భారతదేశ కేంద్రీకృత కేస్ స్టడీస్, నిజ-సమయ విధాన అనుకరణలతో (రియల్ టైమ్ పాలసీ సిమ్యులేషన్) సహా వాటికి అనుగుణమైన అభ్యాస వనరులను అందిస్తుంది. ప్రవర్తనా నైపుణ్యాల శిక్షణతో పాటు నైతిక నిర్ణయాధికారం, నాయకత్వం, డిజిటల్ పాలనతో పాటు యోగ్యత-ఆధారిత మాడ్యూల్స్ పై దృష్టి సారిస్తూ అధునాతన శిక్షణా కార్యక్రమాలను అభివృద్ధి చేస్తుంది. సమగ్ర అవసరాల విశ్లేషణలను కూడా కే.ఎస్.పీ.పీ నిర్వహించడంతో పాటు, ప్రభుత్వ పనితీరు లక్ష్యాలతో శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి పాత్ర - ఆధారిత యోగ్యత పటాలు, అంతరాల విశ్లేషణ సాధనాలను కూడా సృష్టిస్తుంది. చొరవ యొక్క ప్రభావాన్ని అంచనా వేయడానికి, విధాన ఆవిష్కరణ ప్రయోగాలను చేయడానికి, డేటా ఆధారిత అంతర్దృష్టులను రూపొందించడానికి ఈ సహకారం, శిక్షణకు ముందు, ఆ తరువాత అంచనాలను కలిగి ఉంటుంది. అంతేకాక, ప్రభుత్వ అధికారుల కోసం ఆన్ లైన్, హైబ్రిడ్ కోర్సులను రూపొందించడానికి, దాని డిజిటల్ మౌలిక సదుపాయాల రూపకల్పనలను కేఎస్ పీపీ చేస్తుంది. అందుబాటులోని, ప్రభావవంతమైన అభ్యాస పరిష్కారాలను కూడా నిర్ధారిస్తుంది. కే.ఎస్.పీ.పీ, సీబీసీ మధ్య ఈ భాగస్వామ్యం, కేంద్ర ప్రభుత్వ పాలనలో విప్లవాత్మక మార్పులకు, భారతదేశ పౌర సేవల సామర్థ్యాన్ని పెంపొందించడానికి భాగస్వామ్య నిబద్ధతకు ప్రతీక. పబ్లిక్ పాలసీ ఎడ్యుకేషన్ లో కే.ఎస్.పీ.పీ యొక్క నైపుణ్యాన్ని, సామర్థ్య నిర్మాణానికి బలమైన విధానాలు పొందించడానికి సీబీసీ మిషన్ ను ఉపయోగించడం ద్వారా సహకారం, ప్రభావవంతమైన, స్థిరమైన ఫలితాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## విధుల్లో చేరిన గ్రూప్-4 ఉద్యోగులు



**విశ్వంభర, మహబూబాబాద్:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 పరీక్ష ద్వారా నూతనంగా ఎంపికైన 15 మంది వార్డు ఆఫీసర్లు మహబూబాబాద్ మున్సిపాలిటీకి వచ్చారు. ఈ మేరకు గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డిని, వైస్ ఛైర్మన్ మార్నేని వెంకన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ వైస్ ఛైర్మన్ లు వార్డు ఆఫీసర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతి



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సిరిపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగరి విఠలయ్య (84) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. వారు సిరిపురం గ్రామానికి ఎన్నో విశిష్ట సేవలు అందించారు. గ్రామంలో వివిధ పదవుల్లో భాగంగా, సిరిపురంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షులుగా, శ్రీ శివభక్త మార్కండేయ దేవస్థానం అధ్యక్షులుగా, గ్రామ పంచాయతీ వార్డు మెంబరుగా, సిరిపురం చేనేత సహకార సంఘం డైరెక్టరుగా, వివిధ హోదాల్లో ఉండి గ్రామానికి ఎంతో తోడ్పడ్డారు. వారి మధుర జ్ఞాపకాలు తలుచుకొని గ్రామంలో పద్మశాలి కుల బాంధవులు రెండు నిమిషాలు మౌనం పాటించి, చిత్రపటానికి పూలమాలవేసి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు అప్పం రామేశ్వరం, సిరిపురం పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి రాపోలు రమేష్, శివభక్త మార్కండేయ సంఘం నిర్మాణ కమిటీ అధ్యక్షులు గుండు రాములు, ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసు, జెల్ల శ్రీనాదం, జెల్లా లక్ష్మీనారాయణ, రాపోలు పాపయ్య, రాపోలు సత్తయ్య, పున్న యాదగిరి, గంజి సత్యనారాయణ, అప్పం లక్ష్మీ నరసయ్య, అందే నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దంపతులకు వేద ఆశీర్వచనం



**విశ్వంభర, నార్కెట్ పల్లి:** నూతన సంవత్సరం పురస్కరించుకొని నకిరేకల్ శాసన సభ్యులు వీరేశం దంపతులకు దూప దీప నైవేద్య అర్చకుల రాష్ట్ర అధ్యక్షులు దౌలతబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో నియోజకవర్గం పరిధి లోని వివిధ గ్రామాలలో నుండి వచ్చిన అర్చకుల బృందం ఎమ్మెల్యే స్వగృహం కు వెళ్లి వేముల వీరేశం దంపతులకు ఘనంగా వేద ఆశీర్వచనం అందచేశారు. అనంతరం ఇంటికి వచ్చిన అర్చకులలకు, తన తనయుడు విపుల్ కుమార్ తో నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమం లో అర్చకులు వాసుదేవ శర్మ, భగవాన్ శర్మ, జానకి రామ శర్మ పాల్గొన్నారు.

## పోలయ్య కూకట్లపల్లికి సాహితీ సత్కారం



**విశ్వంభర, చిక్కడపల్లి:** మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గౌరవాధ్యక్షులు మైన్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ వి.డి రాజగోపాల్ పుట్టినరోజు. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1 న హైదరాబాద్ తాజ్ హొటల్లో కవి సమ్మేళనం, పుస్తకావిష్కరణ సభ ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ విశిష్ట ఆత్మీయ గౌరవ అతిథులుగా కళారత్న డా. బిక్కి కృష్ణ, విమల సాహితీ సమితి వ్యవస్థాపకులు డా. జల్దీ విద్యాధర్, గజల్ క్వీన్ వాసిరెడ్డి మల్లేశ్వరి, సమీక్ష సామ్రాట్ నాళేశ్వరం శంకరం, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, నటుడు సాధనాల వెంకటస్వామి నాయుడు తదితర సాహితీ మూర్తులు సభకు హాజరయ్యారు. డా.వి.డి. రాజగోపాల్ రచించిన పుస్తకం(ఓ మనిషి మారవా)ను ఆచార్య కొలకలూరి ఇనాక్ ఆవిష్కరించి అద్భుతమైన సందేశం ఇచ్చారు. వాసిరెడ్డి మల్లేశ్వరి, నాళేశ్వరం శంకరం క్లుప్త సౌందర్యంగా పుస్తకాన్ని సమీక్షించారు. శ్రీ సాయి నూతన సంవత్సర క్యాలెండర్ ను, వాల్మీకి సమూహ కవన సౌరభాలు ఈ బుక్ ను ఆన్లైన్లో కళారత్న డా.బిక్కి కృష్ణ ఆవిష్కరించి చక్కని సందేశమిచ్చారు. మరో మూడు పుస్తకాలను కూడా సభలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా.అరవా రవీంద్ర బాబు సమన్వయకర్తగా డా. రాధా కుసుమ సమీక్షకురాలిగా నిర్వహించిన కవి సమ్మేళనంలో ప్రముఖ కవి, రచయిత పోలయ్య కూకట్లపల్లి పాల్గొని "అగాథం నుండి ఆకాశం అంచుల దాకా"...అన్న కమ్మని కవితను ఆలపించినందుకు డా.వి.డి రాజగోపాల్, డా. బిక్కికృష్ణ, డా.విద్యాధర్, వాసిరెడ్డి మల్లేశ్వరి, నాళేశ్వరం శంకరం తదితర సాహితీ మూర్తులు అయోధ్యా మెమొంటోతో, శాలువాతో పోలయ్య కవిని ఘనంగా సత్కరించారు. పసందైన విందుతో సభ దిగ్విజయంగా ముగిసింది.

## ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయాలి

**ఎంఈఓ రాందాసు**



**విశ్వంభర, నెల్లికుదురు:** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి మరింత కృషి చేయాలని ఎంఈఓ ఎ రాందాస్ ఉపాధ్యాయులకు సూచించారు. టీపీటీఎఫ్ 2025 క్యాలెండర్స్ ను మండలంలోని ఆలేరు హైస్కూల్ వద్ద టీపీటీఎఫ్ రాష్ట్ర నేత సిద్దోజు కవిత, జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్ లతో కలిసి ఎంఈఓ గురువారం ఆవిష్కరించారు. కవిత మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరంలోనైనా విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. కార్యక్రమంలోనవీన్, బిక్షపతి, జయప్రకాష్, స్రవంతి, అనిత, బిక్షపతి, నర్సయ్య పాల్గొన్నారు.

## జీఎస్ఆర్ ఆధ్వర్యంలో జీఎన్ఆర్ జన్మదిన వేడుకలు



**విశ్వంభర, వరంగల్:** గోవిందరాజుల గుట్ట దేవాలయంలో గోపాల నవీన్ రాజ్ జన్మదిన వేడుకలు గణిపాక సుధాకర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోవిందరాజుల దేవాలయంలో గోపాల్ నవీన్ రాజు కు అర్చన, పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. తదనంతరం 200 మంది నిరుపేదలకు ప్రసాదాలు అందజేసి, పండ్ల పంపిణీ, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం గణిపాక సుధాకర్ మాట్లాడుతూ గోపాల్ నవీన్ రాజ్ అన్న దేవుని దీవెనలతో 100 కాలాలపాటు కుటుంబ సభ్యులతో చల్లగా ఉండాలని, రాజకీయంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న గోపాల నవీన్ రాజన్న కి మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కిరణ్, కిషోర్, భాను, నవీన్, భాను, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికే మొదటి ప్రాధాన్యత



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండల పరిధిలోని పెద్ద వేములోని భావితండా కు చెందిన బాణావత్ జ్యోతి భర్త బాణావత్ వెంకటేష్ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ దవాఖానాలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని పెద్ద వేములోని బావి తాండ మాజీ ఉప సర్పంచ్ స్వాతి గోపి నాయక్ మరియు ఇస్లావత్ బాబులాల్ నాయక్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బాధితురాలికి వైద్య ఖర్చుల కోసం రూ 2.50 లక్షల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. ఈ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, సీ డబ్ల్యూ సీ ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీచంద్ రెడ్డి సమక్షంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్లు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, రాష్ట్ర గిరిజన నాయకులు హనుమ నాయక్, కర్తాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్చ నాయక్, కాంగ్రెస్ నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## సంతోషి మాత అనుగ్రహంతో సుభిక్షంగా ఉండాలి

**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**విశ్వంభర, చింతపల్లి:** చింతపల్లి మండలం మాల్ గొడుకొండ్ల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన సంతోషి మాత 12వ వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, సంతోషిమాతను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. సంతోషి మాత ఆశీస్సులతో దేవరకొండ ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే బాలునాయక్ కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, అంగిరేకుల గోవర్ధన్, అంగిరేకుల గోపాల్, మధ్యాల కృష్ణ, ఆలయ కమిటీ ఛైర్మన్ లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత



**విశ్వంభర, చింతపల్లి:** కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. చింతపల్లి మండలం దైర్యపురి తండాకు చెందిన రమావత్ కేశవులు బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని పొందారు. రమావత్ కేశవులు రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందారు. బీఆర్ఎస్ లో సభ్యత్వాన్ని పొందిన కేశవులు కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలిచింది. గురువారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి అందిన 2 లక్షల బీమా చెక్కును నామినీ లక్ష్మీకి మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ దైర్యపురి తండాలో ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లతే నామినికీ 2 లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ పార్టీ అందజేస్తున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్, ఉజ్జిని రఘురాం రావు, కుంభం శ్రీశైలం, యాదయ్య, గండేటి వెంకటయ్య, రమావత్ బిచ్య నాయక్, మాజీ సర్పంచ్ వాంకుడావత్ బాల్ సింగ్, వాంకుడావత్ చందర్ నాయక్, వాంకుడావత్ బిచ్యునాయక్, రమావత్ బిచ్యు నాయక్, రమావత్ నాయక్ రాములు, సిమర్ల శ్రీను యాదవ్, దైర్యపురి తండ గ్రామ శాఖ అధ్యక్షులు మెగావత్ కళ్యాణ్ నాయక్, యస్.కే మహ్మద్, సభావత్ రమేష్, రమావత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరాహ రూపంలో స్వామి వారు దర్శనం



**విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవములు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారు రోజుకు ఒక అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. దశావతారాల్లో మూడవ రోజు అయిన గురువారం స్వామి వారు వరాహ రూపంలో పూజలు అందుకుంటున్నారు. ప్రధాన ఆలయంలోని ఉత్సవమూర్తులను ప్రాకార మండపం వద్దకు తీసుకువచ్చి వరాహ అవతారాన్ని ధరింపజేసి బంగారు ఆభరణాలు పూలమాలలతో అలంకరించారు. అనంతరం బేడా మండపంలో ఆలయ అర్చకులు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం మహానివేదన అనంత రం స్వామివారు మంగళ వాయిద్యాలు కోలాటం నృత్యాలు, వేద మంత్రాలు, సకల రాజ లాంఛనాల నడుమ పట్టణ పురవీధుల్లో విహరించ నున్నారు. ఈ అవతారంలో ఉన్న స్వామి వారిని దర్శించుకోవడం వల్ల రాహు గ్రహ బాధలు తొలగి సకల అభీష్టాలు నెరవేరుతాయని ఆలయ పండితులు తెలిపారు. ఒకానొక కాలంలో ధరణి సముద్రంలో మునిగిపోగా దేవతల ప్రార్థన మేరకు శ్రీమహావిష్ణువు వరాహ అవతారం ధరించి భూమిని పైకి తీసుకువచ్చి కాపాడారని ఆలయ వేద పండితులు తెలిపారు.

## ఘనంగా తోటకూర అజయ్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు




**విశ్వంభర, బోడుప్పల్:** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకొని 13 వ డివిజన్ గౌతమ్ నగర్ కాలనీ అధ్యక్షులు భూపతి సారయ్య, సలహాదారు ఎండీ గఫ్ఫర్, ప్రధాన కార్యదర్శి ఈ.ముత్యాలు, వెంకటేష్ లు హాజరై అజయ్ యాదవ్ ను గజ మాలతో సత్కరించి, శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అజయ్ యాదవ్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని, తను ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు కొనసాగాలని, పదవిలో ఉన్నత శిఖరాలను అవరోధించాలనీ కోరుకుంటున్నాం అని తెలిపారు. గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## హమాలి కూలీ రేట్ల అమలుకోసం నిరవధిక సమ్మె




**విశ్వంభర, రామన్నపేట:** సివిల్ సప్లై కార్పొరేషన్లలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు పెంచిన కూలీ రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నర్సింహ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె నర్సింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ సివిల్ సప్లై హమాలీలు తమ ఎగుమతి దిగుమతులను పనులను నిలిపివేసి నిరవధిక సమ్మెను ప్రారంభించారు. గురువారం రామన్నపేట సివిల్ సప్లై గోదాం వద్ద నిరవద్దక సమ్మెకు సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ హమాలి కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడుతూ హమాలి, స్వీపర్లు, కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకేసారి కూలీ రేట్లు పెంచారు. గత ప్రభుత్వం జీవో విడుదల చేసిందని, దాని ప్రకారం జనవరి 2024 నుండి నూతన రేట్లు ఇవ్వవలసి ఉందని అన్నారు. ఈ విషయం గత అక్టోబర్ లో సివిల్ సప్లై కమిషనర్ సమక్షంలో చర్చలు జరిపి రేట్లు పెంచుటకు ఒప్పందం జరిగింది. మూడు నెలలు పూర్తి కావస్తున్నా, నేటికీ ఒప్పందాన్ని అమలు చేయనందుకు సమ్మె అనివార్యం ఐందని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా లోని భువనగిరి, మోత్కూరు, చౌటుప్పల్, రామన్నపేట, ఆలేరు గోడౌన్లలో సుమారు 100 మందికి పైగా హమాలి, స్వీపర్లు కూడా పని చేస్తున్నారు. హమాలీల సమ్మెతో రేషన్ బియ్యం గోదాములకే పరిమితమయ్యాయని, తక్షణమే ప్రభుత్వం స్పందించి, జీవోను విడుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకుడు శివరాత్రి సమ్మయ్య, బండ స్వామి, తోటకూర అంజయ్య, మోటి నగేష్, ఏనుగు అచ్చాలు, గొరిగె రవి, పెంటయ్య, మోటి వెంకటేష్, ఉప్పలయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



సూర్యాపేట జిల్లా మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, వారి ప్రియ శిష్యుడు మాశెట్టి అనంత రాములు హుజూర్ నగర్ క్యాంప్ ఆఫీసులో కలిసి నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు. **- విశ్వంభర, సూర్యాపేట**

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మున్సిపల్ ఛైర్ పర్సన్



**విశ్వంభర, మహేశ్వరం:** తుక్కుగూడ మున్సిపాలిటీ 12వ వార్డులో సీసీ రోడ్డు పనులు మున్సిపల్ ఛైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్ ప్రారంభించారు. వారితోపాటు 12 వార్డ్ కౌన్సిలర్ జపాల భావన సుధాకర్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజమోని రాజు ముదిరాజ్ బిజెపి నాయకులు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## త్వరలో మల్లన్న స్వామి ఉత్సవాలు



**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ బాగ్ అంబర్ పేట్ లోని మల్లన్న స్వామి ఆలయ ఉత్సవాలు త్వరలో జరుగనున్నవి. ఉత్సవాలు ఏర్పాట్ల నిమిత్తం గురువారం మల్లన్న స్వామి ఆలయ కమిటీ సభ్యులు తో కలసి పనులను పర్యవేక్షించిన డివిజన్ కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి. కార్యక్రమం లో సీనియర్ బీ ఆర్ ఎస్ నాయకులు వెంకట రెడ్డి, మిర్యాల శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ ఏర్పాటు చేయాలి

**ఎమ్మెల్యే, జిల్లా అధికారికి వినతులు**



**విశ్వంభర, ఇనుగుర్తి:** మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మురళి నాయక్, జిల్లా సహకార సంఘం అధికారి ఎస్ వెంకటేశ్వర్లకు గురువారం వినతి పత్రాలు అందజేశారు. ప్రస్తుతం చిన్న ముప్పారం 2 టి సిలు, ఇనుగుర్తి 2,చిన్న నాగారం 2, కోమటిపల్లి 2, టోటల్ 8 టీసీలు ఉన్నట్లు ఈ మేరకు పీఏసీఎస్ ఏర్పాటు చేసి రైతులకు ప్రయోజనం చేకూర్చాలని నాయకులు వివరించారు. వినతి పత్రాలు అందజేసిన వారిలో కేసముద్రం ఏఎంసీ ఛైర్మన్ గంట సంజీవరెడ్డి,పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, డైరెక్టర్ కొట్టం మహేందర్ రెడ్డి, జిల్లా మండల నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి,బైరు అశోక్ గౌడ్,కాసం లక్ష్మారెడ్డి, గుగులోతు బాలాజీ,కూరెల్లి సతీష్,ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కామినేని సురేష్, కాలేరు శివాజీ, గోపాల్ రెడ్డి, భాను ఈరన్న కీమా తదితరులు పాల్గొన్నారు.

## డోకూరి ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వంశీచంద్ రెడ్డి



**విశ్వంభర, తలకొండపల్లి:** తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి సోదరుడు కీర్తిశేషులు నరేందర్ రెడ్డి అకాల మరణం చెందడం జరిగింది. విషయం తెలుసుకొని ప్రభాకర్ రెడ్డి ని కుటుంబ సభ్యులను పరామర్శించిన మరియు పడకల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గౌస్ కుమారుడు మరణించినందువలన అతని కుటుంబాన్ని అతన్ని పరామర్శించడం జరిగింది. సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు మరియు కల్వకుర్తి మాజీ శాసనసభ సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాటా నరసింహ , ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు, మండల మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్, మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు శంకర్, మాజీ సర్పంచ్ శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, తలకొండపల్లి గ్రామ అధ్యక్షులు రమేష్ యువజన కాంగ్రెస్ నాయకులు రవి కిరణ్, రెడ్డి జూలపల్లి శ్రీను, శేఖర్, పవన్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## క్రీడాకారులకు షూ



**విశ్వంభర, మహబూబాబాద్:** ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ చాంబర్‌లో గురువారం మహబూబాబాద్ జిల్లా నుండి సీఎం కప్ కి ప్రాతినిత్యం వహించే క్రీడాకారులకు ష్యూస్ , ఇతర వస్తువుల కొరకు మహబూబాబాద్ జిల్లా ట్రెసా యూనియన్ తరపున రూ. 20000 లు కలెక్టర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి,ట్రెసా జనరల్ సెక్రెటరీ ఫెరోజ్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ

**విశ్వంభర, సరూర్ నగర్:** మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్ లోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు, యువజన నాయకులు స్వరూప్ రాజ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ కాలనీ, జింకలభావి కాలనీ, వికాస్ నగర్, క్రాంతి నగర్, సాయి కృష్ణ నగర్, నరసింహపురి కాలనీ లో పారిశుద్ధ కార్మికులకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ , మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా చీరెలు పంపిణీ చేశారు. వక్కలంక శ్రీనివాస్ రావు పలు సమస్యలను కే ఎల్ ఆర్ దృష్టికి తీసుకువచ్చారు.మహిళా మండలి భవనం, శాంక్షన్ అయింది, ఎలక్షన్ వలన టెండర్లకు ఎవరు రాలేదు, మళ్ళీ టెండర్ పిలిపించాలి.రోడ్ నెంబర్ 4, 5 డ్రైనేజీ వర్క్ కంప్లీట్ అయింది 10 సంవత్సరాలనుంచి రోడ్ వేయలేదు వాటి గురించి, రోడ్ నెంబర్ 6 నుంచి వికాస్ నగర్ క్రాంతి నగర్ మునిసిపల్ ఆఫీస్ అప్రూచ్ రోడ్ ని ఫెన్సింగ్ వేశారు అది తీయించాలని మనవి చేస్తున్నాము. ముఖ్య అతిదులు కిచ్చనగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళా బిల్డింగ్ పండగ తరువాత శంకుస్థాపన ముహూర్తం పెడదాం అని, లక్ష్మి వైట్ హౌస్ దగ్గర ప్రధాన రహదారి ట్రాఫిక్ ను ట్రాఫిక్ పోలీస్ డ్రైవ్ ఏర్పాటు చేస్తాను అన్నారు. మునిసిపల్ వాటర్ డ్రైనేజీ సమస్యలు మీ కాలనీ లోనే అధికారులను పిలిచి సమావేశం పెడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అనిత దయాకర్ రెడ్డి , శంకర్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి కాలనీ వాసులు దయాకర్, ఆంజనేయులు, నరేష్, సూర్యనారాయణ, ఆచార్యులు, కృష్ణమూర్తి డాక్టర్స్ కాలనీ మహిళా మండలి అధ్యక్షులు మమతా, ప్రధాన కార్యదర్శి సరితా, కోశాధికారి నిత్య, సంధ్య, వాణి,రమ,రాధికా, రేణుక, శ్రీలక్ష్మి సౌమ్య ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.




# రైతులు, ప్రజా సంఘాల నేతల అరెస్టు తగదు



**విశ్వంభర, మోతే:** పీడీఎస్‌ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం సూర్యాపేట జిల్లా మోతే మండలం రావిపహాడ్ గ్రామంలో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నెలకోల్పిన ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని స్థానిక రైతులు, విద్యార్థి, ప్రజా సంఘాలు ఐక్యంగా ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ పేరుతో గత రెండు నెలలుగా పోరాడుతున్నారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో నేటి నుండి రావిపహాడ్ గ్రామంలో రిలే నిరాహారదీక్షలకు పూనుకున్నారు. ప్రజాస్వామ్యబద్దంగా దీక్షలకు పూనుకున్న ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. శాంతియుతంగా నిరసన చేపట్టిన రైతుల,విద్యార్థుల,ప్రజా సంఘాల నేతల అరెస్టు తగదు.వెంటనే పోలీసులు అరెస్టు చేసిన రైతులను,మా విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు సూర్యాపేట జిల్లా నాయకులు మారికంటి హరీష్, వెన్నెల తో పాటు ప్రజా సంఘాల నాయకులపై ఎలాంటి అక్రమ కేసులు నమోదు చేయకూడదు. ప్రజా వ్యతిరేక ఇథనాల్ కంపెనీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని పీడీఎస్‌ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు యన్.రాజశేఖర్ తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

విశ్వంభర, తలకొండపల్లి: తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో బండలగడ్డ అంజనేయులు స్వామి ఇంటిలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రేణు రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శేఖర్ స్వామి,నాగరాజ్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## ఇది ప్రభుత్వ భూమా? ప్రైవేట్ భూమా?

**బీఎస్పీ డిమాండ్**

**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కనే ఆనుకొని ఉన్న భూమి ఇది ప్రభుత్వ భూమా? ప్రైవేట్ భూమా? వెంటనే తేల్చాలి అని సంబంధిత అధికారులను బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ డిమాండ్ చేశారు . అంతేకాకుండా మహబూబాబాద్ బీఎస్పీ అసెంబ్లీ యునిట్ ఆధ్వర్యం లో ప్రభుత్వ, ప్రైవేట్ భూమా? అనే విషయం పై బీఎస్పీ అసెంబ్లీ యూనిట్ ఆద్వర్యం లో అసెంబ్లీ ఇంచార్జీ గుగులోత్ నరేష్ నాయక్ ఆధ్వర్యం లో నిర్ధారణ కమిటీ విచారణ చేపట్టింది. పట్టణం లోనీ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల కు అనుకుని వున్న సర్వే నెంబర్ 677, 678, 680, 681, 682, మరియు 677/1,678/బీలకు చెందిన సుమారు 4 ఎకరాల ప్రైవేట్ వెంచర్ వుందని దానిలో రెవిన్యూ మరియు మున్సిపల్ నిబంధనల ప్రకారం కొంత సుమారు ఎనిమిది గుంటలు గ్రీన్ ల్యాండ్ తీసి గతం లో మున్సిపల్ అధికారులు పట్టణ ప్రకృతి వనం పేరుతో బోర్డు పెట్టీ, చెట్లు నాటి ఫెన్సింగ్ తిప్పారని కానీ ప్రస్తుతం ఆ బోర్డు కు సంబదించిన ఆనవాళ్లు ఏమి లేవని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దార్ల శివరాజ్ మాట్లాడుతూ తక్షణమే మున్సిపల్ , రెవిన్యూ , అధికారులు స్పందించి ఇది మున్సిపల్ భూమా? ప్రభుత్వ భూమా? తేల్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో బీఎస్పీ నాయకులు గ్యులగట్టు హేమంత్ ,రమేష్, శ్రీను, చింటు, చందు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమ కళాకారులను ఆదుకోవాలి

**విశ్వంభర, హైదరాబాద్:** గత ప్రభుత్వం అధికారం లో ఉన్నపుడు తెలంగాణను నిలువునా దోచుకొని ధనిక రాష్ట్రంను కాస్త అప్పుల రాష్ట్రంగా మార్చారాని కేసీఆర్ తరపున అప్పటి మంత్రులు హరీష్, కేటీఆర్ లు తప్పుడుగా అబద్దాల తో మాట్లాడుతు పబ్బం గడుపుతున్నారంటు, వారిని అరెస్ట్ చేసి జైలు కు పంపివరకు మా పోరాటం ఆగదు అని తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ ఛైర్మెన్ సుల్తాన్ యాదగిరి అన్నాడు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమ కారులు, కళాకారులతో కలసి నిరసన తెలిపి అంబేద్కర్ కు వినతి పత్రం అంద జేశారు. ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమ కారులను కళాకారులను ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ ప్రధాన కార్యదర్శి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాడు. చంద్రన్న డోలక్ యాదగిరి కళాకారుల బృందం తమ అట పాటల తో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గండయ్య, అరుణ, అంజలి, రేణుక తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్‌తో కేఎల్‌ఆర్ భేటీ

**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతీ పేదవాడికి రేషన్ కార్డు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఇవాళ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ ను ఆయన ఛాంబర్ లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు కాంగ్రెస్ నేతలు. ఈ సందర్భంగా కేఎల్‌ఆర్ మాట్లాడుతూ ఫోర్త్ సిటీతో మహా నగరంగా మారనున్న నియోజకవర్గంలో పేద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా ఉన్నారని గుర్తుచేశారు. లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు ఇచ్చి ఉచిత బియ్యం నిత్యావసరాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కిచ్చెన్నగారు కోరారు.మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేసిన పలు సంక్షేమ పథకాల సూచనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి ఉత్తమ్ త్వరలోనే కొత్త రేషన్ కార్డులు జారీ చేసి పేదలకు సన్నబియ్యం అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, చిలుక ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వర్క్‌షాప్

**విశ్వంభర, మహబూబాబాద్:** గురువారం ఐ.డి.ఓ.సి లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా సహకార అధికారి ఎన్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునర్విభజన అంశం పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, వారి పాలక వర్గ సభ్యులు, వివిధ అనుబంధ శాఖల జిల్లా అధికారులు,జిల్లా సహకార శాఖ అధికారులు, డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్లు మరియు డీసీసీబీ ఏజీఎం హాజరై ప్యాక్స్ పునర్విభజన అంశం పై సలహాలు మరియు సూచనలు ఇవ్వడం జరిగినది. ఇట్టి సలహాలు మరియు సూచనలు డైరెక్టర్ ఫర్ కో–ఆపరేషన్ మరియు రిజిస్ట్రార్ ఫర్ కో ఆపరేటివ్ సొసైటీస్ హైదరాబాద్ వారికి నివేదించడం జరుగుతుందని జిల్లా సహకార అధికారి మహబూబాబాద్ తెలియ చేశారు.




## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నర్సంపేట బైపాస్‌లో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా శ్రీ మంజీర మినరల్ వాటర్ ప్లాంట్‌ను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు నీటిని సప్లై చేయాలని ఇట్టి సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని పలు సూచనలు యాజమాన్యానికి ఇచ్చారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరం ప్రకాష్ రెడ్డి, ఇంకా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు సామ పాపన్న, హలావత్ లింగన్న, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతరించి పోతున్న జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందాం

**హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న**



**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నీ ఎన్జీఓస్ కాలనిలో పుట్టిన రోజు జరుపుకుంటున్న కొమిరె సౌజన్య కు శుభాకాంక్షలు తెలిపి ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న కు మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు దైద వెంకన్న మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యన్ని నివారించాలి అని మనం చేసే పనుల వలనే అన్నీ జరుగుతున్నాయి . దాన్ని నివారంచటం పూర్తిగా మన చేతుల్లోనే ఉంది అని మనం వాడే పరికరాల వలనే ఇదంతా జరుగుతోంది అని ఆయన గుర్తు చేశారు .ఇంధనం వాడకాన్ని తగ్గించాలి, కాలుష్యాన్ని కలిగించే వస్తువుల వాడకం తగ్గించాలి. ముఖ్యంగా ప్లాస్టిక్స్ వాడకాన్ని తగ్గించాలి. ప్లాస్టిక్స్ భూమిలో కొన్ని వేల సంవత్సరాల వరకు విలీనం కావు మనం వదిలే కలుషిత గాలి వల్ల కూడా ఎంతో కాలుష్యం జరుగుతోంది.ఇదంతా కలగకుండా కాపాడాలి అంటే చెట్లను పెంచాలి.మనం పీల్చే గాలి చెట్ల నుండి వస్తుంది. అదే ప్రాణ వాయువు , కావున ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడే మొక్కలు నాటాలని , తమ పుట్టినరోజులు పెళ్లి రోజులు ఇండ్లలో జరిగే అన్ని కార్యక్రమాలలో వేడుకల సందర్భంగా ఆరోగ్యాన్నిచ్చే ఔషధ మొక్కలను పండ్ల మొక్కలను పూల మొక్కలను బహుకరిస్తున్నానని సామాజిక బాధ్యత కలిగిన పౌరులందరూ తనలాంటి పర్యావరణ ప్రేమికులను ప్రోత్సహించాలని కోరారు .ఈ కార్యక్రమంలో సంఘమిత్ర జిల్లా ప్రధాన కార్యదర్శి జలగం వీరస్వామి, అధ్యక్షులు శ్రీ దైద వెంకటేశ్వర్లు, కోశాధికారి దోసపాటి మల్లయ్య గౌరవ అధ్యక్షులు ఏర్పుల వీరస్వామి, బండ ఆశయ్య, దైద హర్షిత్, దైద హర్షిక, తదితరులు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డికి కొత్త సంవత్సర శుభాకాంక్షలు



**విశ్వంభర, ఎల్బీనగర్:** మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి కి ఆర్కే పురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, కొంద్ర శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు లిక్కీ ఊర్మిళ రెడ్డి, సాజిద్, శ్రీమన్నారాయణ, శేఖర్, పెంబర్తి శ్రీనివాస్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

కోదాడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి క్యాంప్ ఆఫీసులో కలిసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు అనంతరాములు.

– విశ్వంభర, సూర్యాపేట



# క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఏఐసీసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ**



**విశ్వంభర, కడ్తాల్ :** కడ్తాల్ మండల కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి పూర్తి సహకారంతో తన తండ్రి కీ.శే గూడూరు నారాయణ రెడ్డి జ్ఞాపకార్థంగా కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 బటర్ ఫ్లై సిటీ మైదానంలో అట్టహసంగా ప్రారంభమైంది. కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులు గా ఏ ఐసి సి వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, కల్వకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి విచ్చేసి మాట్లాడారు మాజీ ఎంపీటీసీ డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి పూర్తి సహకారంతో తన తండ్రి గారైన కీ.శే గూడూరు నారాయణ రెడ్డి జ్ఞాపకార్థంగా కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని గత నెలలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందని అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని క్రీడా మైదానం ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహా, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, సేవాలాల్ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షులు రామకృష్ణ, ఎస్సీ సెల్ మండల పోతుగంటి అశోక్, బీసీ సెల్ అధ్యక్షుడు యాదయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజు, టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు రామచందర్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోసు రవి, టౌన్ అధ్యక్షుడు భాను కిరణ్ నాయకులు జాంగిర్ బాబా, జాంగిర్ అలి, మలే మల్లేష్ గౌడ్, జాంగిర్ బాబా, సత్యం యాదవ్, యాదగిరి రెడ్డి, యాదయ్య గౌడ్, చందోజీ, వెంకటయ్య, బిక్షపతి, శంకర్, లకృతి నాయక్, నరేందర్, మల్లయ్య, తిరుపతి రెడ్డి, శేఖర్, మంకీ శ్రీను, లక్ష్మణ్ నాయక్, హీరాసింగ్, రాజేందర్ గౌడ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, జగన్, భరత్ యాదవ్, తులసీరామ్, నరేష్, మహేందర్, పురుషోత్తం, రాజు, రమేష్, మహేష్, సేవ్య, శ్రీను, పత్యా మరియు టోర్నమెంట్ ఆర్గనైజర్స్ దేవేందర్ గౌడ్, అనీల్ గౌడ్, చేగురి మహేష్, మహేందర్ రెడ్డి, కేశని మహేష్, ఇమ్రాన్, జగన్ యాదవ్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.కడ్తాల్ మండల కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి పూర్తి సహకారంతో తన తండ్రి కీ.శే గూడూరు నారాయణ రెడ్డి జ్ఞాపకార్థంగా కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 బటర్ ఫ్లై సిటీ మైదానంలో అట్టహసంగా ప్రారంభమైంది. కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులు గా ఏఐసీసీ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, కల్వకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి విచ్చేసి మాట్లాడారు. మాజీ ఎంపీటీసీ డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి పూర్తి సహకారంతో తన తండ్రి గారైన కీ.శే గూడూరు నారాయణ రెడ్డి జ్ఞాపకార్థంగా కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని గత నెలలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను గ్రామస్థాయి నుండీ జాతీయ స్థాయి వరకు ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందని అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని క్రీడా మైదానం ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహా, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, సేవాలాల్ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షులు రామకృష్ణ, ఎస్సీ సెల్ మండల పోతుగంటి అశోక్, బీసీ సెల్ అధ్యక్షుడు యాదయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజు, టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు రామచందర్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోసు రవి, టౌన్ అధ్యక్షుడు భాను కిరణ్ నాయకులు జాంగిర్ బాబా, జాంగిర్ అలి, మలే మల్లేష్ గౌడ్, జాంగిర్ బాబా, సత్యం యాదవ్, యాదగిరి రెడ్డి, యాదయ్య గౌడ్, చందోజీ, వెంకటయ్య, బిక్షపతి, శంకర్, లకృతి నాయక్, నరేందర్, మల్లయ్య, తిరుపతి రెడ్డి, శేఖర్, మంకీ శ్రీను, లక్ష్మణ్ నాయక్, హీరాసింగ్, రాజేందర్ గౌడ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, జగన్, భరత్ యాదవ్, తులసీరామ్, నరేష్, మహేందర్, పురుషోత్తం, రాజు, రమేష్, మహేష్, సేవ్య, శ్రీను, పత్యా మరియు టోర్నమెంట్ ఆర్గనైజర్స్ దేవేందర్ గౌడ్, అనీల్ గౌడ్, చేగురి మహేష్, మహేందర్ రెడ్డి, కేశని మహేష్, ఇమ్రాన్, జగన్ యాదవ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కుటుంబమే భవితకు బాసట



**విశ్వంభర, హైదరాబాద్:** కుటుంబమే భవితకు బాసటని అడ్వకేట్, అభిజ్ఞా భారత్ సంస్థ (ఏబీఓ) వ్యవస్థాపక ఛైర్మన్ డా. డి. శ్రీదేవి అన్నారు. డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్,నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జనవరి 1న ప్రపంచ కుటుంబ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ముషీరాబాద్ బాలికల ఎస్సీ వసతి గృహంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు గెలిచిన వారికి గురువారం బహుమతులను, డా.శ్రీదేవి, ఐనంపూడి శ్రీలక్ష్మి , కె.ప్రభావతి, జయశ్రీ, జి.కృష్ణ వేణి, డా.హిప్నో పద్మా కమలాకర్ అందజేశారు. వసతి గృహానికి రిఫ్రిజిరేటర్ ను అందజేశారు. ఆమె మాట్లాడుతూ కుటుంబం ప్రతి వ్యక్తి జీవితానికి ప్రధాన ఆధారస్తంభమన్నారు. ఇది వ్యక్తుల మనోభావాలు, విలువలు, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే మూలాధారంగా నిలుస్తుందని తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య ఉన్న అవగాహన, వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషిస్తాయి న్నారు. జి.కృష్ణ వేణి మాట్లాడుతూ కుటుంబం ప్రగతికి ప్రేరణగానూ, సమాజం యొక్క మెరుగైన భవిష్యత్తుకు పునాది పాత్ర పోషిస్తుందన్నారు. ఐనంపూడి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఒకే ప్రపంచం, ఒకే కుటుంబం" అనే థీమ్‌తో, ఈ దినం ప్రపంచ శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు పిలుపునిచ్చారు. మనమంతా ఒకరిని మరొకరు సంతోషంగా, దయతో స్వీకరించే అవసరాన్ని గుర్తు చేస్తుందని చెప్పారు. డా హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ గ్లోబల్ ఫ్యామిలీ డే ప్రపంచ శ్రేయస్సును, ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని ప్రోత్సహించే రోజని తెలిపారు.భవిష్యత్ తరాల కోసం కలిసి పని చేయాలని తెలిపే ఒక రిమైండర్‌గా పనిచేస్తుందన్నారు. ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా గుర్తించి, మతాలు, సంస్కృతులు, జాతీయతల మధ్య ఉన్న భేదాలను అధిగమించేలా చేయాలని కోరారు. పిల్లలు మీరంతా వసుధైక కుటుంబం లా ఉండాలని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

## డైరీ సెంటర్ ప్రారంభించిన మున్సిపల్ ఛైర్ పర్సన్



**విశ్వంభర, తుక్కుగూడ:** మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ మార్కెట్ దగ్గర నూతనంగా శ్రీ మల్లికార్జున డైరీ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఛైర్ పర్సన్ బరిగెల హేమలత రాజ గౌడ్ హాజరై డైరీ సెంటర్ ను ప్రారంభించారు. ఛైర్మన్ మాట్లాడుతూ మంచి నాణ్యమైన పాలు పెరుగు ప్రజల అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రత పాటించాలని తెలిపారు. డైరీ సెంటర్ ప్రొప్రైటర్ జి మైపాల్ రెడ్డి మాట్లాడుతూ మా దగ్గర అన్ని శుభకార్యాలకు పాలు, పెరుగు, నెయ్యి, కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్, సప్లై చేయబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రవి నాయక్, జి మైపాల్ రెడ్డి,రామ్ రెడ్డి, రమాదేవి, జంగమయ్య, సైదులు, రవి, అశోక్, యాదయ్య, శ్రీకాంత్, రఘు మా రెడ్డి, కర్నాటి నాగేష్, వెంకటేష్, భాస్కర్, శ్రీకాంత్ రెడ్డి, రవి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పొట్టకూటి కోసం వెళ్తూ మృత్యువు ఒడిలోకి

**విశ్వంభర, హైదరాబాద్:** రెండు ఆటోలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఒక జి.హెచ్.ఎం.సి. పారిశుద్ధ్య కార్మికురాలు మృతి చెందగా.. ఏడుగురికి స్వల్ప గాయాలైన ఘటన శాలిబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శాలిబండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జంగంమెట్ రవీంద్ర నాయక్ నగర్ కాలనీ చెందిన పి. జమున భాయ్ (45) నాంపల్లి లో జి.హెచ్.ఎం.సి. స్వీపరగ పనిచేస్తుంది. రోజు మాదిరిగానే బుధవారం ఉదయం 5.40 గంటల సమయంలో ఆటోలో డ్యూటీకి బయలుదేరింది. షా గౌస్ హెటల్ వద్దకు చేరుకోగానే ఎదురుగా వచ్చిన మరోఆటో వేగంగా ఢీ కొట్టింది దీంతో రెండు ఆటోలు బోల్తా పడ్డాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన 8 మందిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ జమునాబాయ్ అనే మహిళ మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. రాష్ గా వచ్చి ఢీ కొట్టిన డ్రైవర్ అఫ్రోజ్ ఖాన్ ని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## రెడీ టు సర్వ్ ఫౌండేషన్‌కు మెడికల్ ఎక్విప్మెంట్



**విశ్వంభర, హయత్ నగర్:** రెడీ టు సర్వ్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న కమ్యూనిటీ సర్వీస్ కి తమ వంతు సహాయంగా (వృద్ధులకు, బెడ్ రిడ్డన్ పేషెంట్ కి ఉచితముగా మెడికల్ ఎక్విప్మెంట్ అందజేసే కార్యక్రమం) తమ వంతు సహాయంగా సువెన్ ఫార్మా 2 వీల్ చైర్స్,హరిక ఆమె కుటుంబ సభ్యులు 2 పేషెంట్ బెడ్స్, వాకర్ డొనేట్ చేశారు. తమ ఇంటిలో వున్న వృద్ధులకు, బెడ్ రిడ్డేన్ పేషంట్స్ కి మిక్కిలి అవసరమైన మెడికల్ ఎక్విప్మెంట్ కొనలేనివారికి ఉచితముగా అందజేస్తున్న పెద్ది శంకర్ (ఫౌండర్, ఛైర్మన్) ఆధ్వర్యంలో రెడీ టు సర్వ్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు ప్రముఖుల ప్రశంసిస్తూ తమ వద్ద,తమకు తెలిసినవారి వద్ద నిరుపయోగంగా వున్న మెడికల్ ఎక్విప్మెంట్ అందజేస్తామని తెలిపారు.

## మదర్ థెరిసా గ్రామీణ అభివృద్ధి సంస్థ సహకారంతో మినీ పప్పు మిల్లు




**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, ఇంద్రపాలనగరం గ్రామంలో మధర్ థెరిస్సా గ్రామీణ అభివృద్ధి సంస్థ, నార్కట్ పల్లి వారి సహకారంతో మిని పప్పు మిల్లు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామన్నపేట మాజీ ఎంపీపీ పూస బాలమణి బాల నరసింహ పప్పు మిల్లును ప్రారంభించడం జరిగింది. అనంతరం పప్పు మిల్లుకు సహకరించిన జర్మనీ బృందానికి సన్మానం చేసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, సింగిల్ విండో డైరెక్టర్ నాగు అంజయ్య, ఎఫ్.ఈ.ఓ డైరెక్టర్స్, మందడి గోపాల్ రెడ్డి, మంటి మల్లేష్, కనకబోయిన వెంకటేష్, రుద్రాల విక్కి, పబ్బు మశ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు

**విశ్వంభర, ఘట్కేసర్:** హైదరాబాద్ బహదూర్ పురా కి చెందిన మహమ్మద్ ఒమర్ మరియు అతని డ్రైవర్ సల్మాన్ ఇద్దరు కలిసి కొండమడుగు నుంచి ఒక అశోక్ లేలాండ్ ట్రాలీ బండిలో బుధవారం సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ వస్తుండగా ఘట్కేసర్ కు చెందిన వినయ్ కృష్ణ యాదవ్ మరియు మేడిపల్లి కి చెందిన పవన్ లు ఒక వైట్ బుల్లెట్ బండి పై ఆ ట్రాలీని ఫాలో అవుతూ మార్గ మధ్యలో ఘట్కేసర్ అండర్ పాస్ దగ్గర ట్రాలిని ఆపి బండిలో ఉన్నటువంటి ఒమర్ ను బయటకి లాగి అతని తల పైన కొట్టారు. పవన్ అనుచరులు కాళి సింగ్, దీపక్ సింగ్ , కేదర్ సింగ్, పవన్ రెడ్డి మరియు కొంత మంది కలిసి అతనిని తిరిగి కొట్టగా, గురువారం బాధితుడు ఒమర్ పిర్యాదు మేరకు ఘట్కేసర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## శంషాబాద్‌లో ఏబీ బర్ధన్ వర్ధంతి సభ



**విశ్వంభర, శంషాబాద్:** సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి ఏబీ బర్ధన్ వర్ధంతి సభను శంషాబాద్ సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. రంగారెడ్డి సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య , సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారిలు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పానుగంటి పర్వతాలు, కే రామస్వామి , పై మీదా, సామిడి శేఖర్ రెడ్డి ,టి రామకృష్ణ ,భారతరాజు నరసింహ, కే చందు యాదవ్, మండల కార్యదర్శులు శ్రీదేవి, నక్కలి జంగయ్య, పి సుధీర్, కే శ్రీనివాస్, సత్తిరెడ్డి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శివ ప్రచండ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు మండల పట్టణకేంద్రం విటాయిపల్లి గ్రామం లోని పుల్య నాయక్ కుటుంబాన్ని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ మండల అధ్యక్షుడు జగన్ , మండల మాజీ వైస్ ఎంపీపీ జక్కుఅనంత రెడ్డి , ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు, టౌన్ అధ్యక్షులు మానేయ, పర్వతాలు పెరుమండ్ల వెంకట్ రెడ్డి , బాల్య నాయక్ రాగ్యా ప్రసాద్, కృష్ణ నాయక్, ఖాదర్, శ్రీధర్ మాసయ్య, కొప్పు కృష్ణయ్య కొప్పు సుదర్శన్ మల్లయ్య, రవీందర్ వాటర్ బాబా మండల ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు , మహేష్, కొప్పు విజేందర్ కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇవ్వడి సారూ!




**విశ్వంభర, ఖైరతాబాద్:** ఖైరతాబాద్ విద్యుత్ సౌదా జెన్ కో కార్యాలయాన్ని అనేకసార్లు సందర్శించిన సమస్యను పట్టించుకోవడం లేదంటూ జెనకో ఎఈ అండ్ కెమిస్ అభ్యర్థుల ఆవేదన వ్యక్తం చేశారు. అభ్యర్థులు ఆర్థిక సంక్షోభాలు, కుటుంబం, సామాజిక దుస్థితి వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాము. ప్రభుత్వం మా అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జెనకో ఎఈ అండ్ కెమిస్ట్ అపాయింట్‌మెంట్ ఆర్డర్‌లు ఇవ్వాలని విద్యుత్ సౌద ముందు నిరసన వ్యక్తం చేసిన అభ్యర్థులు. అభ్యర్థులను ఎంపిక చేసి 4నెలలు ఐతున్న ఇప్పటికి ఆర్డర్ కపిలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎంపికైన అభ్యర్థులం. మా డాక్యుమెంట్ వెరిఫికేషన్ జరిగింది. ధృవీకరణ సమయంలో మేము మా ఒరిజినల్ డాక్యుమెంట్‌లన్నింటినీ సమర్పించామన్నారు. కనీసం 5 సంవత్సరాలు కార్పొరేషన్‌కు సేవ చేయడానికి వారు బాండ్‌ని తీసుకున్నారు.వెరిఫికేషన్ సమయంలో 15 రోజుల్లో నియామక ఉత్తర్వులు ఇస్తామని చెప్పారు. చాలా మంది ఆశావహులు తమ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగాలకు రాజీనామా చేశారు ఇప్పుడు నిరుద్యోగులుగా మారారని వారు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరాలకు మంచి స్పందన



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండలంలోని కడ్తాల్ గ్రామపంచాయతీలో గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి , మాజీ ఐపీఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ , ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ , మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్, ఉప్పల వెంకటేష్ గిద్దంగుల ఛైర్మన్ రజిని సాయి చంద్, కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, డీసీసీబీ ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ఉప్పల అఖిల్ పరీక్షలు చేసి అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 652 మందికి పైగా రోగులను పరీక్షించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంప శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, వగ్గు మహేష్, సురిగిమల్ల శేఖర్, తుడుం శ్రీశైలం, కొప్పు కృష్ణ, నర్సింహ్మా, రామచంద్రయ్య, సిద్దిగారి సురేష్, మార్చ శేఖర్, పాండు, జగదీష్, తిరుపతి, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ



**విశ్వంభర, త్రిపురారం:** నల్గొండ లోక్ సభ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలలో గురువారం త్రిపురారం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ యువ నేతగా, పార్లమెంట్ సభ్యులుగా కుందూరు రఘువీర్ రెడ్డి స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ నాయక్ ,మార్తి భరత్ రెడ్డి, దులిపాల రామచంద్రయ్య, గోపగాని శ్రీనివాస్, అనంతరెడ్డి, అనుముల నర్సిరెడ్డి ,అనుముల వెంకట్ రెడ్డి, ఆలంపల్లి జానయ్య, దన్ సింగ్ నాయక్, గట్టు యాదగిరి, అవి రెండ్ల మట్టయ్య, పి బి రవి, ధర్మానాయక్, మర్ల అనిల్ కుమార్ రెడ్డి, సలికంటి బాలకృష్ణ, గుండెబోయిన వేణు, రవి నాయక్, దానావత్ పద్మా గోవిందు, గగ్గినపల్లి చంద్రారెడ్డి, సువర్ణ పాల్గొన్నారు.

# పూలె-సావిత్రి గెటప్‌లలో జంపయ్య, రోజ

నేడు సావిత్రిబాయి జయంతి



**విశ్వంభర, ఇనుగుర్తి:** ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలె జయంతిని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం కు చెందిన ఫోక్ సింగర్ పసునూరి జంపయ్య జ్యోతిరావు పూలే గా, సహచర కళాకారిణి బెల్లంపల్లికి చెందిన రోజ సావిత్రిబాయి గెటప్‌లో ఉన్నారు. బహుజన వాదాన్ని కళా ప్రదర్శనల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వినిపించడానికి రిటైర్డ్ ఐఏఎస్ సిద్దుజి నెలకొల్పిన అభ్యుదయ ఆర్ట్ అకాడమీ ఏర్పాటు చేశారు. దీంట్లో 20 మంది కళాకారులు ఉన్నారు. వీరు సత్యశోధన, కందుకూరి వీరేశలింగం, సంఘం శరణం గచ్చామి, బుద్ధుడితో నా ప్రయాణం, వినురవేమ నాటకాల ద్వారా ప్రదర్శనలిస్తారు. ఈ సందర్భంగా ఫోక్ సింగర్ జంపయ్య విశ్వంభరతో మాట్లాడుతూ.. బహుజన వాదం కోసం కళా ప్రదర్శనలతో చైతన్య పరచడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

## మంత్రికి కోహెడ ఆర్యవైశ్య సంఘం వినతి



బీసీ సంక్షేమ శాఖ రోడ్డు రవాణా శాఖ మంత్రిని కోహెడ ఆర్యవైశ్య సంఘం కమ్యూనిటీ హాల్ స్థలం గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందించారు.

**- విశ్వంభర, ఎల్బీనగర్**

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లులు

**విశ్వంభర, హనుమకొండ:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం, ఎల్క తుర్తి మండలా ల లో మండల స్థాయి ముఖ్య నేతలు ,కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యకర్తలతో మాట్లాడుతు భీమదేవరపల్లి మండల నేతలంతా ఐక్యంగా స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవాలన్నారు.. ఎన్నికల్లో పోటీ చేసే వారు నిరంతరం ప్రజల మధ్యలో ఉండాలి గ్రామగ్రామాన పార్టీ బలోపేతం దిశగా పనిచేయాలి.. పార్టీ ఇచ్చే కార్యక్రమాలు,ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఇంటింటా అవగాహన కల్పించాలి.. ఏ గ్రామంలో సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురండి.ఇప్పటి వరకు మండలం ల లోని గ్రామాల్లో రోడ్లు తదితర పనులు పూర్తయ్యాయి..పెండింగ్ లో ఉన్న పనులు త్వరలోనే పూర్తవుతాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నాం..రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశాం రైతు భరోసా త్వరలోనే ఇస్తాం . బీఆర్ఎస్ ఖజానా ఖాళీ చేసి అప్పులు చేసి పోయింది ప్రతి గ్రామంలో 90 శాతం ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ వర్తిస్తుంది మహిళలందరికీ ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం అందిస్తున్నాం ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుంది త్వరలో నే అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లులు. సన్న వడ్ల కి 500 బోనస్ ఇచ్చాం గురుకుల పాఠశాలలో డైట్ చార్జీలు పెంచాం 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం..ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి ఏడాదిలోనే ఇంత చేశాం.. 10 ఏళ్లుగా వీళ్ళు ఏం చేశారో గ్రామాల్లో చర్చ చేయాలి నియోజకవర్గంలో విద్యా, వైద్యం,సాగునీటికి ప్రాధాన్యత కల్పిస్తా హుస్నాబాద్ గౌరవాన్ని పెంచేలా చేస్తా ప్రజల సమస్యలు తీర్చడంలో ముందుండాలి .. నిత్యం ప్రజల మధ్య ఉండాలి బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది..ఇక్కడ కేంద్రమంత్రి ఉన్నారు . మన మండలానికి ఏమైనా చేశారా గౌరవెల్లి కాలువలకు భూసేకరణ జరుగుతుంది.. భూసేకరణ కి రైతులు సహకరించాలి వ్యవసాయానికి సాగు నీరు రావాలంటే కాలువలు పూర్తి కావాలన్నారు.

# జన్మనిచ్చేది అమ్మ, పునర్జన్మ నిచ్చేది రక్తదాత

○ రక్తదానంపై అపోహలను తొలగించిన కటుకం గణేష్



**విశ్వంభర, కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత, కోరుట్ల సిటీ కేబుల్ రిపోర్టర్ కటుకం గణేష్ 2007 సంవత్సరంలో కోరుట్ల పట్టణంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో ప్రసవ సమయంలో మహిళకు సకాలంలో రక్తం అందక కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ప్రత్యక్షంగా అక్కడే ఉన్న ఆయన చలించి వెంటనే ఓ మిత్రునితో రక్తదానం చేయించి తల్లి బిడ్డల సుఖ ప్రసవానికి దోహదపడ్డారు.

ఇలాంటి అత్యవసర సందర్భాల్లో రక్తదాతలు అందుబాటులో ఉంటే ఎవరి ప్రాణాలైనా కాపాడవచ్చనే ఆయనలో ఆలోచన.

**బీజం పడిందిఇక్కడే...!**

తన ఆలోచనకనుగుణంగా ప్రణాళిక రూపొందించుకున్న గణేష్ పట్టణంలోని యువజన, స్వచ్ఛంద సంస్థల సభ్యులను కలిసి రక్తదానంలో వారి భాగస్వామ్యము తెలియపరిచారు. గణేష్ ఆలోచన కనుగుణంగా పట్టణంలోని యువజన సంఘాల సభ్యులు తమ తమ రక్త నమూనా వివరాలను ఆయనకు అందించారు.

రక్తనమూనాల తెలియని వారికి ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సహకారంతో రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. ఇలా ఇప్పటివరకు వందలాది మంది రక్త నమూనాల వివరాలను వారి ఫోన్ నెంబర్లను సేకరించుకున్న గణేష్ నాటి నుంచి నేటి వరకు ఎక్కడ రక్తదాతల విషయంలో వెనకంజ వేయలేదు గణేష్ విన్నపానికి స్పందించిన ఎందరో యువకులు తమ వంతు రక్తదానంపై అవగాహన కల్పించుకుని స్వచ్ఛందంగా రక్తదానంపై తమ సుముఖతను తెలియపరుస్తూ తమ వివరాలను గణేష్ కు అందించారు అంతేకాకుండా అత్యవసర శస్త్ర చికిత్సల సమయంలో, ప్రసవాల సమయంలో కూడా ప్రాణదాతలయ్యారు. ఈ ఉద్యమం కోరుట్ల పట్టణానికి పరిమితం కాకుండా జగిత్యాల, కరీంనగర్, మెట్ పల్లి, ఆర్మూర్, హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు సైతం గణేష్ విన్నపంతో రక్తదానం చేసిన దాతలు కోకొల్లలు. ఇలా 2007 సంవత్సరంలో గణేష్ ప్రారంభించిన ఈ రక్తదాన ఉద్యమం గడిచిన 17 సంవత్సరాల కాలవ్యవధిలో పలు యువజన, స్వచ్ఛంద దాతల సహకారంతో సుమారు 4250 మందికి పైగా రక్త దానాలు పూర్తయ్యాయంటే ఇదొక్క అసాధారణ కార్యక్రమం అని అనుకోక తప్పదు. సామాజిక దృక్పథానికి చిహ్నంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా2015 సంవత్సరంలో అనాటి ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ చేతుల మీదుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉత్తమ సామాజిక సేవకుడిగా అవార్డును అందుకున్నారు. అలాగే ప్రొఫెసర్ జయశంకర్ స్మారక అవార్డు, సేవా పురస్కారం, కాళోజీ పురస్కారం, గ్రామీణ కళాజ్యోతి జీవిత సాఫల్య పురస్కార్ అవార్డు, కోరుట్లకు చెందిన ఈ తరం యూత్ ద్వారా బెస్ట్ బ్లడ్ మోటివేటర్2010 అవార్డు, జగిత్యాల కళాశ్రీ వారిచే రాష్ట్రస్థాయి అవార్డు, కోరుట్ల కు చెందిన శాంతి యూత్ ద్వారా సామాజిక సేవకుడిగా ఉగాది పురస్కారం, రక్తదానంపై విశేష కృషి చేస్తూ యువతలో అవగాహన కల్పించినదుకు ఐ.బి యూత్ వారి ఆధ్వర్యంలో సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు పురస్కారం అందుకున్నారు. అలాగే కేరళ హై స్కూల్ ఆర్ట ఆధ్వర్యంలో సినీ నటుడు శివారెడ్డి చేతుల మీదుగా జీవిత సాఫల్య పురస్కార్ అవార్డు అందుకున్నారు. మెట్ పల్లి స్నేహాలయ యూత్ ద్వారా రక్తదాన అవార్డు, జగిత్యాల జిల్లా యువజన సంఘాల సమితి ద్వారా రాష్ట్రస్థాయి అవార్డు, ఆహా ఫౌండేషన్ ద్వారా సినీ నటుడు ఆర్. నారాయణమూర్తి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు. కోరుట్ల ఒకినోవ మార్షల్ ఆర్ట్ వారి ద్వారా రాష్ట్రస్థాయి అవార్డు, తెలుగు వెలుగు ఫౌండేషన్ ద్వారా జాతీయ సేవా మహానంది అవార్డును2022 వేముల వాడలో అందుకున్నారు.

అంబలి మీడియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా రత్న2023 అవార్డు, జీర్ణ సేవా పురస్కార్2024 అవార్డు, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్, పెన్షనర్ అసోసియేషన్ వారు విశిష్ట రక్తదాన సంధానకర్త అవార్డు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్మారక పురస్కార్2024 అవార్డు, అందుకున్నారు. అంబలి మీడియా గ్రూప్ వార్షికోత్సవం సందర్భంగా హనుమకొండలో జాతీయ రత్న2024 రాష్ట్రస్థాయి అవార్డు, అలాగే డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ లెజెండరీ 2024 రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు.

ఒక మనిషికి అమ్మ జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తాడు... కాబట్టి ప్రతి యువత వయసుతో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన యువకుల నుంచి 50 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు రక్తదానం చేయొచ్చు దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరో ప్రాణాన్ని కాపాడి ప్రాణదాతగా నిలబడి మీ జీవిత ధ్యేయాన్ని సాధించాలని నా విన్నపానికి స్పందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన రక్తదాతలకు మన స్ఫూర్తిగా నా యొక్క పాదాభివందనాలు తెలియజేస్తున్నాను అంటున్నారు గణేష్.

## పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలి



**విశ్వంభర, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో జనవరి 8న జరిగే బీసీ విద్యార్థుల సమర శంఖారావం కార్యక్రమం వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగ అనిల్ కుమార్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న ఉపకార వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వాలు విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. వెంటనే ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షుడు డీఎఫ్సీస్ డైరెక్టర్ బానుచందర్, జిల్లా కార్యదర్శి శివ ప్రసాద్, విక్రమ్ గౌడ్, జాగృతి అధ్యక్షులు గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండగడప శివరాంకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కొండగడప శివరాం ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా, విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామంలోని మృతుడి ఇంటి వద్దకు వెళ్లి, పార్థివ దేవానికి పూలమాలలు వేసి, నివాళులర్పించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, బాలగోని నరసింహ, ఎండి.అమీర్, జిల్లా నాయకులు ఎస్కే చాంద్, పట్టణ కార్యదర్శి జడ సంతోష్, నాయకులు ఆవుల శ్రీధర్, బొడ్డు ఆల్లయ్య, నోముల లింగస్వామి, కొండగడప చింటూ తదితరులు పాల్గొనడం జరిగింది.



## కేటీఆర్‌కు మాజీ ఎమ్మెల్యే గండ్ర శుభాకాంక్షలు

**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ లోని బీఆర్ఎస్ భవన్ నందు మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ , ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వారి తనయుడు, యువ నాయకులు గండ్ర గౌతమ్ రెడ్డి

## పట్టించుకోని విద్యుత్ అధికారులు



**విశ్వంభర, కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో ప్రమాదకరంగా మారిన త్రీఫేస్ విద్యుత్ తీగలు భూమి నుండి కేవలం నాలుగు ఫీట్ల ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతున్నా విషయాన్ని పలు మార్లు విద్యుత్ అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. గతంలో కూడా పలుమార్లు కోరుట్ల మండలం లో విద్యుత్ ఘాతానికి పశువులు మృతి చెందాయి. ఈ తీగల వల్ల రాత్రి సమయంలో పంట పొలాలకు వెళ్లే రైతులు మరియు ట్రాక్టర్లకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది ప్రమాదం జరగకముందే అధికారులు వచ్చి విద్యుత్ తీగలను సరిచేయాలని కల్లూరు రైతులు కోరుచున్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఉషయ్య గౌడ్



**విశ్వంభర, నార్కెట్ పల్లి:** నార్కెట్ పల్లి మండలం లోని ఎల్లారెడ్డి గూడా గ్రామంలో ఛాలెంజ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి తో కలసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఉషయ్య గౌడ్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యువకులు క్రీడలలో రాణించి తమ ప్రతిభ తో రాష్ట్ర స్థాయిలో, దేశ స్థాయిలో పాల్గొనాలని ఆకాక్షించారు.

## ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదు: చిలుక ఉపేందర్ రెడ్డి

**విశ్వంభర, ఎల్బీనగర్ :** ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన చందన కు క్రికెట్ కిట్ కోసం రూ.25000 ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నుండి అండర్23 సెలెక్ట్ అయ్యి ఆడటానికి వెళ్తున్న చందన ను అభినందించారు. చదువుకుంటూనే క్రికెట్ లో రాణిస్తున్న చందన భవిష్యత్తులో దేశానికి ఆడాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థుల క్రీడాకారులకు చేయూతను అందించాడానికి ఎల్లప్పుడూ ముందుంటా అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగ స్వామి గౌడ్, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ జగిని రమేష్ గుప్త, విప్లవ్ రెడ్డి, శ్రీకాంత్, శ్యామ్, కిషన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ బర్ధన్ జీవితం భావితరాలకు ఆదర్శం

* సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్




**విశ్వంభర, సూర్యాపేట:** కామ్రేడ్ ఏబీ బర్ధన్ జీవితం భావితరాలకు ఆదర్శమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో కామ్రేడ్ బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బర్ధన్ సెప్టెంబరు 25 ,1924 బెంగాల్లోని బరి సాల్ గ్రామంలో జన్మించారు. ఆయన 15వ యేట నుండి కమ్యూనిస్టు భావాలు కలిగి ఉండి కార్మిక నేతగా ఏఐటియుసి అధ్యక్షునిగా పలు ఉద్యమాలు చేశారని ఆ సమయంలోనే 20 సార్లు అరెస్ట్ అయ్యారని నాలుగేళ్లు పైగా జైలు జీవితం గడిపిన గొప్ప నేత అన్నారు. మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందాడని దేశ రాజకీయాలకు ప్రవేశించి సీపీఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా ఎదిగారన్నారు. 1996 నుండి 2012 వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ఆ ఏడాది కాంగ్రెసేతర, బీజేపీ యేతర మూడో కూటమితో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటులో బర్ధన్ కీలకపాత్ర పోషించారని తెలిపారు. పదహారేళ్ల పాటు వరుసగా నాలుగు పర్యాయాలు పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన బర్ధన్ ఆ తర్వాత 2012లో పదవి నుండి వైదొలిగారు ఆ తర్వాత కూడా పార్టీ సభ్యులకు మార్గదర్శనం కొనసాగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు అనంతుల మల్లేశ్వరి, ఎల్లవుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు చామల అశోక్ కుమార్, పెద్ద కృష్ణ, రెడీమల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించాలి

**- మహమ్మద్ రియాజ్ పాషా**



**విశ్వంభర, చింతపల్లి:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలలో మైనార్టీలకు జనాభా ప్రతిపాదకంగా సీట్లను కేటాయించాలని మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రియాజ్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జస్టిస్ రాజేందర్ సబర్ కమిటీ నివేదిక ప్రకారం ముస్లిం సమాజం యొక్క దయనీయమైన సామాజిక ఆర్థిక దుస్థితిని ఎత్తు చూపిందని కానీ పాలకులు ఎటువంటి చర్యలు తీసుకుకపోవడం శోచనీయమన్నారు. అల్ప సంఖ్య వర్గానికి చెందినవారు కావడం వలన ఎన్నో ఏళ్లుగా స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి దూరంగా ఉన్నారన్నారు. ఇందుకు కారణం ఆర్థికంగా వెనుకబడడం, వీరిని కేవలం ఎన్నికల్లో ఓటర్లుగా మాత్రమే చూస్తున్నారని సీట్లు మాత్రం జనాభా ప్రతిపాదికం కావడం జరగడం లేదన్నారు. ఇట్టి విషయాన్ని మైనార్టీ ప్రజలు గుర్తించాలని ఆయన తెలిపారు. మైనార్టీలకు సుమిత స్థానం కల్పించడం అన్ని పార్టీలు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేలా అడ్డుపడే విషయంపై పోటీ పడుతున్నాయన్నారు. ఈ కుట్రను మైనార్టీలు గుర్తించాలని ఎదిరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఒకవేళ కేటాయించిన చిన్నాచితక స్థానాలు కేటాయించి చేతులు దులుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావున మైనార్టీలకు ప్రత్యేకమైన రిజర్వేషన్ జనాభా ప్రతిపాదికంగా కేటాయించి మైనార్టీలకు కొంతైనా న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఘనంగా గోవింద మాల మండల పూజ



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం గోవింద మాల భక్త బృందం ఆధ్వర్యంలో మండల పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యులు మరియు అర్చక బృందం స్వామివారికి 108 కలశములతో తిరుమంజన స్నపనం పాలు , పెరుగు , తేనె, నెయ్యి, పండ్లరసాలు, శుద్ధోదకం, గంధోదకం, పుష్పోదకం, ఫలోదకములతో ధూప దీపాలతో ఘనంగా మండల పూజ నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక అభిషేక మండపంలో అలంకరించి అభిషేకించి పది రకాల పూలతో పండ్లతో అర్చనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తదనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు హరిచరణ్ ఆచార్యులు శ్రీహరి ఆచార్యులు సంకర్షణ ఆచార్యులు ఫణికుమార్ ఆచార్యులు గోవింద మాల భక్తులు శ్రీనివాస్ నాగరాజు చంద్రశేఖర్ రమేష్ బూర నాగరాజు బూడిద శేఖర్ వెంకటాచారి ఫణి కుమార్ ఆండాలు గోష్టి వికాస తరంగిణి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు చట్టాలు, న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించాలి



**విశ్వంభర, ఆమనగల్లు:** ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడు సత్వర న్యాయం పొందడానికి వీలు కలుగుతుందని ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయ వాది, ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యుడు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరి ని గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో కోదండరాం ఆవిష్కరించారు. ప్రతి ఏటా క్యాలెండర్, డైరీలను ముద్రించి ప్రజలకు అందిస్తున్న యాదిలాల్ ను కోదండ రామ్ అభినందించారు. ప్రజా చైతన్య, సామాజిక సేవా కార్యక్రమాలలో న్యాయవాదులు తమ వంతు కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం కోదండరాం ను. పూలమాలు, శాలువాలతో యాదిలాల్ సత్కరించారు. సేవలను బట్టే సమాజంలో కీర్తి లబిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి వారు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలని కోదండరాం కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ కోశాధికారి అర్థం నర్సింహ్మా, రాష్ట్ర వాణిజ్య సెల్ కార్యదర్శి కండె సత్యం, నాయకులు రాజిరెడ్డి, జానకి రామ్ రెడ్డి, గాజుల పద్మనాభం, శ్రీనాథ్ పాల్గొన్నారు.

## ఫోన్ చేస్తే స్పందిస్తా.. : ఎమ్మెల్యే కాలేరు



**విశ్వంభర, అంబర్ పెట్:** మీకు ఏ సమస్యవున్న నాదృష్టికి తీసుకురండి, ఫోన్ చేసిన స్పందిస్తా, మీకోసం నిరంతరం మీ వెంటవుంటానని గోల్నాక లో ప్రజల తో అంబర్ పెట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నాడు.గురువారం ఉదయం హైదరాబాద్ గోల్నాక డివిజన్ అంబేద్కర్ నగర్ లో 24 లక్షల నిధులతో డ్రైనేజ్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన అంబర్ పెట్ ఎమ్మెల్యే. కాలేరు వెంకటేష్ గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ గారితో కలిసి అధికారులతో కలసి పాదయాత్ర చేసినాడు.స్థానిక ప్రజలు పలు సమస్యల్ని కాలేరు దృష్టికి తీసుకు వచ్చారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు డిప్యూటీ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్ ,అసిస్టెంట్ ఇంజనీర్ రోహిత్ స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరలక్ష్మీ మెడికల్స్ అండ్ సర్జికల్స్ షాపు ప్రారంభం

విశ్వంభర, హనుమకొండ: హనుమకొండ కేయూ క్రాస్ లోని కందకట్ల కాంప్లెక్స్ లో నిర్వాహకులు మడతలపాటి ఆనంద్ నూతనంగా ఏర్పాటు చేసిన వరలక్ష్మీ మెడికల్స్ అండ్ సర్జికల్స్ షాపును బంధుమిత్రుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మడతలపాటి ఆనంద్ మాట్లాడుతూ హనుమకొండ నగరంలోని మెడిసిన్,సర్జికల్స్ కొనుగోలు చేసే కస్టమర్లకు అతి తక్కువ ధరకు లభిస్తాయని తెలిపారు. అంతేకాకుండా మెడిసిన్ ఆర్డర్ పై డోర్ డెలివరీ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సామ రాజు,రాజ్ కుమార్, రణదీప్,అనిల్,వినయ్, శ్రావణ్,రాజేశ్వర్ రెడ్డి, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## కుడా చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు



**విశ్వంభర, వరంగల్:** వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కి కుడా కార్యాలయ సిబ్బంది చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, సెక్రటరీ మురళీధర్ రావు ఇతర ఉద్యోగులు అందరూ చాంబర్ లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమయం పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి కార్యదీక్షతో పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆఫీస్ సిబ్బందికి తెలియపరిచారు. కార్యక్రమంలో ఉద్యోగస్తులు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**విశ్వంభర, హనంకొండ:** హనంకొండ ఐనవోలు మండల పరిధిలోని లక్ష్మిపురం గ్రామంలో మడికొండ మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు మామ రాజారపు మల్లయ్య అనారోగ్యంతో మరణించగా గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఐనవోలు మండల కేంద్రం లోని శతనాల పుష్పలత, బరిగేల రత్నం, కత్తుల నాగలక్ష్మి మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం పున్నేల్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన జిల్లా గోపి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సమ్మెట్ట మహేందర్ గౌడ్, ఎస్టీ సెల్ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నకరకంటి మోహన్, మాజీ ఎంపీటీసీ మధు, మండల మహిళ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు యాకర సాంబయ్య, మండలఅధికార ప్రతినిధి కొత్తూరి సునీల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగేల భాస్కర్, ఇల్లందుల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్‌జామ్‌లో ఆసియాలోనే బెంగళూరు టాప్..

## ఏడాదికి 132 గంటలు రోడ్డుపైనే..!

**బెంగళూరుః** మన దేశంలో ట్రాఫిక్ జామ్ అంటే ముందుగా గుర్తొచ్చేది కర్ణాటక రాజధాని బెంగళూరు మహానగరమే. స్వల్ప దూరానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యం అనుభవమే. వాహనాల ట్రాఫిక్‌తో ప్రయాణం నరకప్రాయంగా ఉండే నగరాల జాబితాలో బెంగళూరుది దేశంలోనే అగ్రస్థానం. ఇప్పుడు ట్రాఫిక్ జామ్ పరంగా ఆసియాలోనే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు మొదటిస్థానంలో నిలిచింది. టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2023 ప్రకారం.. ఆసియాలోనే అత్యంత రద్దీగా ఉండే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు తొలి స్థానంలో నిలిచింది. ఇక్కడ పీక్ అవర్స్‌లో కేవలం 10 కిలోమీటర్ల దూరానికే ఏకంగా 28 నిమిషాల 10 సెకన్ల సమయం పడుతుంది. అంటే ఈ టెక్‌హబ్‌లోని నివాసితులు ఏటా దాదాపు 132 గంటలపాటు ట్రాఫిక్ జామ్‌లోనే చిక్కుకుపోతారు. అందుకు కారణంగా బెంగళూరులో రద్దీకి తోడు నగరం వేగంగా విస్తరిస్తుండటమే. దక్షిణ, ఉత్తర భారత దేశంలోని చాలా రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా బెంగళూరుకే వెళుతుంటారు. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తూ అక్కడే నివసిస్తుంటారు. దీంతో పట్టణం కూడా బాగా విస్తరిస్తోంది. మరోవైపు ఈ సిలికాన్ సిటీలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం రావడం లేదు. నగర రోడ్లలో ప్రయాణం నరకయాతంగా మారిపోయింది. ఇక పీక్స్ అవర్స్, హాలిడేస్‌లో ట్రాఫిక్‌ను తప్పించుకోవడం పెద్ద టాస్క్‌గా మారింది. ఇక ఈ జాబితాలో బెంగళూరు తర్వాత పూణె రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ 10 కిలోమీటర్ల దూరానికి 27 నిమిషాల 50 సెకన్ల సమయం పడుతోంది. ఆ తర్వాత ఫిలిప్పీన్స్‌లోని మనీలా (27 నిమిషాల 20 సెకన్లు) , తైవాన్‌లోని తైచుంగ్ (26 నిమిషాల 50 సెకన్లు), జపాన్‌లోని సప్పోరో (26 నిమిషాల 50 సెకన్లు), తైవాన్‌లోని (26 నిమిషాలు), జపాన్‌లోని నగోయా (24 నిమిషాల 20 సెకన్లు), ఇండొనేషియాలోని జకార్తా (23 నిమిషాల 20 సెకన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. టామ్‌టామ్ ట్రాఫిక్ సూచిక 6 ఖండాల్లోని 55 దేశాల్లో ఉన్న 387 నగరాల మీద రీసెర్చ్ చేసి నివేదిక విడుదల చేసింది.



నగరాల్లో సగటు ప్రయాణ సమయం, ఇంధన ఖర్చులతోపాటు మరికొన్ని అంశాలను ఆధారంగా చేసుకొని నివేదికను సిద్ధం చేసింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే యూకేలోని లండన్ అత్యంత నెమ్మదిగా వాహనాలు కదిలే నగరంగా నిలిచింది. ఇక్కడ సగటున 10 కిలోమీటర్ల దూరానికి 37 నిమిషాల 20 సెకన్ల సమయం పడుతుంది.

# 2026 తర్వాత కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం కొనసాగడం కష్టం: సంజయ్‌రౌత్



**ముంబయి:** శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 తర్వాత కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం కొనసాగుతుందో, లేదో అని తనకు అనుమానంగా ఉందన్నారు. ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. '2026 తర్వాత కేంద్ర ప్రభుత్వం మనుగడ సాగిస్తుందా, లేదా అన్న సందేహం నా మనసులో ఉంది. ప్రధాని మోదీ తన పదవీకాలాన్ని పూర్తి చేసుకోలేకపోవచ్చు. కేంద్ర ప్రభుత్వంలో అస్థిరత ఏర్పడితే మహారాష్ట్ర లోనూ ఆ ప్రభావం కన్పిస్తుంది' అని రౌత్ పేర్కొన్నారు. శివసేన(యూబీటి) పార్టీకి చెందిన రాజన్ సాల్వీ ఆ పార్టీ వీడతారనే ఊహాగానాలు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో దర్యాప్తు సంస్థలు అరెస్టు చేస్తారనే భయంతోనే అనేకమంది పార్టీని వీడుతున్నారని రౌత్ అన్నారు. అంతేకాకుండా.. దర్యాప్తు సంస్థలకు, కేంద్ర ఒత్తిళ్లకు భయపడని వ్యక్తులతో పార్టీ ఏర్పాటుచేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందేపై రౌత్ తీవ్ర విమర్శలు చేశారు. 'ఏక్‌నాథ్ శిందేకు తన సొంత పార్టీపైనే నియంత్రణ లేదు. పార్టీ పరంగా ఆయన ఏ నిర్ణయం తీసుకోవాలన్నా.. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా వద్దకు వెళ్లాల్సిన పరిస్థితుల్లో ఉన్నారు. కానీ, బాలాసాహెబ్ సిద్ధాంతాలతో నడుస్తున్న మా శివసేన (యూబీటీ) విధానాలు ఇలాంటి వాటికి విరుద్ధం. మేం ఎవరి ముందు తలవంచాల్సిన పనిలేదు' అని పేర్కొన్నారు.

# ప్రార్థనా స్థలాల చట్టం అమలుపై ఎంపీ అసదుద్దీన్ పిటీషన్ విచారణకు సుప్రీం ఓకే



**న్యూఢిల్లీ:** 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు గురువారం అంగీకారం తెలిపింది. 1947, ఆగస్టు 15వ తేదీ నాడు మతపరమైన స్థలాల అంశంలో ఎటువంటి చట్టం అమలులో ఉందో, అదే తరహా విధానాన్ని మెయిన్‌టేన్ చేయాలని ఆ పిటీషన్‌లో కోరారు. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసులో విచారణ చేపట్టింది. ప్రార్థనా స్థలాలకు చెందిన కేసులతో లింకున్న వాటికి అసద్ పిటీషన్‌ను జోడించాలని సుప్రీం ఆదేశించింది. ఫిబ్రవరి 17వ తేదీ ఆ పిటీషన్‌పై విచారణ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఎంపీ అసదుద్దీన్ తరపున అడ్వకేట్ నిజాం పాషా వాదించారు.

# మహాయుతిలో విభేదాలా..?పవార్లు మళ్లీ కలుస్తారా..?



ముంబయి: మహారాష్ట్ర అధికార కూటమి మహాయుతిలో విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధినేత అజిత్ పవార్ కూటమిని వీడి మళ్లీ తన బాబాయ్ ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు శరద్ పవార్‌తో చేతులు కలపనున్నట్లు సమాచారం. డిసెంబర్ 12న శరద్ పవార్ పుట్టిన రోజు సందర్భంగా అజిత్ పవార్ ఆయనను కలిశారు. ఢిల్లీలోని శరద్ నివాసానికి అకస్మికంగా వెళ్లారు. దీంతో అక్కడే వీరిద్దరి మధ్య సయోధ్య కుదిరినట్లు ఊహాగానాలు మొదలయ్యాయి. మహాయుతి కూటమిని వీడి శరద్ పవార్‌తో కలిసి పని చేసేందుకు అజిత్ సిద్ధమైనట్లు వదంతులు వస్తున్నాయి.

### పవార్ కుటుంబం కలవాలి: ఎన్సీపీ

ఈ క్రమంలోనే అజిత్ పవార్ తల్లి ఆశాతై విలేకరులతో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పవార్ కుటుంబంలోని విభేదాలు తొలగిపోయి.. తన కుమారుడు, శరద్ పవార్‌తో కలిసి ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. "ఎన్సీపీ నుంచి విడిపోయినప్పటికీ శరద్ పవార్‌పై మాకు అమితమైన గౌరవం ఉంది. ఆయన మాకు తండ్రితో సమానం. పవార్ కుటుంబం మళ్లీ కలవాలని కోరుకుంటున్నా" అని ఎన్సీపీ సీనియర్ నేత ప్రఫుల్ పటేల్ పేర్కొన్నారు. వీరు చేసిన వ్యాఖ్యలు అజిత్, శరద్ పవార్లు మళ్లీ కలుస్తారనే ఊహాగానాలకు మరింత బలాన్ని చేకూర్చాయి. కాగా.. శరద్ పవార్ సారథ్యంలోని ఎన్సీపీని చీల్చి శిందే వర్గంలో చేరిన అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. త్వరలో ఆయన తన బాబాయ్‌తో కలిసిపోయే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ అంశం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

### శరద్ పవార్, తన కుమారుడు కలవాలని దేవుణ్ని ప్రార్థించా: అజిత్ పవార్ తల్లి

మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ తల్లి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్, తన కుమారుడు మళ్లీ కలవాలని దేవుణ్ని ప్రార్థించినట్లు తెలిపారు. తన ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. కొత్త ఏడాది తొలి రోజైన బుధవారం అజిత్ పవార్ తల్లి ఆశా-తాయ్ పవార్, పంఢర్‌పూర్‌లోని ప్రసిద్ధ విఠల్, రుక్మిణీ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తన కుమారుడు, విడిపోయిన శరద్ పవార్ మధ్య మళ్లీ సయోధ్య కుదరాలని విఠల్ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. 'పవార్ కుటుంబంలో ఉన్న మనస్పర్థలన్నీ తొలగిపోవాలని నేను ప్రార్థించా. అజిత్, శరద్ పవార్ మళ్లీ కలవాలని నేను ప్రార్థించా. నా ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నా' అని అన్నారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన తర్వాత అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, ప్రత్యర్థి శరద్ పవార్ వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శరద్ పవార్‌తో తన కుమారుడు మళ్లీ కలవాలని అజిత్ పవార్ తల్లి ఆశా-తాయ్ పవార్ బహిరంగంగా ప్రస్తావించడం ప్రాధాన్యత సంతరించుకున్నది. ఎన్సీపీలో కీలక నేత ప్రఫుల్ పటేల్ కూడా దీనిపై స్పందించారు. 'శరద్ పవార్ మాకు దేవుడు లాంటివారు. పవార్ కుటుంబం ఏకమైతే నేను చాలా సంతోషిస్తా' అని మీడియాతో అన్నారు.

# ఢిల్లీ ఎన్నికలు.. ఆప్, బీజేపీ 'పోస్టర్' ఫైట్




ఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికల వేళ.. దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆమ్‌ఆద్మీపార్టీ , బీజేపీ వినూత్న ప్రచారం చేస్తున్నాయి. ఒకరి లోపాలను మరొకరు ఎత్తిచూపుతూ, హామీల వర్షం కురిపిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాజపా విడుదల చేసిన పోస్టర్‌కు ఆప్ తనదైనశైలిలో కౌంటర్ ఇచ్చింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్ ఒకే అడ్రస్‌లో వందల సంఖ్యలో బోగస్ ఓట్లు చేర్చారని బీజేపీ ఎక్స్ వేదికగా ఆరోపించింది. ఇంటి యజమానికి తెలియకుండా నకిలీ ఓటర్లను రిజిస్టర్ చేస్తున్నారని దుయ్యబట్టింది. ఇది కేజ్రీవాల్ కొత్త గేమ్ అంటూ తీవ్ర విమర్శలు చేసింది. ఆప్‌నకు నకిలీ ఓటర్లపై ప్రేమ అనే అర్థం వచ్చేలా ఒక పోస్టర్‌ను షేర్ చేసింది. దీనికి ఆప్ కౌంటర్ ఇచ్చింది. ఆ విమర్శను తిప్పి కొడుతూ 'గోట్' (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్) అంటూ కేజ్రీవాల్ ఉన్న ఒక పోస్టర్ వీడియోను పంచుకుంది. ఇదిలాఉంటే.. దిల్లీలో ఓటర్లకు భాజపా నగదు పంపిణీ చేస్తోందని ఆమ్‌ఆద్మీ పార్టీ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈమేరకు అరవింద్ కేజ్రీవాల్ ఆరెస్సెస్ అధ్యక్షుడు మోహన్ భాగవత్‌కు లేఖ రాశారు. కమలం పార్టీ చేస్తున్న తప్పిదాలను ఆరెస్సెస్ ఆమోదిస్తుందా? అని అందులో ప్రశ్నించారు. ఈ లేఖపై భాజపా స్పందిస్తూ.. ఇలా మీడియా దృష్టిని ఆకర్షించడం కోసం ఆరెస్సెస్ అధ్యక్షుడికి లేఖ రాయడానికి బదులు ఆ సంస్థ నుంచి సేవా స్ఫూర్తిని నేర్చుకోవాలని కేజ్రీవాల్‌కు హితవు పలికింది. దేశ రాజకీయాల్లోనే ఆప్ అవిశ్వసనీయ పార్టీకి ఉదాహరణ అని, దీనిని ప్రజలు అర్థం చేసుకున్నారని భాజపా అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది ఎదురుదాడి చేశారు. అబద్ధాలు చెప్పడం మానుకోవడానికి నూతన సంవత్సరం రోజున కేజ్రీవాల్ తీర్మానించుకోవాలని దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ కేజ్రీవాల్‌కు మరో లేఖ రాశారు.

# చిన్మయ్ కృష్ణ దాస్‌కు బెయిల్ నిరాకరించిన బంగ్లాదేశ్ కోర్టు



**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ ఇస్కాన్ నేత చిన్మయ్ కృష్ణ దాస్ బ్రహ్మచారికి బెయిల్ నిరాకరించారు. చిట్టగ్రామ్ మెట్రోపాలిటిన్ సెషన్స్ జడ్జి మహమ్మద్ సైఫుల్ ఇస్లామ్ బెయిల్‌ను తిరస్కరిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇరు పక్షాలనుంచిసుమారు 30నిమిషాల పాటు వాదనలు విన్న తర్వాత ఆయన తీర్పు వెలువరించారు. బెయిల్ కోసం హైకోర్టులో అప్పీల్ చేసుకోనున్నట్లు చిన్మయ్ తరపు న్యాయవాది అపూర్వ కుమార్ భట్టాచార్జీ తెలిపారు. అపూర్వ నేతృత్వంలోని సుమారు 11 మంది సుప్రీంకోర్టు లాయర్లు.. ఇవాళ మెట్రోపాలిటన్ కోర్టుకు వెళ్లారు. న్యాయ బృందం తమ వాదనలను బలంగానే వినిపించినా.. కోర్టు మాత్రం చిన్మయ్‌కు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. నవంబర్ 25వ తేదీన చిన్మయ్ కృష్ణ దాస్‌పై దేశద్రోహం కేసు నమోదు అయ్యింది. ఆయన్ను హజ్రత్ షాజలాల్ అంతర్జాతీయ విమానాశ్రయంలోఅరెస్టుచేసినవిషయం తెలిసిందే.

# ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో వీల్‌చైర్ సేవలకు రూ.10వేలు వసూలు.. పోర్టర్ లైసెన్స్ రద్దు



ఢిల్లీః నడవలేని స్థితిలో ఉన్న వారికి, వృద్ధులకు రైల్వే స్టేషన్లలో వీల్‌చైర్ సదుపాయం ఉచితంగా ఉంటుందన్న విషయం తెలిసిందే. అయితే, ఓ ఎన్నారైకు వీల్‌చైర్ సేవలు అందించినందుకు గానూ ఓ పోర్టర్ రూ.10 వేలు వసూలు చేసిన ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటన డిసెంబర్ 28వ తేదీన చోటు చేసుకుంది. ఈ వ్యవహారంపై నార్తర్న్ రైల్వే తీవ్రంగా స్పందించింది. సదరు పోర్టర్ లైసెన్స్‌ను రద్దు చేయడంతోపాటు విచారణకు ఆదేశించింది. అంతేకాకుండా ఎన్నారై ప్రయాణికుడి నుంచి వసూలు చేసిన డబ్బుల్లో 90 శాతం వెనక్కి ఇచ్చేయాల్సిందిగా ఆదేశించింది. ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్‌లో వీల్‌చైర్ సేవలు అందించినందుకు గానూ ఎన్నారై నుంచి పోర్టర్ రూ.10 వేలు వసూలు చేశాడు. అయితే, రైల్వే స్టేషన్లలో వీల్‌చైర్ సేవలు ఉచితం అని తెలుసుకున్న ఎన్నారై కుమార్తె పాయల్ రైల్వే అధికారులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదును స్వీకరించిన రైల్వే అధికారులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా సదరు పోర్టర్‌ను గుర్తించారు. అతడు వసూలు చేసిన సొమ్ములో 90 శాతం అంటే.. రూ.9వేలు వెనక్కి తీసుకుని ఎన్నారై ప్రయాణికుడికి అందించారు. ఈ మేరకు పోర్టర్ లైసెన్స్‌ను కూడా రద్దు చేశారు. ఇలాంటి ఘటనలు సహించబోమని నార్తర్న్ రైల్వేస్ స్పష్టం చేసింది. పోర్టర్ నుంచి బ్యాడ్జ్‌ను ఢిల్లీ డివిజన్ వెనక్కి తీసుకున్నట్లు వెల్లడించింది. ప్రయాణికుల ప్రయోజనాలకే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేసింది. ఇలాంటి ఘటనలు రైల్వే ప్రతిష్ఠను దిగజారుస్తాయని, ప్రయాణికుల నమ్మకాన్ని వమ్ముచేస్తాయని పేర్కొంది. ఇలాంటి సమస్యలు ఏవైనా ఎదురైతే 139 ద్వారా తమకు ఫిర్యాదు చేయాలని ప్రయాణికులకు సూచించింది.

# ఢిల్లీని కమ్మేసిన పొగమంచు.. 80కిపైగా విమానాలు ఆలస్యం

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో దట్టమైన పొగమంచు ఆవహించింది. గురువారం ఉదయం ఢిల్లీ సహా పొరుగు రాష్ట్రాల్లో దట్టంగా పొగ కమ్మేసింది. దీంతో విజిబిలిటీ దాదాపు సున్నాకి పడిపోయింది. ముందు వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదకర స్థాయిలో కొనసాగుతున్న వాయు కాలుష్యానికి తోడు పొగమంచు రాజధాని వాసులను మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది. ఉదయం 10 గంటలైనా సూర్యుడు కనిపించని పరిస్థితి. గురువారం ఉదయం ఢిల్లీలో ఉష్ణోగ్రతలు 7.6 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. పొగమంచు వల్ల ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. సాధారణంగా రన్‌వే విజిబిలిటీ 200 నుంచి 500 మీటర్ల మధ్య ఉంటుంది. అయితే, సాధారణ దృశ్యమానత ఇవాళ ఉదయం సున్నాకు పడిపోయింది. దీంతో ఢిల్లీకి రాకపోకలు సాగించే దాదాపు 80కిపైగా విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడుతోంది. ఫ్లైట్‌రాడార్24 ప్రకారం.. కనీసం 80 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇప్పటి వరకూ ఐదు విమానాలు రద్దయ్యాయి.



# మహా కుంభమేళాలో భక్తులే లక్ష్యంగా బెదిరింపులు.. అప్రమత్తమైన యూపీ పోలీసులు



**ప్రయాగ్‌రాజ్ః** జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళా కు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈ కుంభమేళాకు బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓ ఎక్స్ యూజర్ ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. మతపరమైన ఈ కార్యక్రమానికి హాజరయ్యే కనీసం 1,000 మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన యూపీ పోలీసులు సదరు ఎక్స్ యూజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరిచేం అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

# ట్రక్కును ఢీ కొట్టిన బస్సు.. 30 మందికి గాయాలు

రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. దౌసా జిల్లాలో ఓ బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో 30 మందికి గాయాలయ్యాయి. ఢిల్లీ %-% ముంబై ఎక్స్‌ప్రెస్‌వేపై గురువారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. బస్సు 45 మంది ప్రయాణికులతో ఉజ్జయిని నుంచి ఢిల్లీకి వెళ్తోంది. ఈ క్రమంలో దౌసా జిల్లాలోకి రాగానే బస్సు ప్రమాదానికి గురైంది. ఓ ట్రక్కును బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో 30 మందికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో 10మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. దట్టమైన పొగ మంచు కారణంగానే ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# 6జీ రేసులో స్టార్‌లింక్‌ను ఓడించిన చైనా..!

బీజింగ్ః శరవేగంగా డేటాను ట్రాన్స్‌మిట్ చేయడంలో చైనా కీలక ముందడుగు సాధించింది. ఆ దేశానికి చెందిన చాంగ్ గువాంగ్ శాటిలైట్ టెక్నాలజీ సెకనుకు 100 గిగాబిట్స్ డేటాను ట్రాన్స్‌మిట్ చేసేలా అత్యాధునిక హైరిజల్యూషన్ స్పేస్ టు గ్రౌండ్ లేజర్ ట్రాన్స్‌మిషన్ టెక్నాలజీని అభివృద్ధి చేసింది. ఈ ప్రయోగంలో భాగంగా జిలిన్-1 ఉపగ్రహం నుంచి ట్రక్‌పై అమర్చిన గ్రౌండ్ స్టేషన్‌కు ఈ డేటాను పంపించింది. ఇది గత రికార్డు కంటే దాదాపు 10 రెట్ల వేగంతో ప్రయాణించింది. ఆ సంస్థ లేజర్ గ్రౌండ్ కమ్యూనికేషన్స్ అధిపతి వాంగ్ హాంగ్‌హాంగ్ మాట్లాడుతూ స్టార్‌లింక్ 6జీ టెక్నాలజీని అభివృద్ధి చేస్తోందన్నది అధికారికం కాదని తెలిపారు. తమ టెక్నాలజీ మస్క్‌కు చెందిన కంపెనీని ఈ విషయంలో కనుమరుగు చేసిందన్నారు. "మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ లేజర్ శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థను ఆవిష్కరించింది. కానీ, దానిని శాటిలైట్ టు గ్రౌండ్ కమ్యూనికేషన్‌కు ఇప్పటి వరకు వాడలేదు. వారి వద్ద ఈ టెక్నాలజీ ఉండొచ్చు. కానీ, మేము ఇప్పటికే భారీ స్థాయిలో వినియోగించడం మొదలుపెట్టాం" అని వెల్లడించారు. ఈ కంపెనీ జిలిన్-1 శ్రేణిలోని ఉపగ్రహాలను 2027 నాటికి పూర్తి కక్ష్యలోకి చేర్చనుంది. 100 జీబీపీఎస్ డేటా 10 పూర్తిస్థాయిలో సినిమాల సైజులో ఉంటుంది. దీనిని చైనా సంస్థ ఒక్క సెకన్‌లో ట్రాన్స్‌మిట్ చేయగలిగింది. గతంలో అమెరికాకు చెందిన మస్సాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నాసాకు చెందిన టెరాబైట్ ఇన్ఫ్రారెడ్ డెలివరీ సిస్టమ్స్ సంస్థ కూడా 100 జీబీపీఎస్ ట్రాన్స్‌మిట్ చేసింది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 5జీ కమ్యూనికేషన్స్ వాడుకలో ఉంది. దీనికి ఆధునిక వెర్షన్ 6జీగా చెప్పొచ్చు. దీనిని అత్యధిక ఫ్రీక్వెన్సీ బ్యాండ్స్ వద్ద వినియోగిస్తారు. తాజాగా చైనా 5జీ ఆధారిత అత్యాధునిక మొబైల్ స్టేషన్‌ను అభివృద్ధి చేసినట్లు ప్రకటించింది. ఇది యుద్ధ వాతావరణలో కూడా మూడు కిలోమీటర్ల వ్యాసార్థంలో 10,000 మందికి అత్యంత సురక్షితంగా.. వేగవంతంగా డేటాను పంపిస్తుంది. దీనిని చైనా మొబైల్ కమ్యూనికేషన్స్ గ్రూప్, ది పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి.



# బోరుగడ్డ అనిల్‌కు హైకోర్టులో చుక్కెదురు



**విశ్వంభర, అమరావతి:** రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. నిందితుడు సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా? అని వ్యాఖ్యానించింది. ఇలాంటి వారిని క్షమించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. పిటిషనర్‌కు పూర్వ నేర చరిత్ర ఉందని పోలీసులు కోర్టుకు తెలిపారు. అనుచిత పోస్టుల వ్యవహారంలో నమోదైన 2 కేసుల్లో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలైందని చెప్పారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యవహారంలో బోరుగడ్డ అనిల్‌పై అనంతపురం నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయన బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసుకోగా.. తాజాగా గురువారం హైకోర్టు కొట్టివేసింది.వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో బోరుగడ్డ అనిల్ అరాచకానికి హద్దే లేకుండా పోయింది. పోలీసులు సైతం అతనివైపు చూడాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాడు. గుంటూరు నగరానికి చెందిన అనిల్.. కేంద్రమంత్రిగా పని చేసిన రాందాస్ అథావలె అనుచరుడిగా చెప్పుకొంటూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా చలామణి అయ్యాడు. జగన్‌ను అన్నా అని సంబోధిస్తూ తానూ పులివెందులకు చెందినవాడినేనంటూ వైకాపాతో అంటకాగాడు. జగన్‌కు తొత్తుగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాలు, ప్రతిపక్షనేతలపై సభ్యసమాజం తలదించుకునేలా సామాజిక మాధ్యమాలు, టీవీ డిబేట్‌లలో ఇష్టానుసారం దూషణలు చేశాడు. వైకాపా ఐదేళ్ల పాలనలో జగన్‌కు వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడినా వారిపై అసభ్యకర పదజాలంతో విరుచుకుపడేవాడు. జగన్‌ను వ్యతిరేకిస్తూ మాట్లాడితే చంపేస్తానంటూ బెదిరింపులకు దిగేవాడు. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, లోకేశ్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ప్రతిపక్షాలకు చెందిన మహిళల గురించి అసభ్యకరంగా మాట్లాడి దూషించేవాడు. అప్పట్లో జగన్ పేరు చెప్పి గుంటూరు నగరంలో దందాలు, దౌర్జన్యాలతో హల్‌చల్ చేశాడు. నాడు అధికార పార్టీ వైకాపా అండదండలు ఉండటంతో ఇష్టారాజ్యంగా చెలరేగిపోయాడు. జగన్ పేరు చెబుతుండటంతో పోలీసుల అతని వైపు కన్నెత్తి చూడలేదు.

## మంటల్లో దగ్ధమైన దివాకర్ ట్రావెల్స్ బస్సు



**విశ్వంభర, అనంతపురం:** మాజీ మంత్రి జేసీ దివాకర్‌రెడ్డికి చెందిన ట్రావెల్స్ బస్సు మంటల్లో దగ్ధమైంది. అనంతపురంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గురువారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. మొత్తం నాలుగు బస్సులను అక్కడ నిలిపి ఉంచగా.. వీటిలో ఒకటి పూర్తిగా దగ్ధమైంది. మరొకటి పాక్షికంగా కాలిపోయింది. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందా? ఆకతాయిలు చేసిన పనా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

## కొత్త ఏడాదిలో పథకాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చ



**విశ్వంభర, అమరావతి:** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అనంతరం పాలనా అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు కాసేపు ముచ్చటించారు. కొత్త ఏడాదిలో అమలు చేయాల్సిన వివిధ పథకాలపై చర్చించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'తల్లికి వందనం' అమలుతో పాటు రైతులు, మత్స్యకారులకు ఇచ్చే రూ.20 వేల ఆర్థిక సాయంపైనా చర్చ జరిగింది. రైతులకు కేంద్రం ఇచ్చే ఆర్థిక సాయంతో పాటు రూ.20వేలు ఒకేసారి చెల్లించే అంశంపై చర్చించారు. వేట నిలిచిపోయిన సమయంలో మత్స్యకారులకు రూ.20వేలు చెల్లించే విషయంపైనా మంత్రులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత మంత్రులపై ఉందని చంద్రబాబు అన్నారు. ఈనెల 8న విశాఖలో ప్రధాని మోదీ పర్యటన, రోడ్‌షో విజయవంతం చేసేందుకు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ వేయాలని నిర్ణయించారు.

## ఈ నెల 8న విశాఖకు ప్రధాని నరేంద్ర మోదీ రాక



విశ్వంభర, అమరావతి : ఏపీలోని అనకాపల్లి జిల్లా పూడిమడక వద్ద రూ.85 వేల కోట్లు పెట్టుబడులతో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది . ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 8న ఏపీలోని విశాఖ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు అధికారిక ప్రకటక ఖరారయ్యిందని జిల్లా అధికారులు వెల్లడించారు.ప్రధాని 8వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానానికి చేరుకుంటారని వివరించారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ఏర్పాటుకానున్న గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుతో పాటు రైల్వేజోన్ పరిపాలన భవనాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేస్తారని తెలిపారు.అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారని వెల్లడించారు. ప్రధానితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ పూర్తి అయితే భారతదేశంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్ ప్రొడక్షన్ ఫెసిలిటీగా ఏపీ నిలుస్తుంది.భారీ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం 1200 ఎకరాలు కేటాయించింది. 600 ఎకరాల్లో భారతదేశంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. రోజుకు 1100 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ప్లాంట్ ఏర్పాటు చేయనుందని అధికారులు తెలిపారు. 300 ఎకరాల్లో ఎలక్ట్రోలైజర్లు, సోలార్ పీవీ, బ్యాటరీ స్టోరేజీల ఇండస్ట్రియల్ హబ్, మరో 300 ఎకరాలను మౌలిక వసతుల కల్పనకు కేటాయించారు.

## కోటి మంది టీడీపీ కార్యకర్తలకు బీమా.. ఎంవోయూ కుదిర్చిన నారా లోకేశ్




**విశ్వంభర, మంగళగిరి:** కోటి మంది టీడీపీ కార్యకర్తల బీమాకు మంత్రి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈమేరకు యునైటెడ్ ఇండియా కంపెనీతో పార్టీ తరఫున ఎంవోయూ చేశారు. జనవరి 1 నుంచే ఇన్సూరెన్స్ కవర్ అయ్యేలా అగ్రిమెంట్‌ను రూపొందించారు. ఉండవల్లిలోని నివాసంలో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇందులో భాగంగా కార్యకర్తలకు ప్రమాద బీమా వర్తించనుంది. కోటి మంది కార్యకర్తల కోసం ఒకేసారి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం. ఒప్పందం ప్రకారం జనవరి 1, 2025 నుంచి డిసెంబర్ 31, 2025 వరకు కోటి మంది కార్యకర్తల బీమా కోసం తొలివిడతలో రూ.42 కోట్లు పార్టీ చెల్లించింది. ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా లభిస్తుంది. కార్యకర్తల సంక్షేమనిధి సారథిగా నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక కేడర్ సంక్షేమమే లక్ష్యంగా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఇప్పటి వరకు రూ.138 కోట్లు ఖర్చు చేశారు. గత అరాచక ప్రభుత్వంలో కేసుల్లో ఇరుక్కున్న కేడర్ కోసం న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేశారు. వివిధ ప్రమాదాల్లో దెబ్బతిన్న కార్యకర్తలను ఆదుకునేందుకు కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేశారు. మృతిచెందిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్‌తో పాటు కృష్ణా జిల్లా చల్లపల్లిలో ఎన్టీఆర్ ట్రస్టు తరఫున రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి ఉచితంగా విద్యనందిస్తున్నారు.

## చంద్రబాబు పాలనలో అన్నివర్గాలకు అన్యాయం : వైసీపీ ఎమ్మెల్సీ కళ్యాణి

**విశ్వంభర, అమరావతి :** ఏపీలో ఏడు నెలల చంద్రబాబు పాలన ప్రజలను ఏడిపించే పాలనగా కొనసాగిందని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపించారు. విశాఖలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో చంద్రబాబు ప్రజలకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో 2024 వెన్నుపోటు నామ సంవత్సరంగా మిగులుపోతుందని పేర్కొన్నారు.అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారనిఎద్దేవా చేశారు. 50 శాతానికి పైగా ఉన్న మహిళలను నట్టేట ముంచారని అన్నారు. దేశంలోనే ముఖ్యమంత్రుల్లో అత్యంత సంపన్నుడి జాబితాలో ప్రథమ స్థానంలో ఉన్న చంద్రబాబు పాలనలో మాత్రం వెనుకంజలో ఉన్నారని విమర్శించారు. కూటమి నాయకుల మోసాలకు రాష్ట్ర ప్రజలు బలయ్యారని వెల్లడించారు. ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు.సూపర్ సిక్స్ హామీలు రాష్ట్రంలో ఏ మేరకు అమలవుతున్నాయో చర్చకు తాను సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గజని పాలన కొనసాగుతుందని, నారావారి నరక పాలన చూస్తున్నారని ఆరోపించారు. తల్లికి వందనం, అమ్మ ఒడి, ఫ్రీ బస్సు, ఫీజు రియింబర్స్‌మెంట్ ఇచ్చారా అని ప్రశ్నించారు.




## గోవాలో ఏపీ యువకుడు దారుణ హత్య



**విశ్వంభర, హైదరాబాద్ :** న్యూ ఇయర్ వేడుకల వేళ గోవాలో దారుణం జరిగింది. కొత్త సంవత్సరం వేడుకలకు గోవా వెళ్లిన ఆంధ్రప్రదేశ్ యువకుడిని దారుణంగా హత్య చేశారు. ఈఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. న్యూ ఇయర్ వేడుకల కోసం తాడేపల్లిగూడెం నుంచి ఓ ఎనిమిది మంది యువకులు గోవా వెళ్లారు. డిసెంబర్ 29వ తేదీన అర్ధరాత్రి గోవాలోని ఓ రెస్టారెంట్‌లో 8 మంది దిగారు. 31న అర్ధరాత్రి ఫుడ్ ఆర్డర్ విషయంలో వీరికి.. రెస్టారెంట్ సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఫుడ్ రేట్ల గురించి ప్రశ్నించిన యువకులపై రెస్టారెంట్ నిర్వాహకులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో రవితేజ అనే యువకుడు తీవ్రంగాగాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా రవితేజ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై రవితేజ తల్లి దండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## 2024లో శ్రీవారి హుండీ ఆదాయం ఎన్ని కోట్లు అంటే?



**విశ్వంభర, తిరుమల :** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల వేంకటేశ్వరస్వామికి భక్తుల సంఖ్యతో పాటు ప్రతియేట హుండీ ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. 2024లో స్వామివారిని 2.55 కోట్ల మంది భక్తులు దర్శించుకోగా 99 లక్షల మంది తలనీలాలు సమర్పించు కున్నారు.భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా టీటీడీకి రూ. 1,365 కోట్లు ఆదాయం వచ్చిందని అధికారులు వెల్లడించారు. 6 కోట్లమందికి అన్న ప్రసాదం అందజేశామని, 12.14 కోట్ల లడ్డూ విక్రయాలు జరిపినట్టు పేర్కొన్నారు.

### కియోస్క్ మిషన్ ప్రారంభించిన టీటీడీ అడిషనల్ ఈవో

టీటీడీ నిర్వహిస్తున్న ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు విరాళం ఇచ్చేందుకు తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఏర్పాటు చేసిన కియోస్క్ మిషన్ ను టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి బుధవారం ప్రారంభించారు. ఈ మిషన్ ను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టీటీడీకి విరాళంగా అందించింది.ఈ మిషన్ల ద్వారా భక్తులు ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు తమకు తోచిన మొత్తాన్ని కియోస్క్ మిషన్ లోని క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి యూపీఐ ద్వారా సులభతరంగా విరాళం ఇవ్వవచ్చు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో రాజేంద్ర, ఐటీ డీజీఎం బి.వెంకటేశ్వర నాయుడు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తిరుపతి రీజనల్ హెడ్ జి.రామ్ ప్రసాద్, డిప్యూటీ రీజనల్ హెడ్ వి.బ్రహ్మయ్య, అధికారులు , బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా..

### తెలుగు రాష్ట్రాల నుంచి ప్రత్యేక రైళ్లు




**విశ్వంభర, హైదరాబాద్:** జనవరి 14 నుంచి 45 రోజుల పాటు ప్రయాగ్‌రాజ్ మహా కుంభ మేళాజరగనుంది. ఇందుకోసం ఇప్పటికే ప్రత్యేక రైళ్లను నడుపుతోన్న రైల్వే శాఖ.. తాజాగా తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లేవారి కోసం అదనంగా మరో 26 ప్రత్యేక రైలు సర్వీసులను నడపనున్నట్లు ప్రకటించింది. ఏపీలోని గుంటూరు, విజయవాడ, మచిలీపట్నం, కాకినాడ టౌన్‌బీ తెలంగాణలోని మౌలాలి జంక్షన్, వికారాబాద్, సికింద్రాబాద్ స్టేషన్ల నుంచి ఈ ప్రత్యేక రైళ్లు వెళ్లనున్నాయి. భక్తుల అవసరాలు, భద్రత కోసం ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో అపశ్రుతి.. పరుగులో అస్వస్థతకు గురై యువకుడు మృతి

**విశ్వంభర, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ కానిస్టేబుల్ నియామక ప్రక్రియకు సంబంధించిన దేహదారుఢ్య పరీక్షలో అపశ్రుతి చోటు చేసుకుంది. కృష్ణా జిల్లాలో గురువారం జరిగిన 1600 మీటర్ల పరుగు పందెంలో ఏ కొండూరు గ్రామానికి చెందిన చంద్రశేఖర్(26) అనే యువకుడు తీవ్ర అస్వస్థతకు లోనై కిందపడిపోయాడు.దీంతో పోలీసు సిబ్బంది వెంటనే చికిత్స కోసం యువకుడిని ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 13 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో డిసెంబర్ 30 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు ఫిజికల్ మెజర్‌మెంట్, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులు జరుగుతున్నాయి.దీంట్లో భాగంగా ప్రతి రోజూ ఆయా కేంద్రాల్లో 600 మంది చొప్పున అభ్యర్థులకు ఈవెంట్లు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో 6,100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 2022 నవంబర్ 28న నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. గతేడాది జనవరి 22న ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించి ఫిబ్రవరి 5న ప్రిలిమ్స్ ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95,209 మంది అభ్యర్థులు ఫిజికల్ టెస్టులకు ఎంపికయ్యారు.

## ప్రకాశం జిల్లా ముండ్లమూరులో మరోసారి భూప్రకంపనలు



**విశ్వంభర, అమరావతి :** ప్రకాశం జిల్లాలో మరోసారి భూప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. గురువారం మధ్యాహ్నం జిల్లాలోని రేపాయి, ముండ్లమూరు మండలంలోని గ్రామాల్లో సెకన్ పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనకు గురైన స్థానికులు ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.గత నెల ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం ముండ్లమూరు మండలంలో గత నెల 21,22వ తేదీల్లో వరుసగా ఉదయం 10.35 నుంచి 10.40 గంటల మధ్య కొన్ని క్షణాలపాటు రెండురోజులు భూమి కంపించడంతో ప్రజలు ఆందోళనకు లోనయ్యారు.ముండ్లమూరు, శింగన్నపాలెం, వేంపాటు, పెద్దఉల్లగల్లు, పసుపుగల్లు గ్రామాల్లో భూమి కంపించిందని స్థానికులు ఆందోళనకు గురయ్యారు. తాజాగా గురువారం కూడా ఇదే మండలంలోని పలుగ్రామాల్లో భూమి కంపించడం ఆందోళనకు గురి చేస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు.

## ఇంద్రజాల, మహేంద్రజాల మొక్కలు తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

విశ్వంభర, ఒంగోలు: అరుదైన ఇంద్రజాల, మహేంద్రజాల మొక్కలను తరలిస్తున్న ఇద్దరిని డీఆర్ఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 9.8 కిలోల ఇంద్రజాల, 0.286 కిలోల మహేంద్రజాల మొక్కలు, 6 శంఖాలు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో మొక్కలు సరఫరా చేసిన వ్యక్తిని ఒంగోలులో పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 6.64 కిలోల మొక్కలు స్వాధీనం చేసుకున్నారు. అంతరించిపోతున్న జాతుల్లో ఇంద్రజాల, మహేం ద్రజాల మొక్కలు ఉన్నాయని అధికారులు తెలిపారు.

## నేను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో లేదు: డిప్యూటీ సీఎం పవన్

**విశ్వంభర, అమరావతి:** తనకు జీవితంలో నిలబడే ధైర్యాన్నిచ్చింది పుస్తకాలేనని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం (వీబీఎఫ్ఎస్) ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన 35వ పుస్తక మహోత్సవాన్ని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చెరుకూరి రామోజీరావు సాహిత్యక వేదికపై ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు."మా తల్లిదండ్రుల వల్ల పుస్తక పఠనం అలవాటైంది. రూ.కోటి ఇవ్వడానికి ఆలోచించను గానీ.. పుస్తకం ఇచ్చేందుకు మాత్రం ఆలోచిస్తా. పుస్తకం ఇవ్వాలంటే నా సంపద ఇచ్చినంత మథనపడతా. కొందరు పుస్తకాలు అడిగితే కొనిస్తా.. కానీ నా వద్ద ఉన్న పుస్తకాలు ఇవ్వను. పుస్తక పఠనం లేకపోతే జీవితంలో ఏమయ్యేవాడినో అనిపి స్తుంది. నేను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో లేదు" అని పవన్ కల్యాణ్ అన్నారు. ఈసందర్భంగా కృష్ణారావు రాసిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జీవితచరిత్ర పుస్తకాన్ని డిప్యూటీసీఎం ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, 'ఈనాడు' సంపాదకులు ఎం.నాగేశ్వరరావు, ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పాల్గొన్నారు. జనవరి 2 నుంచి 12వ తేదీ వరకు రోజూ మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 గంటల వరకు పుస్తక మహోత్సవం కొనసాగుతుందని వీబీఎఫ్ఎస్ కార్యదర్శి మనోహర్‌నాయుడు తెలిపారు. ఈ ఏడాది 270 స్టాళ్లు ఏర్పా టు చేసినట్టు వెల్లడించారు. పుస్తక మహోత్సవ ప్రాంగణానికి పిడికిటి రామకోటేశ్వర రావు, ప్రధాన సాహిత్య వేదికకు రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు, విద్యార్థుల కార్యక్రమాలు నిర్వహించే వేదికకు రతన్‌టాటా పేర్లు పెట్టినట్లు వీబీఎఫ్ఎస్ అధ్యక్షుడు కె.లక్ష్మయ్య వెల్లడించారు.

## విశాఖలో విషాదం..ఆర్థిక ఇబ్బందులతో దంపతుల ఆత్మహత్య

**విశ్వంభర, అమరావతి :** ఆర్థిక ఇబ్బందుల కారణంగా విశాఖలో దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. జిల్లాలోని పెందుర్తి మండలం పురుషోత్తపురంలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. గ్రామంలో గత కొన్నేళ్లుగా నివాసముంటున్న దంపతులు సంతోష్ , ఉమ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వాటిని తీర్చేందుకు స్థోమత లేకపోవడంతో బుధవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.వారి ఇంటిపక్కన ఉండే స్థానికులు గురువారం ఉదయం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. దంపతుల మృతికి గల పూర్తి కారణాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మృతుల బంధువులకు సమాచారం అందించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మను బాకర్, గుకేశ్ సహా నలుగురికి ఖేల్‌రత్న..



○ 32మందికి అర్జున పురస్కారాలు

**ఢిల్లీ:** భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికిగాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది. చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్‌ను ఈ అవార్డులు వరించాయి. అలాగే, 32మందికి అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది.

**ఇదీ ఖేల్ రత్నాల ఘనత..**

భారత స్వాతంత్ర్యం వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్‌కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్‌లో చైనా ప్లేయర్‌పై అద్భుత విజయంతో ఛాంపియన్‌గా నిలిచాడు.

ఒలింపిక్స్‌లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. పారాలింపిక్స్‌లో ప్రవీణ్ కుమార్ హై జంప్ T64 విభాగంలో బంగారు పతకం సాధించాడు.

## అర్జున అవార్డులు వీరికే..

జ్యోతి యర్రాజి (అథ్లెటిక్స్)
అన్ను రాణి (అథ్లెటిక్స్)
నీతు (బాక్సింగ్)
స్వీటీ బురా (బాక్సింగ్)
వంతిక అగర్వాల్ (చెస్)
సలీమా (హాకీ)
అభిషేక్ (హాకీ)
సంజయ్ (హాకీ)
జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ)
సుఖ్‌జీత్ సింగ్ (హాకీ)
స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్)
సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్)
అభయ్ సింగ్ (స్క్వాష్)
సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్)
అమన్ (రెజ్లింగ్)
రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్)
ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్)
జీవాంజి దీప్తి ((పారా అథ్లెటిక్స్)
అజీత్‌సింగ్ ((పారా అథ్లెటిక్స్)
సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్)
ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్)
హెచ్. హోకాటో సీమ (పారా అథ్లెటిక్స్)
సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్)
నవ్‌దీప్ (పారా అథ్లెటిక్స్)
నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్)
తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్)
నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్)
మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్)
కపిల్ పర్మార్ (పారా జుడో)
మోనా అగర్వాల్ (పారా షూటింగ్)
రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్)
అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్)
సుచా సింగ్ (అథ్లెటిక్స్)
మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్)
ద్రోణాచార్య అవార్డులు (కోచ్‌లు)
సుభాష్ రాణా (పారా షూటింగ్)
దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్)
సందీప్ సంగ్వాన్ (హాకీ)
లైఫ్‌టైం కేటగిరీలో..
మురళీధరన్ (బ్యాడ్మింటన్)
అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్)



# మళ్లీ విరాట్‌కే టెస్టు జట్టు పగ్గాలు!

**సిడ్నీ:** ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ అనంతరం కెప్టెన్ రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు చెబుతాడని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. ఈ సిరీస్‌లో రోహిత్ కేవలం 31 పరుగులు చేయడమే కాకుండా.. ఒక్కసారి మాత్రమే డబుల్ డిజిట్ స్కోరు సాధించాడు. మరోవైపు విరాట్ కోహ్లీ (4 మ్యాచుల్లో 167 పరుగులు) ఒక సెంచరీ చేసిన సంగతి తెలిసిందే. మిగతా మ్యాచుల్లో అంతగా ప్రభావం చూపించలేదు. రోహిత్‌తో పోలిస్తే ఫిట్‌నెస్‌లో కోహ్లీ మెరుగ్గా ఉన్నాడు. ఆఫ్‌సైడ్ బంతిని ఆడే బలహీనతను వదిలేస్తే మరికొంతకాలం జట్టులో తన స్థానాన్ని ఉంచుకోగలడు. ఈ క్రమంలో బోర్డర్ గావస్కర్ ట్రోఫీ అనంతరం మేనేజ్‌మెంట్ కఠిన చర్యలు తీసుకోవడం ఖాయమనే వార్తలు వినిపిస్తున్నాయి. అందులోభాగంగా రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించడం లేదా అతడే స్వయంగా వైదొలగడం జరిగితే.. సీనియర్‌గా ఉన్న విరాట్ కోహ్లీకే మళ్లీ సారథ్య బాధ్యతలు అప్పగిస్తుందని కథనాలు వస్తున్నాయి.

**అక్కడే మొదలైంది..**

మెల్‌బోర్న్ టెస్టులో కెప్టెన్ విరాట్ కోహ్లీనా? రోహిత్ శర్మనా? అని చూసేవారికి అనిపించింది. ఫీల్డింగ్ సెటప్, బౌలర్లకు సూచనలు ఇవ్వడంలో విరాట్ కోహ్లీ మైదానంలో చురుగ్గా కనిపించాడు. డీఆర్ఎస్ తీసుకొనే విషయంలో తప్పా, మిగతా వాటిల్లో కెమెరాలన్నీ కోహ్లీ వైపే ఉండటం గమనార్హం. దీంతో విరాట్ కోహ్లీ మళ్లీ జట్టు సారథ్యం తీసుకుంటాడనే ఊహాగానాలు మొదలయ్యాయి.

**అందుకే.. విరాట్ కోహ్లీ గ్రేట్: మైకెల్ క్లార్క్**

మెల్‌బోర్న్ టెస్టులో ఆస్ట్రేలియా యువ ఆటగాడు సామ్ కొన్‌స్టాస్‌తో విరాట్ కోహ్లీకి స్వల్ప వాగ్వాదం జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై ఐసీసీ కూడా చర్యలు తీసుకుంది. కోహ్లీపై 20 శాతం జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే, విరాట్‌పై ఇంకా కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ఆసీస్ మాజీలు డిమాండ్ చేశారు. ఆసీస్ మీడియా మరింత దారుణంగా హెడ్‌లైన్లను ఉంచింది. కానీ, ఆ జట్టు మాజీ కెప్టెన్ **మైకెల్ క్లార్క్ మాత్రం కోహ్లీని వెనకేసుకొచ్చాడు.**

"విరాట్ గురించి నాకు బాగా తెలుసు. మ్యాచ్ ముగిశాక కొన్‌స్టాస్‌తో విరాట్ మాట్లాడాడు. అందుకే కోహ్లీ గొప్ప అని చెబుతా. అయితే, విరాట్ సారీ చెప్పాడో, లేదో నాకైతే తెలియదు. అందరూ అంటున్నట్లుగా విరాట్ మరీ దారుణమైన వ్యక్తేమీ కాదు. సమస్య సమసిపోయి ఉంటుంది. బుమ్రా బౌలింగ్‌లో రివర్స్ షాట్లను కొట్టేందుకు కొన్‌స్టాస్ ప్రయత్నించాడు. అత్యుత్తమ బౌలర్‌ను గౌరవించలేదనే ఉద్దేశంతో కోహ్లీ ఫ్రస్ట్రేట్ అయి ఉంటాడు" అని క్లార్క్ వెల్లడించాడు.

## రిషబ్ పంత్‌పై వేటు పడే ఛాన్స్..



**సిడ్నీ:** సిడ్నీ టెస్టులో కీపర్ రిషబ్ పంత్ ఆడేది అనుమానంగా ఉంది. ఇటీవల అతని పర్ఫార్మెన్స్‌పై దృష్టి పెట్టిన మేనేజ్‌మెంట్.. కఠిన నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగవ టెస్టులో.. పంత్ రెండు సార్లు తన వికెట్‌ను చేజార్చుకున్నాడు. నిర్లక్ష్యపూరిత షాట్లు కొట్టి అవుటయ్యాడు. దీన్ని టీమ్ మేనేజ్‌మెంట్ సీరియస్‌గా పరిగణిస్తోంది. ఆసీస్‌తో జరుగుతున్న సిరీస్‌లో పంత్ ఒక్క హాఫ్ సెంచరీ కూడా నమోదు చేయలేదు.స్టార్టింగ్ ఇచ్చినా వాటిని భారీ స్కోర్లుగా పంత్ మలుచుకోలేకపోయాడు. 20, 30 పరుగులు చేసి నిర్లక్ష్యంగా అవుట్ అవుతున్నాడు. దీంతో పంత్‌ను అయిదో టెస్టుకు తప్పించాలని టీం మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఫైనల్ టెస్టుకు పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్‌కు చోటు కల్పించే అవకాశాలు ఉన్నాయి. ఆస్ట్రేలియా ఏ జట్టుతో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఇండియా ఏ జట్టు తరపు ఆడిన జురెల్ 80, 68 రన్స్ స్కోర్ చేశాడు.

# రోహిత్‌కు విశ్రాంతినిస్తారా?

### సిడ్నీ టెస్టులో కెప్టెన్‌గా జస్‌ప్రీత్ బుమ్రా?



**సిడ్నీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో చివరి టెస్టు భారత జట్టుకు అత్యంత కీలకం. సిరీస్‌ను కోల్పోకుండా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో తప్పకుండా గెలవాల్సిందే. అయితే, కీలకమైన ఈ పోరుకు ముందు భారత జట్టు కూర్పు అత్యంత క్లిష్టంగా మారింది. ఏకంగా సారథి రోహిత్ శర్మకు విశ్రాంతి ఇస్తారనే కథనాలు వస్తున్నాయి.

పేలవ ఫామ్‌తో సిరీస్‌లో నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించని విషయం తెలిసిందే. దీంతో అతడిని విశ్రాంతి పేరుతో పక్కన పెడతారని తెలుస్తోంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కూడా రోహిత్ విషయంలో కఠినంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రోహిత్ గైర్హాజరీలో మరోసారి భారత జట్టును జస్‌ప్రీత్ బుమ్రానే నడిపించనున్నాడు. ఇప్పుడు జట్టుకు అతడే వైస్ కెప్టెన్. అంతేకాకుండా, పెర్త్ టెస్టులో బుమ్రా నాయకత్వంలోనే టీమ్‌ఇండియా ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. రోహిత్‌కు విశ్రాంతి ఇచ్చి గత మ్యాచ్‌లో ఆడని శుభ్‌మన్ గిల్‌కు ఛాన్స్ ఇవ్వడం ఖాయంగానే కనిపిస్తోందని కథనాలు వస్తున్నాయి. అప్పుడు యశస్వి జైస్వాల్‌తో కలిసి కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తాడు. మెల్‌బోర్న్ మ్యాచ్‌లో రోహిత్ ఓపెనర్‌గా రావడంతో కేఎల్ వన్‌డౌన్‌కు మారాడు. ఈ సిరీస్‌లో ఓపెనర్‌గా విజయవంతమైన కేఎల్.. వన్‌డౌన్‌లో మాత్రం విఫలమయ్యాడు. ఇప్పుడు మళ్లీ తనకిష్టమైన ప్లేస్‌కు రావొచ్చు. అలాగే ఈ సిరీస్‌లో తన స్థాయి ప్రదర్శన ఇవ్వడంలో విఫలమైన రిషభ్ పంత్‌నూ పక్కన పెట్టేయనున్నట్లు తెలుస్తోంది. అతడికి బదులు ధ్రువ్ జురెల్‌ను తీసుకొనేందుకు మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. పెద్దగా ప్రభావం చూపని ఆకాశ్ దీప్ స్థానంలోనూ యువ పేసర్ ప్రసిధ్ కృష్ణకు ఛాన్స్ దక్కనుంది. ఆకాశ్ దీప్ గాయం కారణంగా వైదొలిగినట్లు ఇప్పటికే ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడించాడు.

**ఇది గెలిస్తే రేసులో ఉంటాం..**

ఆసీస్ గడ్డపై బోర్డర్ గావస్కర్ ట్రోఫీని హ్యాట్రిక్ కొట్టాలనే లక్ష్యంతో భారత్ అడుగు పెట్టింది. తొలి మ్యాచ్‌లోనే గెలిచి పర్యటనను ఘనంగా ప్రారంభించింది. ఇక గులాబీ టెస్టులో ఘోర ఓటమితో ఇబ్బంది పడింది. ఆ తర్వాత గబ్బా టెస్టులో భారత పోరాటానికి వరుణుడు కలిసొచ్చాడు. డ్రాతో సరిపెట్టుకోగలిగాం. కానీ బాక్సింగ్ డే టెస్టులో మాత్రం ఒకరిద్దరు మినహా.. మిగతా బ్యాటర్లు చేతులెత్తేయడంతో పరాభవం ఎదురైంది. దీంతో 21 ఆధిక్యంలోకి ఆసీస్ కొనసాగుతోంది. ఇప్పుడు సిడ్నీలో విజయం సాధించకపోతే సిరీస్ ఓటమితోపాటు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆశలు కూడా గల్లంతు కావడం ఖాయం.



## రూ. 6 వేల కోట్ల పోంజీ స్కామ్‌లో

### - గిల్, సాయి సుదర్శన్‌లకు సీఐడీ సమన్లు!

**గాంధీనగర్:** గుజరాత్‌తోపాటు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పోంజీ కుంభకోణం సెగ క్రికెటర్లనూ తాకింది. బ్యాంకుల కంటే అధిక వడ్డీ ఇస్తామని ప్రజలను మోసం చేసి రూ.6 వేల కోట్లను సేకరించిన బీజెడ్ గ్రూప్ సీఈవో భూపేంద్ర సింగ్ ఝలాను ఇప్పటికే గుజరాత్ సీఐడీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తోపాటు సాయి సుదర్శన్, రాహుల్ తెవాతియా, మోహిత్ శర్మ వంటి పలువురు ఇందులో పెట్టుబడి పెట్టినట్లు తాజాగా బయటకొచ్చింది.బీజెడ్ గ్రూప్‌నకు చెందిన రూ.450 కోట్లకు సంబంధించి లావాదేవీలపై సీఐడీ ఆరాతీస్తోంది. అందులోభాగంగా గుజరాత్ క్రికెటర్లకు సమన్లు జారీ చేయనుంది. వారి నుంచి వివరాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకోనుంది. అహ్మదాబాద్ మిర్రర్ నివేదిక ప్రకారం.. ఇందులో గిల్ రూ. 1.95 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు పేర్కొంది. అతడు కాకుండా.. మిగతా క్రికెటర్లు తక్కువ మొత్తాల్లో ఇన్వెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం శుభ్‌మన్ గిల్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. అది ముగిసి భారత్‌కు వచ్చాక గిల్‌కు సమన్లు జారీ చేసి.. విచారణ చేపట్టే అవకాశం ఉంది. తమ సంస్థ ద్వారా బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ రేటు ఇస్తామని గుజరాత్‌లోని పలు ప్రాంతాల ప్రజలను భూపేంద్ర సింగ్ నమ్మించారు. కొద్దికాలం తర్వాత సంస్థ పనితీరుపై అనుమానం రావడంతో ఈవిషయంపై మూడు నెలల క్రితం కొందరు వ్యక్తులు సీఐడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఇప్పటివరకు సంస్థకు చెందిన 10 మందికి పైగా ఏజెంట్లను అధికారులు అరెస్ట్ చేశారు. ఫైనాన్షియల్ సర్వీస్ సంస్థకు చెందిన గాంధీనగర్, ఆరావళి, సబర్‌కాంత, మెహసానా, వడోదరలోని కార్యాలయాలపై దర్యాప్తు సంస్థ అధికారులు ఇప్పటికే దాడులు చేశారు. ప్రజల డబ్బుతో నిందితుడు విలాసవంతమైన కార్లు, భవనాలు కొనుగోలు చేసినట్లు, వివిధ విద్యాసంస్థల్లో పెట్టుబడులు పెట్టినట్లు అధికారులు గుర్తించారు.

## అతడేమీ కుర్రాడు కాదుగా..: రోహిత్ రిటైర్మెంట్‌పై రవిశాస్త్రి



**ముంబయి :** ఆస్ట్రేలియాతో ఐదో టెస్టు కోసం టీమ్‌ఇండియా సన్నద్ధమవుతోంది. ఈ టెస్టులో గెలిస్తేనే భారత్ సిరీస్‌ను కోల్పోకుండా డ్రాతో గట్టెక్కే అవకాశం ఉంది. అదే సమయంలో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకోలుగుతుంది. మరోవైపు ఈ సిరీస్‌లో కెప్టెన్‌గానూ, బ్యాటర్‌గానూ ఇబ్బందిపడుతోన్న రోహిత్ సుదీర్ఘ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేస్తాడంటూ కథనాలు వస్తున్నాయి. వీటిపై భారత మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి స్పందించాడు. ఇదేమీ తనను షాక్‌కు గురిచేయదని.. అతను చివరి మ్యాచ్‌లోనైనా దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాలని వ్యాఖ్యానించాడు.

"నేను రోహిత్‌కు దగ్గరగా ఉండుంటే.. అతడికి ఒకటే సూచిస్తా. మైదానంలోకి దిగినప్పటినుంచి వేగంగా ఆడమని చెబుతా. వెళ్లామా? ఎటాకింగ్ చేశామా? అన్నట్లుగా ఉండాలి. ఇప్పుడు అతడు ఆడుతున్న తీరు బాగోలేదు. ఫామ్ పరంగా గొప్పగా అనిపించడం లేదు. ప్రత్యర్థిపై రోహిత్ దూకుడుగా ఆడితేనే ఫలితం ఉంటుంది. కెరీర్ కొనసాగించడంపై నిర్ణయం తీసుకోవాల్సింది అతడే. ఒకవేళ రోహిత్ రిటైర్మెంట్ తీసుకుంటే నేనేమీ షాక్‌కు గురికాను. ఎందుకంటే అతడు కుర్రాడేమీ కాదు. చాలామంది యువ క్రికెటర్లు అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. శుభ్‌మన్ గిల్ వంటి ప్లేయర్ ముందు వరుసలో ఉన్నాడు. 2024లో అతడు 40 సగటుతో పరుగులు రాబట్టాడు. ఆసీస్‌తో టెస్టు సిరీస్ అనంతరం రోహిత్ నిర్ణయం తీసుకోవచ్చు. ఒకవేళ భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే పరిస్థితి భిన్నం. అప్పుడు సరైన సమయం చూసి వీడ్కోలు పలికే అవకాశం రోహిత్‌కు ఉంది" అని రవిశాస్త్రి వెల్లడించాడు.

**ఐదో టెస్టుకు గిల్ సారథ్యమా?**

ఆసీస్ భారత్ జట్ల మధ్య ఐదో టెస్టు శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. తుది జట్టులో రోహిత్ ఉంటాడా? లేదా? అనే దానిపై కోచ్ గంభీర్ నేరుగా సమాధానం ఇవ్వలేదు. దీంతో రోహిత్ ఆడకపోవచ్చని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరి అతడు లేకపోతే సీనియర్ విరాట్ కోహ్లీకి సారథ్యం అప్పగిస్తారని అభిమానులు భావిస్తున్నారు. కానీ, మాజీ క్రికెటర్ శ్రీవాత్స్ గోస్వామి మాత్రం శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్ చేసే అవకాశం ఉందని పేర్కొన్నాడు. అందుకుతగ్గట్టుగానే భారత శిబిరం ప్రాక్టీస్ చేస్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 202527 సీజన్ కోసం టీమ్‌ఇండియా సన్నాహాలను ప్రారంభించినట్లు వెల్లడించాడు. ఒకవేళ సిడ్నీ టెస్టులో రోహిత్ లేకపోతే.. ఓపెనర్లుగా యశస్వి, కేఎల్ రాహుల్ వస్తారు. వన్‌డౌన్‌లో గిల్ ఆడతాడు. బాక్సింగ్ డే టెస్టులో గిల్ ఆడని విషయం తెలిసిందే.

# హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌కు బీసీసీఐ అల్టిమేటం..?

○ ప్రదర్శన మెరుగుపడకపోతే వేటు వేసే ఛాన్స్..!



**ముంబయి:** భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నది. ఐదు మ్యాచుల బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో ఆతిథ్య జట్టుతో తలపడుతున్నది. ఇప్పటికే సిరీస్‌లో టీమిండియా 12 తేడాతో వెనుకంజలో ఉన్నది. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు పలువురు సీనియర్ ఆటగాళ్లు ఫామ్ లేమితో ఇబ్బందిపడుతున్నారు. టీమిండియా ఆటగాళ్ల ఆటతీరుపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆగ్రహంతో ఉన్నాడు. టీమిండియా ప్రదర్శన విషయంలో హెడ్‌కోచ్ గంభీర్‌పై బీసీసీఐ సైతం గుర్రుగా ఉన్నట్లు తెలుస్తున్నది. హెడ్‌కోచ్‌కు చాంపియన్స్ ట్రోఫీ వరకు అవకాశం ఇచ్చినట్లు ఓ మీడియా నివేదిక పేర్కొంది. టీమిండియా ప్రదర్శన మెరుగుపడక పోతే గంభీర్‌పై చర్యలకు ఉపక్రమించే అవకాశాలున్నట్లు తెలుస్తున్నది.

**ప్రమాదంలో కోచ్ పదవి..**

బీసీసీఐ చెందిన ఓ అధికారి జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ 'టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో ఓ టెస్ట్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఆ తర్వాత చాంపియన్స్ ట్రోఫీలో ఆడాల్సి ఉంది. జట్టు ప్రదర్శన మెరుగుపడకపోతే గంభీర్ స్థానం సైతం సురక్షితం కాదు' అంటూ సదరు అధికారి వ్యాఖ్యానించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో చాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్‌లో జరుగనున్న విషయం తెలిసిందే. ఈ టోర్నీకి పాక్‌తో పాటు యూఏఈ ఆతిథ్యం ఇవ్వనున్నది. ఐసీసీ ఇటీవల టోర్నీ షెడ్యూల్‌ని సైతం విడుదల చేసింది. టోర్నీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుండగా.. మార్చి 9న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. టోర్నీలో ఎనిమిది జట్లు పాల్గొనుండగా.. 15 మ్యాచులు ఆడతాయి. భారత జట్టు గ్రూప్ దశ మ్యాచ్‌లన్నీ దుబాయిలోనే జరుగుతాయి. మిగతా జట్ల మ్యాచులన్నీ పాక్‌లోనే జరుగుతాయి. ఈ టోర్నీ 19 రోజుల పాటు కొనసాగుతుంది.

**ఆటగాళ్లతో సమన్వయ లోపం..**

గతేడాది జూలైలో గంభీర్ భారత జట్టు హెడ్‌కోచ్‌గా నియామకమయ్యాడు. అప్పటి నుంచి టీమిండియా తొమ్మిది టెస్టులు ఆడింది. ఇందులో టీమిండియా ఐదు మ్యాచులు ఓడి.. మూడింట గెలిచింది. ఇందులో ఒక మ్యాచ్ డ్రా అయ్యింది. దీంతో పాటు శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో కూడా భారత్ ఓటమి పాలైంది. గంభీర్ కంటే ముందు రాహుల్ ద్రవిడ్, రవిశాస్త్రి కోచ్‌లుగా పని చేసిన సమయంలో మంచి కమ్యూనికేషన్ ఉండేదని మీడియా నివేదిక పేర్కొంది. అయితే, ప్రస్తుతం జట్టులో ఉన్న చాలామంది ఆటగాళ్లు గంభీర్ నిర్ణయాలతో ఏకీభవించడం లేదని తెలుస్తున్నది. రోహిత్ శర్మ విషయంలోనూ ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. హిట్‌మ్యాన్ ఓ ఆటగాడిని ఎంపిక చేసినా.. పక్కన పెట్టినా అతన్ని ఎందుకు తీసుకుంటున్నాం.. ఎందుకు పక్కన పెడుతున్నామనే విషయంలో సదరు క్రికెటర్లతో వ్యక్తిగతంగా మాట్లాడుతానని చెప్పాడు. అయితే, రోహిత్ ఇటీవల మాట్లాడడం మానేసినట్లుగా సమాచారం.

గంభీర్ స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్‌కు పగ్గాలు..?

ఛాంపియన్స్ ట్రోఫీ వరకు జట్టు ప్రదర్శన మెరుగుపడకపోతే గంభీర్ విషయంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. హెడ్‌కోచ్‌గా గంభీర్ బీసీసీఐ ఫస్ట్ ఛాయిస్ కాదని ఆ అధికారి తెలిపారు. హెడ్‌కోచ్‌గా మాజీ దిగ్గజ ఆటగాడు వీవీఎస్ లక్ష్మణ్‌ను హెడ్‌కోచ్‌గా నియమించాలని బీసీసీఐ ఆసక్తితో ఉందని.. గంభీర్ విషయంలో కేవలం 'రాజీ' పడిందని సదరు అధికారి పేర్కొన్నారు. మూడు ఫార్మాలకు కలిపి టీమిండియా హెడ్‌కోచ్‌గా విదేశీయులను సైతం తీసుకునే విషయంలో బీసీసీఐ ఇష్టపడడం లేదని.. కొన్ని బలవంత పరిస్థితులతోనే హెడ్‌కోచ్ విషయంలో నిర్ణయం తీసుకున్నట్లు సదరు అధికారి పేర్కొన్నారు.

# మిచెల్ మార్ష్ స్థానంలో మరో ఆల్‌రౌండర్..

**సిడ్నీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భారత్‌తో జరగనున్న ఐదో టెస్టు కోసం ఆస్ట్రేలియా తుది జట్టును ప్రకటించింది.గాయం కారణంగా ఇబ్బందిపడుతున్న మిచెల్ మార్ష్ స్థానంలో మరో ఆల్‌రౌండర్‌ను ఎంపిక చేసింది. బ్యూ వెబ్‌స్టర్ టెస్టుల్లోకి అరంగేట్రం చేయనున్నాడు. దీంతో ఒకే సిరీస్‌లో ఆసీస్ తరఫున ముగ్గురు కొత్త ఆటగాళ్లు టెస్టుల్లో డెబ్యూ చేయడం గమనార్హం. ఇప్పటికే మెక్‌స్వీనీ, సామ్ కొన్‌స్టాస్ ఆడిన సంగతి తెలిసిందే. కొత్త సంవత్సరంలో భారత్, ఆసీస్ ఆడబోయే మొదటి టెస్టు కావడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే 21 ఆధిక్యంతో కొనసాగుతున్న ఆసీస్ ఇక్కడా గెలిచి పదేళ్ల తర్వాత స్వదేశంలో బీజీటీని దక్కించుకోవాలని చూస్తుండగా.. మరోవైపు టీమ్‌ఇండియా సిరీస్‌ను సమం చేసి స్వదేశానికి వెళ్లాలని భావిస్తోంది.

**ఫస్ట్‌క్లాస్‌లో అదరగొట్టి..**

స్టార్ ఆల్‌రౌండర్, టీ20 జట్టు కెప్టెన్ మిచెల్ మార్ష్‌ను తప్పించడం వెనక గాయమని చెబుతున్నా.. ఫామ్ ప్రధాన కారణమని క్రికెట్ వర్గాలు అంటున్నాయి. నాలుగు టెస్టుల్లో అతడు కేవలం 73 పరుగులే చేశాడు. బౌలింగ్‌లోనూ పెద్దగా ప్రభావం చూపించలేదు. దీంతో అతడికి బదులు దేశవాళీలో అదరగొట్టిన 31 ఏళ్ల వెబ్‌స్టర్‌కు ఆసీస్ మేనేజ్‌మెంట్ అవకాశం ఇచ్చింది. 1993 డిసెంబర్ 1న హోబర్ట్‌లో జన్మించాడు. 2014లో దేశవాళీ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. టాస్మానియా తరఫున కేవలం 93 ఫస్ట్‌క్లాస్ మ్యాచుల్లో 5,297 పరుగులు చేయడం గమనార్హం. ఇందులో 12 సెంచరీలూ ఉన్నాయి. ఇటు బౌలర్‌గానూ 148 వికెట్లు తీసి సత్తా చాటాడు.

**ఎవరికీ అందనంత 'ఎత్తు'..**

నాలుగేళ్ల కిందట వరకు ఆఫ్‌స్పిన్నర్‌గా ఉన్న వెబ్‌స్టర్.. సీమ్ బౌలింగ్‌ను ఎంచుకొన్నాడు. అతడు దాదాపు 2 మీటర్ల ఎత్తు ఉంటాడు. అంటే ఆరున్నర అడుగుల వెబ్‌స్టర్ మీడియం పేసర్‌గా మారేందుకు చాలా శ్రమించాడు. టాస్మానియా జట్టులో స్టార్ ఆల్‌రౌండర్‌గా ఎదిగాడు. గత మూడు సీజన్ల నుంచి మిడిలార్డర్‌లో విలువైన పరుగులు చేయడంతోపాటు పేసర్‌గా వికెట్లూ అందించాడు. భారత్ Aతో ఆస్ట్రేలియా A సిరీస్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేశాడు. టీమ్‌ఇండియాతో అడిలైడ్ వేదికగా జరిగిన టెస్టులోనే అరంగేట్రం చేస్తాడని అంతా ఊహించారు. అప్పట్నుంచే జాతీయ జట్టులోకి వచ్చేందుకు సిద్ధమయ్యాడు. ఇప్పుడు సిడ్నీ టెస్టుకు ఎంపిక కావడంపై వెబ్‌స్టర్ సంతోషం వ్యక్తంచేశాడు. జట్టు కోసం



ఏం చేయాలన్నా సిద్ధమేనని.. గత పదేళ్లుగా చేసిన కష్టానికి ప్రతిఫలం దక్కినట్లు ఉందని వెల్లడించాడు.

**ఆస్ట్రేలియా తుది జట్టు**

ఉస్మాన్ ఖవాజా, సామ్ కొన్‌స్టాస్, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్, బ్యూ వెబ్‌స్టర్, ట్రావిస్ హెడ్, అలెక్స్ కేరీ, పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, నాథన్ లైయన్, స్కాట్ బోలాండ్.






# ‘డాకు మహారాజ్’.. ‘దబిడి దిబిడి’ వచ్చేసింది

హైదరాబాద్: ‘డాకు మహారాజ్’తో సంక్రాంతి బరిలో సందడి చేయనున్నారు నందమూరి బాలకృష్ణ. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలు. బాబీ దేవోల్, చాందిని చౌదరి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జనవరి 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలోనే సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా చిత్రబృందం తాజాగా కొత్త పాటను విడుదల చేసింది. ‘దబిడి దిబిడి’ అంటూ సాగే ఈ పాటను తమన్, వాగ్దేవి ఆలపించారు. ఈ పాటలో బాలకృష్ణతో నటి ఊర్వశీ రౌతేలా డ్యాన్స్ చేశారు. ఈ చిత్రానికి తమన్ స్వరాలు అందిస్తోన్న విషయం తెలిసిందే.

# షాహిద్ కపూర్ ‘దేవా’ ఫస్ట్ లుక్ రిలీజ్



తేరీ బాతోన్ మే ఐసా ఉల్ఝా జియా సినిమాతో గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్నాడు షాహిద్ కపూర్. రోబోతో ప్రేమలో పడిన యువకుడి పాత్రలో ఈ చిత్రంలో మంచి మార్కులు సంపాదించాడు. అయితే తాజాగా ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం దేవా. బిగ్ బీ అమితాబ్ బచ్చన్ దేవా సినిమాను ప్రేరణగా తీసుకుని ఈ చిత్రం రూపొందుతుండగా.. మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రోస్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. పూజ హెగ్డే, పావేల్ గులాటి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నారు.ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్‌లో షాహిద్ రూత్‌లెస్ పోలీస్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాను జనవరి 31న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

# పెళ్లి చేసుకున్న ‘బుట్ట బొమ్మ’ సింగర్ అర్మాన్ మాలిక్

బుట్ట బొమ్మ సాంగ్ ఫేం బాలీవుడ్ సింగర్ అర్మాన్ మాలిక్ పెళ్లి బంధంలోకి అడుగుపెట్టాడు. తన చిరకాల స్నేహితురాలు ఇన్‌ఫ్లుయెన్సర్ ఆష్నా ష్రాఫ్‌ను వివాహం చేసుకున్నాడు. అర్మాన్ మాలిక్ ఆగస్ట్ 2023లో ఆష్నా ష్రాఫ్‌కి ప్రపోజ్ చేశాడు. దీంతో ఆగష్టులోనే ఈ జంట నిశ్చితార్థం జరిగింది. అయితే తాజాగా ఈ జంట పెళ్లి చేసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కాగా వీరి పెళ్లికి సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు అర్మాన్. ఈ పోస్ట్‌కి ‘నువ్వు నా ఇల్లు’ అంటూ రాసుకోచ్చాడు.అల్లు అర్జున్ నటించిన అలా వైకుంఠపురంలో సినిమాలో బుట్ట బొమ్మ సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా పాపులర్ అయ్యాడు అర్మాన్. ఇదే కాకుండా వరుణ్ తేజ్ నటించిన తొలిప్రేమ, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా తదితర సినిమాలలో పాటలు పాడాడు ఈ బాలీవుడ్ సింగర్.






# రామ్ చరణ్ ‘గేమ్ ఛేంజర్’ ట్రైలర్ రిలీజ్

రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం ‘గేమ్ ఛేంజర్’ . కియారా అడ్వాణీ కథానాయిక. సంక్రాంతి కానుకగా జనవరి 10న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్ చెబుతూ రాజమౌళి తాజాగా ‘గేమ్ ఛేంజర్’ ట్రైలర్ విడుదల చేశారు. రామ్ నందన్, అప్పన్న పాత్రల్లో చరణ్ నటన, డైలాగ్స్, అంజలి యాక్టింగ్ ప్రేక్షకులను అలరించేలా ఉన్నాయి. సీన్‌కు అనుగుణంగా తమన్ అందించిన మ్యూజిక్ ఆకట్టుకునేలా ఉంది. కడుపు నిండా 100 ముద్దలు తినే ఏనుగు... ఒక్క ముద్ద వదిలిపెడితే దానికొచ్చిన నష్టం ఏమీ లేదు’ వంటి సంభాషణలు మెప్పిస్తున్నాయి.

## ‘గేమ్ ఛేంజర్’.. పాటల కోసమే రూ.75 కోట్లు

తమిళ దిగ్గజ దర్శకుడు శంకర్ సినిమాలంటేనే భారీ బడ్జెట్‌తో ఉంటాయి. స్టంట్స్‌కే కాదు సినిమాలో వచ్చే పాటల కోసం కూడా డబ్బులను కోట్లల ఖర్చు చేస్తుంటాడు శంకర్. అయితే శంకర్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. రామ్ చరణ్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రంలో కియరా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇండియన్ 2 వంటి డిజాస్టార్ తర్వాత ఎలాగైన హిట్ కొట్టాలనే కసితో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు శంకర్. అయితే ఈ సినిమాకు పాటలకు సంబంధించి ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్‌ను పంచుకుంది చిత్రబృందం. ఈ సినిమాలో కేవలం పాటల కోసమే రూ. 75 కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలుస్తుంది. తాజాగా ఈ విషయాన్ని సినీ విశ్లేషకుడు తరుణ్ ఆదర్శ్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఈ సినిమాలో ఒక్కో పాటకు ఒక్కో ప్రత్యేకత ఉన్నట్లు వెల్లడించాడు.

# అల్లు అర్జున్ అరెస్ట్‌పై స్పందించిన జానీ మాస్టర్

లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయ్యి బెయిల్ మీద బయటకు వచ్చిన ప్రముఖ టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ మళ్లీ సినిమా షూటింగ్‌ల్లో జాయిన్ అవ్వబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే తన డాన్స్ అకాడమీలో ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాడు. అయితే తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. అల్లు అర్జున్ అరెస్ట్ ఘటనపై స్పందించాడు.అల్లు అర్జున్ అరెస్ట్ అయిన విషయం నాకు తెలియగానే నాకు గుర్తొచ్చిన మొదటి విషయం ఆయన పిల్లలు. ఎందుకంటే అల్లు అర్జున్ పిల్లలు నాకు తెలుసు. షూటింగ్‌లో వస్తారు అల్లరి చేస్తారు. కానీ వాళ్ల తండ్రి అరెస్ట్ అవ్వగానే వాళ్లు ఎలా ఉంటారో అని ఆలోచించాను. నేను కూడా జైలుకు వెళ్లినప్పుడు నాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వాళ్లు ఏం అయిపోతారో అని కంగారుపడ్డాను అంటూ జానీ మాస్టర్ చెప్పుకోచ్చాడు.







# 'జాతస్య మరణం ధ్రువం' ఫస్ట్ లుక్ విడుదల

జేడీ చక్రవర్తి, నరేష్ అగస్త్య, సీరత్ కపూర్ లీడ్ రోల్స్ లో శ్రవణ్ జొన్నాడ రచన, దర్శకత్వం వహించిన యాక్షన్ థ్రిల్లర్ ని, త్రిష ప్రెజెంటర్‌గా సురక్ష్ బ్యానర్‌పై మల్కాపురం శివ కుమార్ నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాతో ప్రీతీ జంఘియానీ కూడా రీఎంట్రీ ఇస్తోంది. ఈ చిత్రానికి 'జాతస్య మరణం ధ్రువం'అనే టైటిల్ ఖరారు చేసిన మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని లాంచ్ చేశారు. ఒక సంస్కృత పదబంధం నుంచి వచ్చిన ఈ టైటిల్‌కు "పుట్టినవారికి మరణం తప్పదు" అని అర్థం. ఈ టైటిల్ బ్రెత్ టేకింగ్, థాట్ ప్రొవొకింగ్ నెరేటివ్‌కి టోన్ సెట్ చేస్తుంది. జేడీ చక్రవర్తి, నరేష్ అగస్త్య, సీరత్ కపూర్ ఇంటెన్స్ అండ్ సీరియస్ ఎక్స్ ప్రెషన్స్ కనిపిస్తూ మిస్టరీ సెన్స్ ని క్రియేట్ చేసే ఫస్ట్-లుక్ పోస్టర్ చాలా క్యూరియాసిటీని పెంచుతోంది. ఈ మూవీకి అర్జున్ రాజా డీవోపీ, జిబ్రాన్, రాజ్ ఆషూ సంగీతం అందించారు. విప్లవ్ నైషధం ఎడిటర్, రాజేష్ మందాపురం ఆర్ట్ డైరెక్టర్. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఈ సినిమా పాన్ ఇండియా రిలీజ్ కానుంది.

# నటి హేమకు ఊరట

బెంగళూరు రేవ్ పార్టీ కేసుకు సంబంధించి నటి హేమకు ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి చర్యలపై కర్ణాటక హైకోర్టు తాత్కాలికంగా స్టే విధించింది. తనపై నమోదు అయిన ఛార్జ్‌షీట్‌ను సవాలు చేస్తూ కొంతకాలం క్రితం హేమ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీనిపై న్యాయస్థానం ఇటీవల విచారణ చేపట్టింది. హేమ నిషేధిత పదార్థాలను తీసుకొన్నట్లు నిర్ధరించడానికి ఎలాంటి ఆధారాలు లేవని ఆమె తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. వాదోపవాదాలు విన్న న్యాయస్థానం మధ్యంతర స్టే విధించింది. సుమారు నాలుగు వారాల తర్వాత ఈ కేసుపై విచారణ చేపట్టనుంది. అప్పటివరకూ ఈ స్టే కొనసాగుతుందని పేర్కొంది. గతేడాది మే నెలలో బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో సినీ నటి హేమను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం బెయిల్‌పై ఆమె విడుదలయ్యారు. ఈ క్రమంలో తాను ఎలాంటి డ్రగ్స్ తీసుకోలేదని హేమ స్పష్టం చేశారు.



Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com